


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ సంపుటి:05 సంచిక :12 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ ఆదివారం- 14 - సెప్టెంబర్- 2025

## హరీష్ రావు, కేటీఆర్‌లకు బీజేపీలో చేరినట్లు నోటీసులు పంపిస్తాం..




- కేటీఆర్ మీ రాజకీయ శకం ముగిసిందని మహేష్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.
- మోదీ మోక్షం కోసం కేటీఆర్ రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని ఆరోపించారు.
- కేటీఆర్, హరీష్ రావులు పార్టీని బీజేపీలో విలీనం చేయడానికి చూశారని కవిత చెప్పారని గుర్తు చేశారు.

## తెలంగాణలో ఐదు జిల్లాలకు

# అతి భారీ వర్ష సూచన

- రాష్ట్రంలో కొన్ని జిల్లాలకు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపిన వాతావరణ శాఖ
- 19 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచన



హైదరాబాద్ : తెలంగాణలోని ఐదు జిల్లాల్లో శనివారం అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్? వాతావరణ శాఖ తెలిపింది. మరో 19 జిల్లాల్లో భారీ వర్షాలు కురవనున్నట్లు వెల్లడించింది. సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, 19 జిల్లాలకు పసుపు రంగు హెచ్చరికలు జారీ చేసింది. నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు మిగతా..2లో

## కొడంగల్ కు తరలించిన డెంటల్ కాలేజీని మళ్లీ తెచ్చుకుంటాం




- సిద్దిపేట బీడీఎస్ కాలేజీని కొడంగల్‌కు తరలించారంటూ హరీశ్ ఆగ్రహం
- తమ ప్రభుత్వం రాగానే కాలేజీని తిరిగి సిద్దిపేటకు తీసుకొస్తామని వ్యాఖ్య
- యువత డ్రగ్స్, ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసలవుతున్నారని ఆందోళన

అమరావతి : సిద్దిపేటకు మంజూరైన బీడీఎస్ కళాశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొడంగల్‌కు తరలించుకుపోయిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్ర స్థాయిలో విమర్శించారు.

## భారత్‌పై 50 శాతం సుంకాలు విధించడం సాధారణ విషయం కాదు

రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై 50 శాతం సుంకాలు విధించడం సాధారణ విషయం కాదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు.

దీనివల్ల భారత్‌తో విభేదాలు ఏర్పడే పరిస్థితి వచ్చిందని చెప్పారు.

న్యూయార్క్: రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై 50 శాతం సుంకాలు విధించడం సాధారణ విషయం కాదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. దీనివల్ల భారత్‌తో విభేదాలు ఏర్పడే పరిస్థితి వచ్చిందని చెప్పారు. శుక్రవారం ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. రష్యా చమురుకు భారత్ అతిపెద్ద వినియోగదారుగా మరిందని విమర్శించారు. ఆ దేశం నుంచి చమురు కొంటున్నందుకే న్యూఢిల్లీపై మిగతా..2లో



## ఈ ఐదు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షం

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.

హైదరాబాద్: రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. నిర్మల్, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. అదేవిధంగా ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మిగతా..2లో



## వైసీపీ కార్యకర్తకు మంత్రి లోకేశ్ అభయ హస్తం




- ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు.
- వైసీపీ కార్యకర్త విజ్ఞప్తి మేరకు అతడికి సాయం అందించేందుకు ముందుకొచ్చారు.

అమరావతి, సెప్టెంబర్ 13: ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. వైసీపీ కార్యకర్తకు మంత్రి లోకేశ్ సాయం చేస్తానని అభయ హస్తం అందించారు. తాను ఆపదలో ఉన్నానని.. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా సహయం అందించాలంటూ మంత్రి నారా లోకేశ్‌ను వైసీపీ కార్యకర్త సోషల్ మీడియా ద్వారా అభ్యర్థించారు.

## బలపడిన అల్పపీడనం..

# ఏపీకి భారీ వర్ష సూచన..

- అల్పపీడనం ప్రభావంతో.. ఏపీలోని పలు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.
- పశ్చిమ మధ్య తీరానికి ఆనుకుని ఉన్న వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది.
- రాబోయే 24 గంటల్లో ఆంధ్రప్రదేశ్ అంతట భారీ వర్షాలు పడేటువంటి ఆవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు.



విశాఖపట్నం: పశ్చిమ మధ్య బంగాళాఖాతం, ఉత్తర కోస్తా, దక్షిణ ఒరిస్సాను అనుకోని అల్పపీడనం కొనసాగుతుందని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావం వలన రాబోయే 24 గంటల్లో ఆంధ్రప్రదేశ్ అంతట భారీ వర్షాలు పడేటువంటి ఆవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. పలు చోట్ల ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడుతాయని తెలిపారు. సముద్ర తీరం వెంబడి బలమైన మిగతా..2లో

## పార్టీ కేడర్‌తో సమావేశం..

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు




- రాష్ట్రంలో సంక్షేమ పథకలు అమలు చేస్తూ.. అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.
- అలాంటి వేళ.. ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించేందుకు కుట్రలు మొదలయ్యాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.
- ఇలాంటి కుట్రలకు పాల్పడే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ జనసేన పార్టీ శ్రేణులకు ఆయన కీలక సూచించారు.

## మణిపూర్ ప్రజలకు నేనున్నా

# శాంతితో అభివృద్ధి సాధ్యం

- మణిపూర్‌లో ప్రధాని మోదీ పర్యటన- రూ.7 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభం
- దేశంతో అనుసంధానం చేసే ప్రాజెక్టులు చేపడుతున్నామని ఉద్ఘాటన




మిగతాది 2లో

ఢిల్లీ : మణిపూర్ పేరులోనే మణి ఉందని అది దేశానికే మణి వంటిదని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఈశాన్య రాష్ట్రాల్లో దశాబ్దాలుగా అనేక వివాదాలు, ఉద్యమాలున్నాయని, ప్రస్తుతం ఇక్కడ శాంతి నెలకొంటోందని చెప్పారు. శాంతి ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

## ఆ గాయం జీవితాంతం

# వెంటాడుతుంది'..

'పిల్లలు అంటే మన భవిష్యత్తు. వారి రక్షణ అంటే మన భవిష్యత్తు రక్షణ.

- చిన్నారుల రక్షణను తమ ప్రజా ప్రభుత్వం ప్రధాన బాధ్యతగా భావిస్తోందని స్పష్టం చేశారు.
- "పిల్లల్లో పౌష్టికాహారం పెంపొందించేందుకు పరిశోధనలు జరిపి అంగన్వాడి మెనూలో మార్పులు చేశాము.



హైదరాబాద్ : హైదరాబాద్‌లోని హోటల్ పార్క్ ప్రాంగణంలో సీఐఐ, యంగ్ ఇండియన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాసూమ్ సమ్మిట్ 10వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై, మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## వైసీపీ కార్యకర్తకు మంత్రి లోకేశ్ అభయ హస్తం

జగన్ ఫ్యాన్స్ క్యాంపెయిన్ పేరుతో లోకేశ్‌కు వైసీపీ కార్యకర్త ట్వీట్ చేశారు. ఈ అభ్యర్థనపై మంత్రి లోకేశ్ సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా కావాల్సిన సాయం తప్పక అందజేస్తానంటూ వైసీపీ కార్యకర్తకు ఆయన భరోసా కల్పించారు. సదరు పార్టీ కార్యకర్తకు సాయం అందేలా వెంటనే చర్యలు తీసుకోవాలంటూ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా లోకేశ్ ఇవాళ(శనివారం) వెల్లడించారు. పార్టీలకు అతీతంగా వైసీపీ కార్యకర్తకు సాయం అందించేందుకు మంత్రి నారా లోకేశ్ ముందుకు రావడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తమవుతోంది.

## కొడంగల్ కు తరలించిన డెంటల్ కాలేజీని మళ్లీ తెచ్చుకుంటాం

తమ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ కాలేజీని మళ్లీ సిద్దిపేటకు తీసుకొస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సిద్దిపేటలోని వైశ్య భవన్‌లో ట్రస్మా ఆధ్వర్యంలో జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ, ఒక సమాజ భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మితమవుతుందని, దానికి ఉపాధ్యాయులే కీలకమని అన్నారు. తాము సిద్దిపేటను ఒక ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దామని గుర్తుచేశారు. తల్లిదండ్రుల తర్వాత విద్యార్థులపై అత్యంత ప్రభావం చూపేది ఉపాధ్యాయులేనని పేర్కొన్నారు. రేపటి సమాజాన్ని తీర్చిదిద్దే గురుతర బాధ్యత వారిపై ఉందని తెలిపారు. ప్రస్తుతం యువత డ్రగ్స్, గంజాయి, ఆన్‌లైన్ గేమ్స్ వంటి వ్యసనాల బారిన పడుతోందని హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. విద్య అనేది కేవలం ఉద్యోగాలు, ర్యాంకుల కోసమే కాకుండా, ఒక ఉత్తమ సమాజ నిర్మాణానికి ఉపయోగపడాలని అభిప్రాయపడ్డారు. విద్యార్థులను శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారుచేయడంలో క్రీడలు కీలకపాత్ర పోషిస్తాయని, గెలుపు ఓటములను తట్టుకునే స్ఫూర్తిని అవి అందిస్తాయని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యా రంగంలో సిద్దిపేట జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవడం గర్వకారణమని అన్నారు. గురుపూజోత్సవం రోజున ప్రభుత్వం కేవలం ప్రభుత్వ ఉపాధ్యాయులనే కాకుండా ప్రైవేట్ ఉపాధ్యాయులను కూడా సత్కరించి వారి సేవలను గుర్తించాలని ఈ సందర్భంగా హరీశ్ రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఈ ఐదు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షం

మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, రంగాగరెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, మహబూబ్ నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురు గాలులు (గంటకు 30-40 కి.మీ.) వీస్తాయని వెల్లడించింది. ఇక హైదరాబాద్‌లో మధ్యాహ్నం వరకు పొడి వాతావరణం ఉంటుందని, మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది.

## భారత్‌పై 50 శాతం సుంకాలు విధించడం సాధారణ విషయం కాదు

50 శాతం సుంకాలు విధించక తప్పలేదని వెల్లడించారు. నిజానికి అది చాలా పెద్ద చర్య అని, దానిని మామూలు విషయంగా భావించడానికి వీల్లేదని తెలిపారు. దీంతో భారత్‌తో విభేదాలు వచ్చాయని, అయినా నేను చర్యలు తీసుకున్నానని తన నిర్ణయాన్ని సమర్థించుకున్నారు. రష్యా మిత్రమైన భారత్‌పై భారీగా సుంకాలు విధంచడం ద్వారా ఒకరకంగా మాస్కోపై చర్యలు తీసుకున్నట్లేనని చెప్పారు. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రపంచంలోని వివిధ దేశాల మధ్య ఏడు యుద్ధాలను నివారించానని మరోసారి చెప్పుకున్నారు. అందులో భారత్-పాక్ యుద్ధం కూడా ఉన్నదని పునరుద్ఘాటించారు. ఎన్నో ఏండ్లుగా అపరిష్కృతంగా ఉన్న వాటిని కూడా పరిష్కరించానని వెల్లడించారు.

## హరీష్ రావు, కేటీఆర్‌లకు బీజేపీలో చేరినట్లు నోటీసులు పంపిస్తాం..

హైదరాబాద్: మాజీ మంత్రి కేటీఆర్‌కు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. హరీష్ రావు, కేటీఆర్‌లు ప్రధాని మోదీని కలిశారని వ్యాఖ్యనించారు. వాళ్ళు బీజేపీలో చేరినట్లు వాళ్లకు కూడా తాము నోటీసులు పంపిస్తామని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని అన్ని పార్టీల ఎమ్మెల్యేలు, ఎంపీలు కలుస్తారని తెలిపారు. కేటీఆర్ స్థాయిని మించి రాహుల్ గాంధీ గురించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసింది గాంధీ కుటుంబమని చెప్పారు. రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకుంది కేసీఆర్ కుటుంబమని విమర్శించారు. ఈ మేరకు ఆయన ఇవాళ(శనివారం) మీడియాతో మాట్లాడారు.. కేటీఆర్ మీ రాజకీయ శకం ముగిసిందని మహేష్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ మోక్షం కోసం కేటీఆర్ రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని ఆరోపించారు. కేటీఆర్, హరీష్ రావులు పార్టీని బీజేపీలో విలీనం చేయడానికి చూశారని కవిత చెప్పారని గుర్తు చేశారు. మానసికంగా బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో విలీనం అయిందని స్పష్టం చేశారు. సీబీఐ విచారణ నుంచి తప్పించుకోవాలని మోదీ కాళ్ళు మొక్కి బయటపడాలని చూస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల గురించి రాహుల్ గాంధీ ఎందుకు మాట్లాడుతారని ప్రశ్నించారు. కేటీఆర్ ,హరీష్ రావు మోదీ దగ్గర మొకరిల్లడానికి, మళ్ళీ మోదీని కలువాలని చూసేది వాస్తవం కాదా..? అని నిలదీశారు. కేసీఆర్ పది ఏండ్లు పాలించి వందేండ్లకు సరిపడా దోచుకున్నారని విమర్శించారు. ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసు.. స్పీకర్, ఎమ్మెల్యేల మధ్య నడుస్తున్న వ్యవహారమని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు చెప్పిన దాన్ని స్పీకర్ ప్రామాణికంగా తీసుకుంటారని తెలిపారు. తెలంగాణ వాది సుదర్శన్ రెడ్డి ఇండియా కూటమి నుంచి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా పోటీ చేస్తే సిగ్గు లేకుండా బీఆర్ఎస్ మద్దతు ఇవ్వలేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. దేశం ప్రధాని మోదీ, రాహుల్ గాంధీగా విడిపోయిందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ దేశ భవిష్యత్తును, రాజ్యాంగాన్ని కాపాడాలని తపన పడుతున్నారని పేర్కొన్నారు. మోదీ ఓట్ చోరీ చేసి మూడో సారి అధికారంలోకి ఎలా వచ్చారో.. ఆధారాలతో సహా రాహుల్ గాంధీ బయటపెట్టారని తెలిపారు. ఓట్ చోరీ చేసి మోదీ దొరికిపోయారని ఆరోపించారు. సీబీఐ, ఈడీల మీద నమ్మకం లేదని రాహుల్ గాంధీ చెప్పారని మహేష్ కుమార్ గౌడ్ గుర్తు చేశారు. రాహుల్ గాంధీతో తాను కూడా ఏకీభవిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అందుకే కేటీఆర్ లాంటి వాళ్ళతో మోదీ మాట్లాడిస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పజెప్పితే 48 గంటల్లో తెలుస్తామన్న కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. దేశాన్ని విచ్ఛిన్నం చేసి, రాజ్యాంగం మార్చి మనువాద రాజాకీయం చేయాలనుకున్న బీజేపీతో బీఆర్ఎస్ కుట్రలు చేస్తుందని విమర్శించారు. ఫార్ములా ఈ కార్ రేసులో కేటీఆర్ అడ్డంగా దొరికిపోయిన దొంగ అని పేర్కొన్నారు. కేటీఆర్ ఖచ్చితంగా లోపలికి వెళ్తారని మహేష్ కుమార్ గౌడ్ తేల్చి చెప్పారు.

## బలపడిన అల్పపీడనం.. ఏపీకి భారీ వర్ష సూచన..

గాలులు వీచే అవకాశం ఉందని మత్స్యకారులు వేటకు వెళ్ళకూడదని హెచ్చరించారు. పశ్చిమ మధ్య తీరానికి ఆనుకుని ఉన్న వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఇది ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరంలో కేంద్రీకృతమై ఉందని అధికారులు స్పష్టం చేశారు. అల్పపీడనం ప్రభావంతో.. ఏపీలోని పలు జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ సూచించారు. ప్రజలు దూర ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

## తెలంగాణలో ఐదు జిల్లాలకు అతి భారీ వర్ష సూచన

: అల్పపీడనం ప్రభావంతో తెలంగాణలో నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్? వాతావరణ శాఖ వెల్లడించింది. ఇవాళ ఆదిలాబాద్, నిర్మల్, సిద్దిపేట,రంగారెడ్డి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. దీంతో వాతావరణ శాఖ ఆ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. కుమురం భీం, మంచిర్యాల, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్, నాగర్‌కర్నూల్, సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కుమురం భీం, మంచిర్యాల, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, నాగర్‌కర్నూల్, మేడ్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్, సూర్యాపేట, నల్గొండ జిల్లాలకు పసుపు రంగు హెచ్చరికలను అధికారులు జారీ చేశారు. సికింద్రాబాద్ పరిసర ప్రాంతాలలో వర్షం కురిసింది. చిలకలగూడ, సీతాఫల్?మండి, మారేడ్?పల్లి, బోయిన్?పల్లి, తిరుమలగిరి, అల్వాల్, ప్యాట్నీ, ప్యారడైజ్, బేగంపేట్ ప్రాంతాలలో వర్షం కురిసింది. దీంతో రహదారులపై వర్షపు నీరు నిలిచి రాకపోకలకు అంతరాయం కలిగింది. జాతీయ రహదారిపై భారీగా అలుగు : రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. పలు జిల్లాల్లో వాగులు పొంగిపొర్లడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. జలమయమైన ప్రాంతాలను అధికారులు పరిశీలించారు. హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం కటాక్షపూర్ చెరువు జాతీయ రహదారిపై భారీగా అలుగు పోస్తూ ఉండడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పంచాయతీ రాజ్? శాఖ మంత్రి సీతక్క కాన్వాయ్?కి సైతం తిప్పలు తప్పలేదు. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్?తో కలిసి ముంపు ప్రాంతాలను పరిశీలించారు. త్వరలోనే పరిష్కార మార్గాలు అన్వేషించి తక్షణ సహాయక చర్యలపై దృష్టి సారిస్తామని కలెక్టర్ తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు, మొరిపిరాల గ్రామాల మధ్యలో ప్రవహిస్తున్న బిక్కేరు వాగు ప్రవాహాన్ని ఆ జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు. కెనాల్‌కు పడిన గండి : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లిలో కురిసిన భారీ వర్షానికి విశ్వనాథ కాలనీ వద్ద కెనాల్‌కు గండిపడింది. దీంతో సమీప పంట పొలాలను వరద ముచ్చెత్తింది. అధికారులు గండిని పూడ్చేందుకు సత్వర చర్యలు చేపట్టారు. ఎల్కతుర్తి మండలం గోపాలపురం గ్రామానికి చెందిన రామయ్య అనే వ్యక్తి జీలగుల గ్రామ వాగులో చిక్కుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వాగు దగ్గరికి చేరుకొని తాళ్ల సాయంతో వాగులో చిక్కుకున్న బాధితుడిని క్షేమంగా బయటకి తీసుకువచ్చారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో శుక్రవారం రాత్రి భారీ వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. ఆర్మూర్‌లోని కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మంచిర్యాల జిల్లా మందమర్రిలో ఉరుములు మెరుపులతో భారీ వర్షం కారణంగా రహదారులన్నీ జలమయం అయ్యాయి.

# మణిపూర్ ప్రజలకు నేనున్నా- శాంతితో అభివృద్ధి సాధ్యం

మొదటి పేజి తరువాయి

మణిపూర్ ప్రజలకు తాను ఉన్నారని హామీ ఇచ్చారు. ఈ మేరకు మణిపూర్‌లోని జాతుల మధ్య ఘర్షణలకు కేంద్రమైన చురాచంద్‌పూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. "మణిపూర్ ప్రజలారా మీ వెంట నేనున్నా. మీ వెంట భారత ప్రభుత్వం ఉంది. ఈ రాష్ట్రంలో 7 వేల కొత్త ఇళ్లు నిర్మిస్తున్నాం. ఇక్కడి ప్రజల మేలు కోసం కేంద్రం అన్ని చర్యలు తీసుకుంటోంది"

**- ప్రధాని మోదీ**




రాష్ట్రంలో రైల్వే, రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టులకు కేంద్రం బడ్జెట్ కేటాయింపులను పెంచిందని ప్రధాని మోదీ తెలిపారు. 2014 నుంచి మణిపూర్‌లో కనెక్టివిటీని మెరుగుపరచడంపై తాను ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. భారత్ త్వరలో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని, అభివృద్ధి ఫలాలు దేశంలోని ప్రతి మూలకు చేరేలా చూడాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. మణిపూర్ ధైర్యం, శౌర్యానికి నిలయంగా ఉందని ప్రశంసించిన ప్రధానమంత్రి, ఇంఫాల్ నుంచి రోడ్డు మార్గంలో చురాచంద్‌పూర్‌కు వెళ్లేటప్పుడు తనకు లభించిన ప్రేమను ఎప్పటికీ మరచిపోలేనని అన్నారు. తాను నిర్వాసితులతో మాట్లాడాని, ప్రజలు శాంతి మార్గాన్ని ఎంచుకున్నారని చెప్పారు. కొత్త ప్రాజెక్టులు మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సంరక్షణ పరంగా ప్రజల జీవితాలను మెరుగుపరుస్తాయని మోదీ పేర్కొన్నారు. కొద్దిసేపటి క్రితం ఈ వేదికపై రూ. 7,300 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశానని మోదీ వెల్లడించారు. అవి మణిపూర్ ప్రజల జీవితాలను, గిరిజన వర్గాల జీవితాలను మరింత మెరుగుపరుస్తాయని తెలిపారు. అయితే రూ.7,300 కోట్లకు పైగా విలువైన అనేక అభివృద్ధి ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపన చేశారు. సమ్మిళిత, స్థిరమైన వృద్ధిపై తన ప్రభుత్వం దృష్టి సారించడంలో భాగంగా, రూ. 3,600 కోట్లకు పైగా విలువైన మణిపూర్ అర్బన్ రోడ్లు, డ్రైనేజీ, ఆస్తి నిర్వహణ మెరుగుదల ప్రాజెక్టుకు పునాది వేశారు. రూ.2,500 కోట్లకు పైగా విలువైన ఐదు జాతీయ రహదారి ప్రాజెక్టులు, మణిపూర్ ఇన్ఫోటెక్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్, రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది ప్రదేశాలలో వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లకు కూడా ఆయన శంకుస్థాపన చేశారు .

### బాధిత కుటుంబసభ్యులను పరామర్శించిన మోదీ

అంతకుముందు చురాచంద్‌పూర్ జిల్లాకు చేరుకుని అక్కడ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు మోదీ. హింసాత్మక ఘటనల వల్ల నిరాశ్రయులైన వారితో మాట్లాడారు. 2023లో ఈ ఘర్షణలు చోటుచేసుకోగా, రెండేళ్ల తర్వాత ఇప్పుడు ప్రధాని మోదీ ఆ రాష్ట్రానికి వెళ్లారు. దీంతో ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. అంతకుముందు మిజోరాంలో పర్యటించిన మోదీ, 8వేల70 కోట్లతో నిర్మించిన బైరాబి సైరాంగ్ రైల్వే లైన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. 51 కిలోమీటర్ల పొడవైన ఈ కారిడార్ మిజోరాంను దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానిస్తుంది. 153 వంతెనలు, 45 సొరంగాలు లైన్‌లో ఉన్నాయి. మోదీ ఉదయం లెంగ్‌పుయ్ ఎయిర్‌పోర్ట్ కు చేరుకున్నారు. ఐజ్వాల్‌లోని లమ్మువల్ గ్రౌండ్‌లో ఆయన ప్రసంగించాల్సి ఉంది. అయితే ప్రతికూల వాతావరణం కారణంగా ఆయన ఎయిర్‌పోర్ట్ నుంచే వర్చువల్‌గా ప్రాజెక్టులను ప్రారంభించారు.

### రెండు రైళ్లు ప్రారంభం

అంతకుముందు మిజోరాంలో పర్యటించిన మోదీ, 8వేల70 కోట్లతో నిర్మించిన బైరాబి సైరాంగ్ రైల్వే లైన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. 51 కిలోమీటర్ల పొడవైన ఈ కారిడార్ మిజోరాంను దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానిస్తుంది. 153 వంతెనలు, 45 సొరంగాలు లైన్‌లో ఉన్నాయి. మోదీ ఉదయం లెంగ్‌పుయ్ ఎయిర్‌పోర్ట్ కు చేరుకున్నారు. ఐజ్వాల్‌లోని లమ్మువల్ గ్రౌండ్‌లో ఆయన ప్రసంగించాల్సి ఉంది. అయితే ప్రతికూల వాతావరణం కారణంగా ఆయన ఎయిర్‌పోర్ట్ నుంచే వర్చువల్‌గా ప్రాజెక్టులను ప్రారంభించారు. మిజోరాం గవర్నర్ వికె సింగ్, సీఎం లాల్దుహోమా, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ లమ్మువల్ గ్రౌండ్‌లో ఉన్నారు. ఐజ్వాల్-ఢిల్లీ రాజధాని ఎక్స్‌ప్రెస్, సైరాంగ్, గువాహటి, కోల్‌కతా మధ్య మరో 2 రైళ్లను మోదీ ప్రారంభించారు. రోడ్ల విస్తరణ పనులు సహా ఏకలవ్య స్కూళ్లను మోదీ ప్రారంభించారు. రైల్వేలైన్ ప్రజల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తెస్తుందని ఈ సందర్భంగా మోదీ తెలిపారు. విద్యా, సాంస్కృతిక, ఆర్థిక సంబంధాల బలోపేతం, ఉద్యోగాల కల్పన, పర్యాటక వృద్ధికి దోహదపడుతుందని చెప్పారు. ఓటు బ్యాంకు రాజకీయాల వల్ల ఈశాన్య రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోయాయని, కానీ బీజేపీ వల్ల ఈశాన్య రాష్ట్రాలు దేశ అభివృద్ధి ఇంజిన్‌లుగా మారాయని తెలిపారు. "2014 కి ముందు టూత్‌పేస్ట్, సబ్బు, నూనె వంటి నిత్యావసర వస్తువులపై 27 శాతం పన్ను ఉండేది. ఇవాళ వాటిపై కేవలం 5 శాతం జీఎస్టీ మాత్రమే వర్తిస్తుంది. కాంగ్రెస్ పాలనలో మందులు, పరీక్షా కిట్లు, బీమా పాలసీలపై భారీగా పన్ను విధించేవారు. అందుకే ఆరోగ్య సంరక్షణ ఖరీదైందిగా ఉండేది. సాధారణ కుటుంబాలకు బీమా అందుబాటులో లేదు. కానీ ఇప్పుడు ఇవన్నీ అందుబాటులోకి వచ్చాయి. కొత్త జీఎస్టీ రేట్లు క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులకు మందులను మరింత ధరలను తగ్గిస్తాయి. సెప్టెంబర్ 22 తర్వాత, సిమెంట్, నిర్మాణ సామగ్రి చౌకగా మారుతుంది. సంస్కరణల్లో భాగంగా చాలా హోటళ్లపై %+ూ% కేవలం 5శాతానికి తగ్గించాం" అని మోదీ తెలిపారు.

# పార్టీ కేడర్‌తో సమావేశం..

మొదటి పేజి తరువాయి

అమరావతి, సెప్టెంబర్ 13: రాష్ట్రం అభివృద్ధి దిశగా.. సంక్షేమ ఫలాలు ప్రజలకు అందిస్తూ సుపరిపాలన సాగిస్తున్నామని అలాంటి వేళ ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించేందుకు కుట్రలు మొదలయ్యాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి కుట్రలకు పాల్పడే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ జనసేన పార్టీ శ్రేణులకు ఆయన సూచించారు. శనివారం అమరావతిలోని పార్టీ కార్యాలయంలో జనసేన శ్రేణులను ఉద్దేశించి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాల ముసుగులోనో.. యూట్యూబ్ ఛానెళ్ల పేరుతోనో.. మరో మార్గంలోనో కులాలు మధ్య, మతాల మధ్య చిచ్చుపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా కుయుక్తులతో సమాజంలో అశాంతి, అభద్రత కలిగించే వ్యక్తుల నైజాన్ని గత పదేళ్లుగా చూస్తున్నామని ఆయన వివరించారు. వారి ఉచ్చులో పడి, ఆవేశాలకు లోనై, ఘర్షణ వాతావరణానికి తావీయ వద్దంటూ పార్టీ శ్రేణులకు ఆయన హితవు పలికారు. అలాంటి ఆవేశాలు ప్రదర్శిస్తే కుట్రదారులు ఆశించిన ప్రయోజనాలు నెరవేరుతాయన్నారు. ఆ క్రమంలో ఇటీవల మచిలీపట్నంలో చోటు చేసుకున్న ఘటనను ఈ సందర్భంగా ఆయన ఉదాహరణగా వివరించారు. ఒక యూట్యూబ్ ఛానెల్‌లో వ్యక్తి అభ్యంతరకర భాష ఉపయోగించి మాట్లాడారని చెప్పారు. అతను ఆ విధంగా మాట్లాడేలా సిద్ధం చేసి.. ప్రచారం చేయడం వెనక ఉన్న కుత్సిత ఆలోచనను మనం



పసిగట్టాల్సి ఉందని పార్టీ శ్రేణులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వివరించారు. ఈ అంశంపై చట్ట ప్రకారం కేసులు పెట్టి ముందుకు వెళ్ళాల్సి ఉందని సూచించారు. అంతేకానీ.. తొందరపడి మరో మార్గంలో వెళ్ళి ఘర్షణ పడటం ద్వారా సమస్య జటిలం అవుతుందని అభిప్రాయ పడ్డారు. కులాలు, మతాల మధ్య విభేదాలు తీసుకు వచ్చే విధంగా ప్రవర్తించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఫిర్యాదు చేయాల్సి ఉందంటూ పార్టీ శ్రేణులకు ఆయన స్పష్టం చేశారు. ఈ దిశగా ముందుకు వెళ్ళాలని జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలతోపాటు కూమిటీలోని నేతలను సీఎం పవన్ కల్యాణ్ వివరించారు. సోషల్ మీడియా, యూట్యూబ్ చానెల్స్ రూపంలోనో, విశ్లేషకుల ముసుగులోనో రెచ్చగొట్టే వారినీ, అభ్యంతరకర రీతిలో మాట్లాడే వారినీ భారత న్యాయ సంహిత ప్రకారం చట్టం ముందు నిలపాలని పేర్కొన్నారు. వీరి వెనక ఉండి.. వ్యవస్థీకృతంగా రెచ్చగొట్టి కుట్రలు చేసే వారిపైనా ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయించాలని పార్టీ కేడర్‌కు ఆయన సూచించారు. అయితే మచిలీపట్నం వివాదంపై అంతర్గత విచారణ జరపాలంటూ ఇప్పటికే పార్టీలోని నేతలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చానని వెల్లడించారు. ఈ ఘటనలో పాలు పంచుకున్న వారికి నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోవాలని కూడా ఇచ్చానని వివరించారు. కుట్రలు చేసే వారి కుత్సిత నైజం కలిగిన పార్టీ, ఆ పార్టీ నాయకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ రాజకీయ పార్టీలు సోషల్ మీడియా ముసుగులో అనుసరిస్తున్న వైఖరిపై జనసేన పార్టీ కేడర్‌కు ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అప్రమత్తం చేశారు. వారు చేసే దుష్ప్రచారాన్ని ప్రజాస్వామ్య యుతంగా, చట్ట ప్రకారం తిప్పికొడదామని పార్టీ శ్రేణులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

# ఆ గాయం జీవితాంతం వెంటాడుతుంది'..

మొదటి పేజి తరువాయి



చిన్నారుల భద్రత మహిళల రక్షణ, పోషకాహారం, మహిళా సాధికారత వంటి కీలక అంశాలపై ప్రసంగించారు. చిన్నారుల రక్షణను తమ ప్రజా ప్రభుత్వం ప్రధాన బాధ్యతగా భావిస్తోందని స్పష్టం చేశారు. "పిల్లలు అంటే మన భవిష్యత్తు. వారి రక్షణ అంటే మన భవిష్యత్తు రక్షణ. పసి హృదయాల్లో నాటుకుపోయే భావనలే వారి జీవితాన్ని నిర్దేశిస్తాయి. చిన్నారి గాయపడితే ఆ గాయం జీవితాంతం వెంటాడుతుంది. అందుకే పిల్లలు నిర్భయంగా, స్వేచ్ఛగా, ధైర్యంగా జీవించే వాతావరణాన్ని కల్పించడం సమాజం మొత్తం బాధ్యత" అని ఆమె అన్నారు.

మానుకోటలో భారీ సైబర్ మోసం.!

మహిళా భద్రతపై మాట్లాడుతూ, ఈ నెల 22న మేధావులు, స్వచ్ఛంద సంస్థలు, ఉన్నతాధికారులు పాల్గొనే మహిళా సదస్సు నిర్వహిస్తున్నామని, వారి అభిప్రాయాల ఆధారంగా కొత్త మహిళా భద్రతా పాలసీ తీసుకురాబోతున్నామని ప్రకటించారు. చిన్నారుల పోషకాహారంపై దృష్టి సారిస్తూ, ఈ నెల 17 నుంచి అక్టోబర్ 16 వరకు రాష్ట్రవ్యాప్తంగా పోషణ మాసం నిర్వహించనున్నట్లు తెలిపారు. "పిల్లల్లో పౌష్టికాహారం పెంపొందించేందుకు పరిశోధనలు జరిపి అంగన్వాడి మెనూలో మార్పులు చేశాము. పౌష్టికాహారం ప్రాధాన్యతపై నెలరోజుల పాటు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాము" అని వివరించారు.

### దసరా పండగ వేళ అమెరికాలో ఉన్న తెలుగోళ్లకు కొత్త కష్టాలు.. ఆఫీస్ ల్లోనే మగ్గుతున్న పార్శిల్స్

లైంగిక నేరాల నియంత్రణలో కేవలం శిక్షలకే పరిమితం కాకుండా శిక్షణా కార్యక్రమాలు కూడా ఉండాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. "ఆడవారిని గౌరవించాలని తరగతి గదిలోనే నేర్పాలి. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వంటి అంశాలపై ఇళ్లలో, పాఠశాలల్లో, గ్రామాల్లో తప్పనిసరిగా చర్చ జరగాలి. తప్పు జరిగితే పిల్లలు ధైర్యంగా మాట్లాడే వాతావరణాన్ని కల్పించాలి" అని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ప్రాముఖ్యతను గుర్తుచేసిన ఆమె, 1975లో ఇందిరాగాంధీ ప్రారంభించిన ఈ వ్యవస్థ, ఇప్పుడు పోషకాహారంతో పాటు ఆరోగ్యం, ఆనందం, ప్రాథమిక విద్య అందిస్తున్నదని వివరించారు. చిన్నారుల అక్రమ రవాణా, బాల కార్మిక వ్యవస్థపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. అలాగే డ్రగ్స్ నియంత్రణకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో పోలీస్ శాఖలో ప్రత్యేక నార్కోటిక్స్ విభాగాన్ని ఏర్పాటు చేసి, నిఘాను పెంచినట్లు చెప్పారు.

### మెట్ పల్లిలో పట్టపగలే చోరీ

మహిళా సాధికారత పై మాట్లాడుతూ, "మహిళా సంఘాలను బలోపేతం చేసి వారిని సామాజిక, ఆర్థికంగా బలపరచడం ద్వారా చిన్నారుల రక్షణను సుస్థిరం చేస్తున్నాం. అంబేద్కర్ చెప్పినట్లుగా మహిళా ప్రగతితోనే సమాజం అభివృద్ధి చెందుతుంది" అన్నారు. ప్రభుత్వ చర్యల గురించి మాట్లాడుతూ, హెల్ప్‌లైన్‌లు, కౌన్సెలింగ్, ప్రత్యేక బృందాల ద్వారా బాధిత చిన్నారులకు అండగా నిలుస్తున్నామని, పాఠశాలల్లో అమ్మాయిలకు స్వీయ రక్షణ శిక్షణ ఇవ్వడం జరుగుతోందని వివరించారు. మాసూమ్ కార్యక్రమంపై అభినందనలు తెలిపిన మంత్రి, "మీరు పది సంవత్సరాలుగా పిల్లల భద్రత కోసం చేస్తున్న కృషి ప్రశంసనీయం. సమాజంలో ఉండే మౌనాన్ని తొలగించి అమ్మాయిల భద్రతను చర్చించే వేదికను సృష్టించారు. మా ప్రజా ప్రభుత్వం మీతో కలిసి పనిచేసి ప్రతి చిన్నారి భయపడకుండా స్వేచ్ఛగా కలలు కనగల వాతావరణాన్ని నిర్మిస్తుంది" అని హామీ ఇచ్చారు.

# నేపాల్‌లో శాంతికి భారత్ కట్టుబడి ఉంది

### నేపాల్ తాత్కాలిక ప్రధానిగా సుశీలా కార్కీ- ప్రధాని మోదీ అభినందనలు

హింసాత్మక అల్లర్ల తర్వాత నేపాల్ తాత్కాలిక ప్రధానమంత్రిగా ఎన్నికైన జస్టిస్ సుశీలా కార్కీకి ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. పొరుగుదేశంలో శాంతి పునరుద్ధరణ, పురోగతితో పాటు నేపాల్ ప్రజల శ్రేయస్సుకు భారత్ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ మేరకు శనివారం ఉదయం మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అయితే సుశీలా కార్కీకి భారత్?తో మంచి అనుబంధమే ఉంది. ఉత్తర్?ప్రదేశ్‌లోని బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో చదువుకున్న ఆమె, ఇటీవల ఓ ఇంటర్వ్యూలో భారత్‌తో సంబంధాల గురించి మాట్లాడారు. ఆ సమయంలో మోదీ ప్రస్తావన రాగా, ఆయనకు ముందుగా నమస్కారం అని చెబుతానని అన్నారు. భారత ప్రధానిపై తనకు చాలా మంచి అభిప్రాయం ఉందని చెప్పారు. ఇరువురి మధ్య స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని కార్కీ పేర్కొన్నారు. భారత్-నేపాల్ మధ్య సంబంధాలకు ఒక చరిత్ర ఉందని ఆమె తెలిపారు. భారత్ అన్ని సమయాల్లో నేపాల్‌కు అండగా ఉందని గుర్తుచేశారు. అయితే, వంటగదిలో గిన్నెలు ఉన్నచోట చప్పుడు సహజమే అన్న సుశీల కార్కీ, ఇప్పుడు కూడా అదే జరుగుతోందని వ్యాఖ్యానించారు. అయితే ఇరు దేశాల ప్రభుత్వాల మధ్య భిన్నాభిప్రాయాలు సహజమేనని తెలిపారు. కానీ రెండు దేశాల ప్రజల మధ్య మాత్రం ప్రేమపూర్వక సంబంధాలు ఉన్నాయని చెప్పారు. తమ బంధువులు, పరిచయస్థులు ఎంతోమంది ఆ దేశంలో ఉన్నారని కార్కీ వెల్లడించారు. ఈ



సందర్భంగా బెనారస్ యూనివర్సిటీలో చదువుకున్న రోజులను కూడా ఆమె గుర్తుచేసుకున్నారు.

### నేపాల్ పరిస్థితి ఎలా ఉంది?

అటు నేపాల్‌లో పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయి. రాజధాని కాఠ్‌మాండూ సహా దేశంలోని ఇతర ప్రాంతాల్లో విధించిన కర్ఫ్యూ, ఇతర ఆంక్షలను సైన్యం వెనక్కి తీసుకుంది. రోజువారీ పనులను చేసుకునేందుకు ప్రజలకు అనుమతిస్తున్నారు. కొన్ని రోజులుగా మూతపడి ఉన్న దుకాణాలు, కూరగాయలు మార్కెట్లు, షాపింగ్ మాళ్లు తెరుచుకున్నాయి. రోడ్లపై వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. కాలిపోయిన ప్రభుత్వ కార్యాలయాలకు మరమ్మతులు చేస్తున్నారు. ఆందోళనకారులు పారవేసిన వస్తువుల తొలగింపు కొనసాగుతోంది. కాగా, విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి అయిన జస్టిస్ సుశీలా కార్కీ శుక్రవారం 9.30 గంటలకు ఆమె ప్రమాణం చేసి, బాధ్యతలు చేపట్టారు. మహిళలెవరూ ఇంతవరకు నేపాల్‌కు ప్రధానిగా లేరు. ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించిన తొలి, ఏకైక మహిళగానూ జస్టిస్ సుశీల నిలిచారు. ఆపద్ధర్మ ప్రభుత్వం ఎవరి ఆధ్వర్యంలో ఏర్పడాలనే అంశంపై జెన్ జడ్ ఆందోళనకారులు, సైన్యాధిపతి, అధ్యక్షుడు పౌడెల్ మధ్య సుదీర్ఘ చర్చలు సాగాయి. జస్టిస్ సుశీల పేరును ఆందోళనకారులు ప్రతిపాదించారు. ఆ చర్చల్లో ఒప్పందం మేరకు తొలి క్యాబినెట్ సమావేశంలోనే ఆమె పార్లమెంటు రద్దుకు సిఫార్సు చేయాల్సి ఉంది. దీంతో కొద్దిమంది మంత్రులతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఆమె. ఆ వెంటనే కేబినెట్ సమావేశాన్ని నిర్వహించారు. ఒప్పందం మేరకు పార్లమెంటు రద్దు చేశారు. 2026 మార్చి 21వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. అందుకు గాను ఇప్పటికే ఏర్పాట్లు మొదలయ్యాయి. సామాజిక మాధ్యమాల నిషేధంతో మొదలై, అవినీతికి వ్యతిరేక ఉద్యమంగా మారిన నేపాల్ ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. దీంతో ప్రధాని కేపీ శర్మ సహా పలువురు మంత్రులు తమ పదవులకు రాజీనామా చేశారు. దీంతో కొత్త సారథిని ఎన్నుకునేందుకు జనరేషన్-జెడ్ ఉద్యమకారులు ప్రయత్నాలు చేశారు. రేసులో మాజీ చీఫ్ జస్టిస్ సుశీల కర్కి సహా కాఠ్‌మాండూ మేయర్ బాలేంద్ర షా, విద్యుత్తు బోర్డు మాజీ సీఈవో కుల్మన్ ఘీషింగ్ పేర్లను పరిశీలించినప్పటికీ, చివరకు మాజీ చీఫ్ జస్టిస్ వైపే మొగ్గు చూపారు.

# మృతురాలి కుటుంబానికి బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎన్ శ్రీకాంత్ రెడ్డి ఆర్థిక సహాయం



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల పరిధిలోని ఘనపూర్ గ్రామం లో బి ఆర్ ఎస్ కార్యకర్త కోహీర్ పాషామియా సతీమణి మెహ్రూన్నిసా బేగం డయాలసిస్ ఉండి చనిపోయారు. ఇట్టి విషయాన్నీ శ్రీకాంత్ రెడ్డి తెలుసుకొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 5000 రూపాయల ఆర్థిక సహాయం చేసారు. ఇట్టి కార్యక్రమం మాజీ ఎంపిటిసి బిచ్చన్న,మాజీ సర్పంచ్ కల్పన శంకర్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పి మచ్చేందర్ ఎండి డావుద్, వార్డ్ మెంబర్ ఘఫ్ఫార్,నాగయ్య స్వామి, వాగవ్వర్ ఫాసియొద్దీన్, సంతోష్. మన్నే ప్రభాకర్. నరేందర్. ఎండి రహీం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీమార్గం రాజమార్గం

## గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్



**అక్షర విజేత గజ్వేల్ :** 12 సంవత్సరాల తర్వాత కొట్టుకున్న కేసులో రాజీ పడిన అన్నా చెల్లెలు కేసులో రాజీ పడితే ఇద్దరూ గెలిచినట్లే అని గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ కేసు వివరాలు తెలియపరుస్తూ కేసు వివరాల్లోకి వెళితే ఫిర్యాదిదారుడు నాసిరుద్దీన్,తండ్రి పేరు అబ్దుల్ నబీ,వయస్సు 40 సంవత్సరాలు తండ్రికి మరియు ఇతనికి డబ్బుల విషయంలో గొడవలు జరుగుతున్నవి. తేదీ 29- 07- 2012 నాడు సుమారు మధ్యాహ్నం 3 గంటలకు అతడు అతని భార్య ఇంట్లో ఉండగా అతని పెద్దమ్మ కొడుకు అయిన నజీరుద్దీన్ ఫోన్ చేసి మీకు మరియు మీ తండ్రికి డబ్బుల విషయంలో గొడవ ఉన్నది కదా నీవు ఇంటికి రా అని చెప్పినారు. వెంటనే అతడు ఇంటికి వెళ్లేసరికి అతని తండ్రి అబ్దుల్ నబీ తల్లి అజరబి మరియు మహమ్మద్ బిందె ఆలీ మహమ్మద్ షహీద్ రాజ్ మహల్ మరియు బావ షేక్ హుస్సేన్ అతని కొడుకులు నిజాముద్దీన్ షాబుద్దీన్ మొదలగు వారు ఉన్నారు. అప్పుడు ఇతడు అతని తండ్రిని దుబాయ్ నుంచి పంపించిన డబ్బులు లెక్కలు అడుగుతుండగా అతని భావ షేక్ హుస్సేన్ అతని కొడుకులు నిజాముద్దీన్ చెల్లె కొడుకు షాబుద్దీన్ మరియు అతని అక్క మున్ని చెల్లెలు షహీనా కలిసి అతను మరియు అతని భార్యను బూతు మాటలు తిడుతూ చేతులతో చెప్పులతో ఉట్టి గాయపరిచినారని ఫిర్యాదుదారుడు దరఖాస్తు ఇవ్వగా గజ్వేల్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. తరువాత ఇంకొక వర్గం వారు కూడా పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు ఇవ్వడం వల్ల కౌంటర్ కేసులు నమోదు చేయడం జరిగింది.క్రైమ్ నెంబర్ 141/2012 యు/ఎస్ 324,323,504 ఐపీసీ, ఆర్ / డబ్ల్యూ 34 ఐపీసీ క్రైమ్ నెంబర్ 142/2012, యు/ఎస్ 324,504 ఐపీసీ శనివారం రోజు జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా ఇరువర్గాలను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించిన తర్వాత మెజిస్ట్రేట్ మూల స్వాతి గౌడ్,ఇన్స్పెక్టర్ రవికుమార్ మరియు కోర్ట్ కానిస్టేబుల్ కుమార్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ శంకర్ చొరవతో ఇరు వర్గాల వారు రాజీపడినారు.

# స్వదేశీ జాగరణ్ మంచ్ వికారాబాద్ జిల్లా నూతన కమిటీ నియామకం

## స్వదేశీ జాగరణ మంచ్ జిల్లా ప్రచార ప్రముఖ్ గా ప్రేమ్ కుమార్

## పూడూరు మండల కన్వీనర్ గా పెద్దిని వెంకటదాస్





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా స్వదేశీ జాగరణ్ మంచ్ కమిటీనీ ప్రకటించిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పాలమూరు విభాగ్ సహా కార్యవాహ కేరెళ్ళి అనంత్ రెడ్డి చేతుల మీదుగా వికారాబాద్ జిల్లా కన్వీనర్ గా భానూరు మహేందర్ రెడ్డి, మహిళా కన్వీనర్ గా ఎం.సుజాత, పర్యావరణ ప్రముఖ్ ఎల్.మహేందర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా ప్రచార ప్రముఖ్ యు.ప్రేమ్ కుమార్ యాదవ్ ను నియమించారు. జిల్లా ప్రచార ప్రముఖ్ బాధ్యలు స్వీకరించిన పూడుర్ మండలం, దేవనినిగూడ గ్రామానికి చెందిన యు.ప్రేమ్ కుమార్ గత రెండు సంవత్సరాలుగా స్వదేశీ జాగరణ మంచ్ పూడూరు మండల కన్వీనర్ గా యాదవ్ సేవలు అందించారు. జిల్లా బాగ్ కో కన్వీనర్లు గా కె.వెంకట్ -వికారాబాద్, ఈ.ఆంజనేయులు -పరిగి, శివశంకర్- తాండూర్ నియమించారు. పూడూరు మండల స్వదేశీ జాగరణ మంచ్ కన్వీనర్ గా పెద్దిని వెంకటదాస్ ని నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరణ్ మంచ్ రాష్ట్ర కో కన్వీనర్ ఈశ్వర్ జీ, పాలమూర్ విభాగ్ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, విభాగ్ కుటుంబ ప్రబోధక్ ఎలకంటి పురుషోత్తం, వికారాబాద్ కన్వీనర్ ఈ.సురేష్ గౌడ్, పరిగి కన్వీనర్ కోస్గి కృష్ణ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో వున్నవారికి చార్లెట్ చారిటబుల్ ఫౌండేషన్ ఆపన్న హస్తం

## జాటోత్ డేవిడ్ రాజు

## చార్లెట్ హెూం సూర్యాపేట వ్యవస్థాపక అధ్యక్షులు



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** శనివారం స్థానిక పాలకీడు మండలం కేంద్రం మీగడం పాడు తండా గ్రామం లో ఇటీవల కాలంలో భూక్యా కరుణాకర్(45) గుర్తు తెలియని మోటార్ వాహనం తన కుమారుడు సొలొమోను(18) రూపావత్ ప్రేమ్ కుమార్(32) వాహనం ను రాత్రి సమయంలో యాక్సిడెంట్ అయ్యి తీవ్రంగా గాయలపలై రెండు పక్క టెముకలు విరిగినాయి, అలాగే ఎడమ చేతి గూడా విరిగిపోగా చాలా డబ్బులు ఖర్చు అయ్యి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా విషయం తెలుసుకున్న చార్లెట్ చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు జాటోత్ డేవిడ్ రాజు వారి కుటుంబనికి నెలకు సరిపోను నిత్యావసర సరుకులతో పాటు కొంత ఆర్థిక సహాయం ను అందించినారు. ఈ కార్యక్రమం లో ముల్లంగి జాకబ్ రాజు,దుర్గం ప్రభాకర్, పాతకోటి దేవదానం, బానోత్ చందు, భూక్యా సోమల్లీ తదితరులు పాల్గొన్నారు

# రాపర్తి నగర్ లో రాపర్తి శరత్ పుట్టినరోజు వేడుకలు



పొదిల రవికుమార్ - శెట్టి రంగారావు.



**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం నగరం 50 డివిజన్ కార్పొరేటర్ మరియు కాంగ్రెస్ ఒబిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి శరత్ కుమార్ జన్మదిన వేడుకలు రాపర్తి నగర్ నందు వారి నివాసంలో ఘనంగా జరిగాయి..భారీ కేకు కటింగ్ అందరి అభిమానుల మధ్య హర్షధ్వనాల మధ్య జరిగింది. మున్నూరు కాపు పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, ఇతర పార్టీల వారు మరియు స్థానిక యూత్ తదితరులు పాల్గొన్నారు.. పెద్ద ఎత్తున జరిగిన రాపర్తి శరత్ జన్మదిన వేడుకలకు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొదిల రవికుమార్,శెట్టి రంగారావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతురావు, మున్నూరు కాపు ట్రస్ట్ బోర్డు కార్యదర్శి కనిశెట్టి నర్సయ్య,ఆర్ జె సి కృష్ణ,కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ, పసుపులేటి నాసరయ్య, పసుపులేటి దేవేందర్, మడూరి పూర్ణచంద్రరావు, యాసా రామారావు,చౌడం నరసింహారావు, జివిఎల్ నరసింహారావు, మూలగొండ్ల శ్రీహరి, సముద్రాల శ్రీనివాసరావు, సంపటి నరసింహారావు, సి హెచ్ విప్లవ్, ఆర్ కె నాయుడు, కె నారాయణ, తిరుమల శెట్టి జయప్రకాశ్, తాళ్లూరి సోమయ్య, నాంపల్లి శంకరయ్య, అకుతోట ఉపేందర్, మందడపు శ్రీనివాసరావు, శ్రీశైలం,రమేష్, గోకుల్, కట్ల నాగరాజు,ఎర్రా అప్పారావు, మాటేటి రవి, సమీరా,భీమయ్య, రాపర్తి రవి, గంగిశెట్టి సురేష్ బాబు, వెంకట్ నాయుడు, మల్లు వీరేందర్, కాసిన్ని శ్రీనివాసరావు, గంటా భాస్కర్ మరియు స్థానిక యూత్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా పెద్దలు పొదిల రవి కుమార్ మరియు శెట్టి రంగారావు మాట్లాడుతూ ఉన్నతంగా చదువులు చదువుకొని యంగ్ అండ్ డైనమిక్ లీడర్ గా ఎదిగి అందరి మన్ననలు పొందిన రాపర్తి శరత్ రానున్న కాలంలో మరిన్ని ఉన్నత పదవులు రావాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిచేసారు.

# రుద్రారంలో త్రాగునీటి కష్టాలు



ఇబ్బందులను ఎదుర్కొంటున్న గ్రామ ప్రజలు

ఆనాటి రోజులను తీసుకువచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

త్రాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి

బిజెపి పార్టీ మండల జడ్పీటీసి కన్వీనర్ చొప్పరి వెంకటయ్య ముదిరాజ్, మాజీ వార్డ్ మెంబర్ వీరేశం





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా ధరూర్ మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో గత నాలుగు రోజుల నుండి త్రాగునీటి కష్టాలను ఎదుర్కొంటున్నామని బిజెపి పార్టీ ధారూర్ మండల జెడ్పిటిసి కన్వీనర్ చొప్పరి వెంకటయ్య ముదిరాజ్, బిజెపి పార్టీ నాయకులు, మాజీ వార్డ్ మెంబర్ వీరేశం లు ఆవేదనను వ్యక్తం చేశారు. శనివారం బిజెపి పార్టీ ధారూర్ మండల జడ్పిటిసి కన్వీనర్ చొప్పరి వెంకటయ్య ముదిరాజ్, బిజెపి పార్టీ నాయకుడు, మాజీ వార్డ్ మెంబర్ వీరేశం లు అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ, మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో గత నాలుగు రోజుల నుండి త్రాగునీటి కష్టాలను ఎదుర్కొంటున్నామని, వెంటనే అధికారులు చొరవ తీసుకొని త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని అన్నారు. గ్రామంలో ఒకే ఒక బోరు మోటర్ పనిచేయడంతో పొలాలలో పని ఉన్న తప్పని పరిస్థితిలో బోరు మోటర్ దగ్గరికి వచ్చి నీళ్లు తీసుకుపోయే పరిస్థితి దాపురించిందని వారు ఆవేదనను వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనాటి రోజులు వస్తాయని చెప్పిన విధంగా వచ్చాయని, గతంలో నీటి కష్టాలు ఉండేవని, మంచినీళ్ల కోసం గంటల తరబడి నిలబడే పరిస్థితులు ఉండేవని, మళ్లీ ప్రస్తుతం అదే పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదనను వ్యక్తం చేశారు. ఉన్నత అధికారులు స్పందించి వెంటనే త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని వారు అన్నారు.

# నిజామాబాద్ ప్రజల చిరకాల వాంఛగా మిగిలిన వందే భారత్ రైలు సాకారం చేస్తా



ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార వేడుకల్లో ఎంపి అరివింద్ భరోసా



**అక్షర విజేత, నిజామాబాద్, ప్రతినిధి :** నిజామాబాద్ ప్రజల చిరకాల వాంఛగా మిగిలిన వందే భారత్ రైలు త్వరలో నిజామాబాద్- ముంబై మధ్య తిరిగేలా చర్యలు తీసుకుంటానని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అర్వింద్ జిల్లా ప్రజలకు భరోసా కల్పించారు. శనివారం నిజామాబాద్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ఎంపి అర్వింద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నిజామాబాద్ జిల్లాతో ఉన్న వ్యాపార, వాణిజ్య సంబంధాల నేపథ్యంలో కేంద్ర మంత్రిత్వ శాఖ ద్వారా జిల్లాలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. అయితే నిజామాబాద్ జిల్లాకు వందే భారత్ రైలు మంజూరు కోసం చేసిన వినతి రైల్వే మంత్రిత్వశాఖ వద్ద పెండింగ్ లో ఉందని అన్నారు.జిల్లా కేంద్రంలో రైల్వే బైపాస్ నిర్మాణం జరుగుతోందని ఎంపి చెప్పారు. 2015 కాలంలో ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల మధ్య రైల్వే లైన్ పై అప్పటి సిఎం ఆర్ కెసిఆర్ సంతకం చేయలేదని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వ సొంత నిధులతో సంబంధిత రైల్వే లైన్ పూర్తి చేయనున్నట్లు తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో అతి పెద్ద వ్యాపార వాణిజ్యపరంగా ఆయా రంగాలను ప్రోత్సహించేందుకుగాను ప్రత్యేకంగా కేంద్ర మంత్రితో మాట్లాడి నిధులు తెచ్చేందుకు తనవంతు క్రుషి చేస్తానని పేర్కొన్నారు. గడిచిన ప్రభుత్వం హాయాంలో రైల్వే బ్రిడ్జిల నిర్మాణంతోపాటు కొత్త రైల్వే లైన్లో నిర్మాణాలకు అప్పటిపాలకుల అవినితి అక్రమాలకు కారణమని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం అవినీతి అక్రమాలకు కారణమని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వంపై తమవంతు ఒత్తిడి తెచ్చి వ్యాపారులకు అన్ని విదాలా సహకరిస్తానని ఎంపి భరోసా నిచ్చారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ అధ్యక్షుడిగా రాజు,కార్యదర్శిగా శ్రీనివాస్ రావుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా నిజామాబాద్ నుడా ఛైర్మన్ కేశవేణు, మాజీ ఎమ్మెల్యే ఆకుల లలితతో పాటు, ఛాంబర్ ఆఫ్ కామర్స్, ప్రతినిధులు పాల్గొన్నారు.

# సమాజ సేవా కార్యక్రమాల్లో జోస్ అలుక్కాస్ సంస్థ సేవలు అభినందనీయం

## ఎంపి ధర్మపురి అరవింద్





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** సామాజిక బాధ్యతగా విద్య, వైద్య సేవారంగాలలో జోస్ అలుక్కాస్ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ సంస్థ యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. శనివారం జోస్ అలుక్కాస్ జువేలరి షోరూం మూడవ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపి అర్వింద్ ధర్మపురి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా జిల్లాలోని ప్రధాన రంగాలైన ఆసుపత్రులకు, పాఠశాలలకు అవసరమైన ఇన్ఫ్రా స్ట్రక్చర్ సమకూరుస్తున్నారని కొనియాడారు. సంస్థ వార్షికోత్సవ కార్యక్రమాల్లో భాగంగా చేపడుతున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా నిలవడం గర్వకారణమని అన్నారు. నాలుగు ప్రభుత్వ పాఠశాలకు సుమారు రూ.6.96 లక్షల విలువైన కంప్యూటర్లు, డిజిటల్ టీవీ, తాగునీటి శుద్ధి యంత్రం లాంటి ఆధునిక సాంకేతిక మౌలిక వసతులు కల్పించేందుకు అవసరమైన నిధులు సమకూర్చడ అభినందనీయమని అన్నారు. సమాజంలో బంగారు, వజ్రాభరణాల వ్యాపారాలు సాగిస్తూ లాభాలతోపాటు సేవా రంగాల్లోనూ తన ప్రత్యేకతను చాటుకుంటూ వ్యాపారంలో ముందుకు సాగుతూ ప్రజల మన్ననలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ధనిష్, అసిస్టెంట్ మేనేజర్ సంజయ్, అకౌంట్స్ మేనేజర్ జితిన్, పిఆర్వో పిప్పెర నరేందర్ సిబ్బంది ప్రతినిధులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్ధుల ఉన్నత విద్యకు చేయూత

## పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందదనీయం.



**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం జిల్లాలో ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూత నందిస్తున్న పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలను వ్యవసాయశాఖ విశ్రాంత ఏడి పి కోటేశ్వరరావు, కూసుమంచి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వీరభద్రరావు ప్రశంసించారు.శనివారం కృషిభవన్ లో జరిగిన కార్యక్రమంలో కేరళ సెంట్రల్ యూనివర్సిటీ లో చదువుతున్న వైరా కు చెందిన నిరుపేద విద్యార్థి బసవోజు మనోజ్ కు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చేయూతగా సమకూర్చిన ఇరవై వేల రూపాయల చెక్కు ను కూసుమంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి. వీరభద్రరావు అందజేశారు. ఖమ్మం వైఎస్ ఆర్ కాలనీకి చెందిన నిరుపేద విద్యార్థి తాటికొండ సోమశేఖర్ కు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చేయూతగా సమకూర్చిన ఇరవై వేల రూపాయల చెక్కు ను వ్యవసాయశాఖ విశ్రాంత ఏడి పుట్టగుంట కోటేశ్వరరావు అందజేశారు. విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ విద్యలో మంచి ఫలితాలు సాదించి ఉన్నత స్థాయికి ఎదగాలని ట్రస్ట్ ఛైర్మన్ పరిశపుల్లయ్య, సభ్యులు మహంకాళి స్వరాజ్యలక్ష్మి, పరిశ లక్ష్మీరాజ్యం విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో ఎస్జిపిఏటి కోశాధికారి గుర్రాల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు ఊడుగు వెంకటేశ్వరరావు, సీనియర్ పెన్షనర్లుసత్యనారాయణరావు, సుబ్బారావు, నారాయణరావు, పుల్లయ్య, నాగేశ్వరావు, మురళీకృష్ణ, మధుబాబు, ఉమాసుందరి తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరి ని సన్మానించిన వసతి గృహ సంక్షేమ అధికారులు



**అక్షర విజేత ఖమ్మం:-** సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న తెలంగాణ సివిల్ సర్వీసెస్ "జాయింట్ స్టాఫ్ కౌన్సిల్" ఏర్పాటులో కీలక భూమిక వహించిన టిజిఈ జేఏసీ సెక్రెటరీ జనరల్ అండ్ టీజీవోస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావును ఈరోజు తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో కలసి చిరు సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలో వసతి గృహ సంక్షేమ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది, ఈ సమస్యలపై ప్రభుత్వ అధికారులతో మాట్లాడి త్వరలోనే పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ జాయింట్ సెక్రెటరీ హరికృష్ణ కోణార్, తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు, కోశాధికారి కె.తిరుపతిరావు, సెంటర్ ఫోరం బాధ్యులు పి.హనుమంతరావు మరియు వసతి గృహ సంక్షేమ అధికారులు టీ స్టాలిన్, సిహెచ్.నాగమణి, బి.వసంత,మాధురి,బాలాజీ, నరసింహ రావు, రమాదేవి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# చిర్రవూరి జీవితం ఆదర్శనీయం





నున్నా నాగేశ్వరరావు ఖమ్మం జిల్లా కార్యదర్శి సిపిఎం పార్టీ.

**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం మున్సిపల్ మాజీ చైర్మన్ చిర్రవూరి లక్ష్మినర్సయ్య జీవితం నేటి ప్రజా ప్రతినిధులకు ఆదర్శనీయం అని సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మం మున్సిపల్ మాజీ చైర్మన్ చిర్రవూరి లక్ష్మినర్సయ్య వర్ధంతి సందర్భంగా రైల్వే స్టేషన్ చిర్రవూరి లక్ష్మినర్సయ్య స్తూపం వద్ద 17 వ వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో చిర్రవూరి లక్ష్మినర్సయ్య పాత్ర మరువలేనిది అని తెలిపారు. ధనిక కుటుంబంలో పుట్టి బుడుగు, బలహీన వర్గాల కోసం చివరి శ్వాస వరకు జీవించిన మహనీయుడు చిర్రవూరి లక్ష్మినర్సయ్య అని పేర్కొన్నారు. భగత్ సింగ్ ఉరి తీసిన సమయంలోనే దేశ స్వాతంత్ర్యం కోసం చిన్న వయసులోనే జైలు కు వెళ్లి శిక్ష అనుభవించారు అని పేర్కొన్నారు. జైల్ లో వుండి ఆనాడు ఖమ్మం టౌన్ లోని వార్డు మెంబర్ గా నామినేషన్ వేసి ఘన విజయం సాధించిన చరిత్ర ఆయనకు మాత్రమే దక్కింది అని కొనియాడారు. అనంతరం ఖమ్మం మున్సిపల్ చైర్మన్ గా 35 సంవత్సరాలు సుదీర్ఘంగా నీతి, నిజాయితీ గా ప్రజా పరిపాలన అందించిన ఘనత సిపిఎం పార్టీ చైర్మన్ చిర్రవూరి లక్ష్మినర్సయ్య కే దక్కుతుంది అని తెలిపారు. సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి గా పార్టీ ని ఈ జిల్లాలో అభివృద్ధి పరచడంలో ఆయన పాత్ర ఎంతో కీలకం అని తెలిపారు . ఒకసారి ప్రజా ప్రతినిధి అయితే కోట్ల రూపాయలు సంపాదించి ఈ సమాజంలో 35 సంవత్సరాలు చైర్మన్ గా వుండి నిజాయితీగా పని చేసిన చిర్రవూరి లక్ష్మినర్సయ్య జీవితం నేటి ప్రజా ప్రతినిధులకు ఆదర్శనీయం అని తెలిపారు. నగరంలో మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేసి టౌన్ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులూ రాకుండా ప్రజా పరిపాలన చేశారని తెలిపారు. ముందుచూపు తో ఆనాడే ఖమ్మంలో రహదారులు, డ్రైనేజీ లు, వీధిలైట్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పించారు అని తెలిపారు. నేడు ఆయన చేసిన అభివృద్ధి నేటికీ ఖమ్మం నగరంలో కనపడుతుంది అని తెలిపారు. 40 సంవత్సరాలు ముందే త్రాగు నీరు కోసం దానవాయి గూడెం ఫిల్టర్ బెడ్ ఆయన హయాంలో నిర్మాణం చేశారు అని నేటికీ దాని ద్వారానే ప్రజలకు తాగు నీరు అందుతుంది అని తెలిపారు. ఈరోజు ఖమ్మం అభివృద్ధి కి ఆనాటి సిపిఎం పార్టీ పరిపాలనా ప్రధాన కారణం అని తెలిపారు. రాబోయే కాలంలో చిర్రవూరి లక్ష్మినర్సయ్య ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు బొంతు రాంబాబు, యర్రా శ్రీనువాసురావు, మాదినేని రమేష్, జబ్బర్, దొంగల తిరుపతిరావు, నవీన్ రెడ్డి, మెరుగు సత్యనారాయణ, ఖయ్యాం, నాగులు మీరా, బోడపట్ల సుదర్శన్, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు

# ఎస్సారెస్పీని సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తులు

## జడ్జీలతో భేటీ అయిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా మెండోరా మండలం పోచంపాడ్ లో గల శ్రీరాంసాగర్ ప్రాజెక్టును రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి.సామ్ కోషి, జస్టిస్ సృజన శనివారం సందర్శించారు. పొరుగున ఉన్న నిర్మల్ జిల్లాలో పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణంలో ఎస్సారె-స్పీని సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తులను నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టును సందర్శించిన అనంతరం, హైకోర్టు జడ్జిలు కలెక్టర్ తో భేటీ అయ్యి ఎస్సారెస్పీ ప్రాజెక్టు గురించి, జిల్లాలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.

# ఈనెల 4న ఖర్గే హైదరాబాద్ పర్యటన ను విజయవంతం చేయండి

## వేజెండ్ల సాయికుమార్ యువజన కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షులు



**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ మిత్రులకు నమస్కారం, అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఈనెల 4వ తేదీన హైదరాబాద్ విచ్చేయుచున్నారు. యువజన కాంగ్రెస్ ఎన్నికల అనంతరం, నూతన కమిటీ ఏర్పడిన తర్వాత ఏఐసిసి అధ్యక్షులు మొట్టమొదటిసారి హైదరాబాద్ రానుండుట వలన యువజన కాంగ్రెస్ తరపున ఘన స్వాగతం పలకాలని నిర్ణయించినాము. అందువలన ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, జిల్లా కమిటీ మెంబర్స్, అసెంబ్లీ కమిటీ అధ్యక్షులు, అసెంబ్లీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, జిల్లాలోని అన్ని మండల అధ్యక్షులు మరియు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున హైదరాబాద్ చేరుకొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయవలసిందిగా కోరుతున్నాము.

# ఖమ్మంలో ఘనంగా ప్రారంభమైన లగ్జరీ సిల్వర్ జ్యువలరీ స్టోర్ గోయజ్



ముఖ్య అతిథిగా విచ్చేసిన అభినేత్రి మిస్ భాగ్యశ్రీ బోర్స్





**అక్షర విజేత ఖమ్మం:-** భారతదేశంలో అతిపెద్ద లగ్జరీ సిల్వర్ జ్యువెలరీ స్టోర్, గోయజ్, ఇప్పుడు తెలంగాణ, ఖమ్మం లో దాని 14వ స్టోర్‌ను ప్రారంభిస్తోంది. అభినేత్రి మిస్. భాగ్యశ్రీ బోర్స్ చేతుల ద్వారా ప్రారంభించబడింది గోయజ్ సిల్వర్ జ్యువెలరీ విభాగాన్ని కొత్త రీతిలో నిర్వచిస్తూ దక్షిణ భారతదేశంలో వేగంగా విస్తరిస్తోంది. ఖమ్మం స్టోర్‌ను 13 సెప్టెంబర్ ఉదయం 10:41కి ప్రముఖ నటీమణి మిస్. భాగ్యశ్రీ బోర్స్ ప్రారంభించారు. ఈ స్టోర్ లగ్జరీ మరియు సంపదకు ప్రతీకగా ఉంది, మీరు ఇక్కడ పొందగల సిల్వర్ జ్యువెలరీ షాపింగ్ అనుభవం విభిన్నమైనదిగా ఉంటుంది.మొత్తం 1800 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేయబడిన ఈ స్టోర్ మీ మనసులో నిలిచిపోయే అందమైన అనుభవాన్ని అందిస్తుంది.మీ లగ్జరీ సిల్వర్ జ్యువెలరీ షాపింగ్ గమ్యం గోయజ్, సెప్టెంబర్ 13 నుండి అక్టోబర్ 5 వరకు, అద్భుతమైన ప్రారంభ ఆఫర్లతో మీకు ఆశ్చర్యాన్ని అందిస్తుంది:1,00,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ కొనుగోలు చేస్తే .50,000 విలువైన (ఎంపిక చేయబడిన డిజైన్లు) సిల్వర్ జ్యువెలరీ ఉచితంగా అందుతుంది.50,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ కొనుగోలు చేస్తే 25,000 విలువైన (ఎంపిక చేయబడిన డిజైన్లు) సిల్వర్ జ్యువెలరీ ఉచితంగా అందుతుంది 25,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ కొనుగోలు చేస్తే 12,500 విలువైన (ఎంపిక చేయబడిన డిజైన్లు) సిల్వర్ జ్యువెలరీ ఉచితంగా అందుతుంది గోయజ్ త్వరలో కొత్త మార్కెట్లలో కూడా ప్రవేశించబోతుంది. గోయజ్ ను అనుభవించడానికి సిద్ధంగా ఉండండి, భారతదేశంలోని అతిపెద్ద సిల్వర్ జ్యువెలరీ బ్రాండ్‌ను అనుభవించండి.


# అల్వాల్‌లో సెంట్రింగ్ డబ్బాల దొంగతనాలు కాంట్రాక్టర్ల ఆవేదన



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలో సెంట్రింగ్ కాంట్రాక్టర్లను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న వరుస దొంగతనాలు నిర్మాణ రంగంలో కలకలం రేపుతున్నాయి. దీంతో కాంట్రాక్టర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ పోలీసుల నిర్లక్ష్యంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సెంట్రింగ్ కాంట్రాక్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.వై. కృష్ణ మాట్లాడుతూ గత రెండు నెలలుగా వరుసగా దొంగతనాలు జరుగుతున్నాయి. మా అసోసియేషన్ కాంట్రాక్టర్ల వద్ద నుండి ఇప్పటివరకు దాదాపు రూ.20 లక్షల విలువ చేసే సెంట్రింగ్ డబ్బాలు దొంగలించబడ్డాయి. ఇలా కొనసాగితే మాకు ఆత్మహత్య తప్ప మార్గం ఉండదని చెప్పక తప్పట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అల్వాల్ పరిధిలో దాదాపు ప్రతిరోజూ ఏదో ఒకచోట దొంగతనాలు జరుగుతున్నాయి. జిహెచ్ఎంసి చెత్త సేకరణ ఆటోలు వాడుకొని దొంగలు వస్తున్నారు. మహిళలు కూడా తోడుగా ఉండి చేతి సంచుల్లో సెంట్రింగ్ కోలం బాక్సులు నింపుకొని తీసుకెళు న్నారని ఆరోపించారు. ఇప్పటికే అల్వాల్, బొల్లారం, పేట్ బషీర్బాగ్ పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు ఇచ్చాం. సెప్టెంబర్ 4న అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో అధికారిక ఫిర్యాదు కూడా నమోదు చేశాం. సీసీ కెమెరా ఫుటేజీలు పోలీసులకు అందించాం. అయినా ఇప్పటి వరకు స్పష్టమైన చర్యలు కనిపించడం లేదు. దొంగలకు గతంలో క్రిమినల్ రికార్డు లేదనే కారణంతో పోలీసులు నిర్లక్ష్యం చేస్తున్నారని వాపోయారు. ఈ దొంగతనాల కారణంగా నిర్మాణ రంగంలో కాంట్రాక్టర్లు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అసోసియేషన్ పేర్కొంది. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని పోలీసులను డిమాండ్ చేసింది.

# మహిళా వ్యాపార వేత్తలకు వేదికగా జెసిఐ ఎక్స్‌పో






**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** మహిళా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనుకునే వారికి ఎంతో దోహదపడేలా జెసిఐ మరియు శ్రీ ఈవెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎక్స్‌పో ఉపయోగపడుతుందని వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత అన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ఈ ఎక్స్‌పోకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. వ్యాపారంలో రాణించాలనుకునే వారికి పూర్తి స్థాయి సహకారం అందిస్తూ, వ్యాపారం నిర్వహించేందుకు కావలసిన వేదికలను కల్పించడం జెసిఐ లక్ష్యమని తెలిపారు. ఈ ప్రదర్శనలో దేశవ్యాప్తంగా పలువురు వ్యాపారులు పాల్గొన్నట్లు ఆమె వెల్లడించారు.

# గణపతి నవగ్రహ శివలింగం ప్రతిష్టాపనకు నగదు అందజేత



**అక్షర విజేత, గణపురం:** గణపురం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో శనివారం ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా గణపురం మండల కేంద్రానికి చెందిన తాళ్లపల్లి సాయి వర్ధన్ గౌడ్, హర్షవర్ధన్ గౌడ్ వారి తాత కీర్తిశేషులుతాళ్లపల్లి లక్ష్మయ్య గౌడ్ జ్ఞాపకార్థం ఆలయానికి 10.116 రూపాయలను ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ కి అందజేయడం జరిగింది. తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ ఈ సంవత్సరం కార్తీకమాసంలో జరగనున్న గణపతి నవగ్రహ శివలింగం నంది ప్రతిష్టాపన మహోత్సవానికి భక్తులు ఎంతో ఉత్సాహంగా ఆలయానికి సహాయ సహకారాలు అందిస్తూ ఈ ప్రతిష్టాపన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని సీతారామచంద్రస్వామి వారి అనుగ్రహంతో ముందుకు సాగుతున్నామని దానిలో భాగంగా ఆలయంలో ప్రతిష్టాపన కొరకు కంకర ఇటుకను ఆలయంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్, బటిక స్వామి, మూల శ్రీనివాస్ గౌడ్ ,బూర రాజగోపాల్, మాదాసు అర్జున్ ,మాదాసు మొగిలి, దయ్య ల భద్రయ్య,పాండవుల భద్రయ్య, ఉయ్యాల బిక్షపతి తదితర భక్తులు పాల్గొన్నారు.

# నాగార్జున నగర్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

## పలు సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి..



**అక్షర విజేత, కాప్రా చర్లపల్లి :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపాలిటీ పరిధిలోని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి బొంతు శ్రీదేవి యాదవ్ నాగార్జున నగర్ కాలనీని సందర్శించారు. కాన్స్టెన్సీ డెవలప్మెంట్ నిధులలోంచి మంజూరైన నాగార్జున నగర్ కాలనీ అంతర్గత రోడ్డు పనులు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. 300 మీటర్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు సాంక్షన్ అయ్యి పనులు ప్రారంభానికి సిద్ధంగా ఉందని తెలిపారు.కమిటీ అభ్యర్థన మేరకు మెయిన్ రోడ్ లో ఏర్పాటు చేసిన మినీ డంపింగ్ యార్డును వేరే చోటుకు మార్చాలని జిహెచ్ఎంసి జవాన్ రాజన్ కి సూచించారు.నాగార్జున నగర్ కాలనీ బస్ స్టాప్ ఏర్పాటుకు సహకరిస్తానని తెలిపారు. కాలనీ అంతర్గత రోడ్లలో ఏర్పడ్డ పాట్ హోల్స్ లా ప్యాచ్ వర్క్ చేయించాలని ఏఈ అభిషేక్ కు సూచించారు.కాలనీలోని ఆరు ప్రధాన రోడ్ల ఎంట్రన్స్ లలో స్ట్రీట్ లైట్లు అమర్చాలని జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ విభాగం అధికారులకు సూచించారు.అదేవిధంగా కాలనీలోని పార్కు డెవలప్మెంట్ విషయమై చట్టపరమైన సాధ్యాసాధ్యాలను అధికారుల నుంచి సమాచారం సేకరించి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు.

# వార్డ్ 1లో రూ.15.50 లక్షల అభివృద్ధి పనులు ప్రారంభం



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలోని వార్డ్-1లో రూ.15.50 లక్షల నిధులతో అభివృద్ధి పనులను కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ ప్రారంభించారు. ఇందులో భాగంగా ఉమ నగర్‌లో రూ.5 లక్షలతో ఓపెన్ నాలపై స్లాబ్ నిర్మాణం, కడక్‌పూర్‌లో రూ.10.50 లక్షలతో రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా బానుక నర్మద మాట్లాడుతూ వార్డ్%-%1లో అభివృద్ధి పనులు చేపట్టడం ఆనందంగా ఉందని, రాబోయే రోజుల్లో స్థానిక పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సహకారంతో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, బీజేపీ వార్డ్ అధ్యక్షులు జైపాల్ రాకేష్, రాష్ట్ర బీజేపీ నాయకులు రాయిల్లా కుమార్, ఉమ నగర్ కాలనీ ప్రెసిడెంట్ మొహమ్మద్ బద్రుద్దీన్తో పాటు కాలనీ వాసులు అంజన్ కుమార్ యాదవ్, ఓమ్ ప్రకాష్ యాదవ్, రమణ, దత్త్రేయ, నజీర్ హుస్సేన్, అనిత, దమయంతి, శాంతి ముదిరాజ్, ఏకాంబరం, బద్రు, దిలావర్, చోటు, షాకిబ్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నడిరోడ్డుపై శ్రీకాంత్ అనే రియాల్టర్ దారుణ హత్య

సొంత బాడీగార్డ్ ఘాతకం..





**అక్షర విజేత, కాప్రా చర్లపల్లి :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపాలిటీ పరిధిలోని ఎస్ బి కాలనీలో శుక్రవారం రాత్రి జరిగిన సంఘటన సంచలనం కలిగించింది స్థిరాస్తి వ్యాపారిని సొంత అంగరక్షకుడే తన మిత్రునితో ని కలిసి హత్య చేశాడు. పోలీసులు స్థానికుల వివరాల ప్రకారం హెచ్.బి కాలనీలోని మంగాపురం కాలనీకి చెందిన శ్రీకాంత్ రెడ్డి (41) స్థిరాస్తి వ్యాపారి ఇంటి పక్కనే 4 ఎస్ పేరుతో కార్యాలయం నిర్వహిస్తున్నారు. కొన్ని నెలల కిందట లాల పేట్ కు చెందిన ధనరాజ్ అనే వ్యక్తిని అంగరక్షకుడి( బాడీగార్డ్ )గా నియమించుకున్నారు. ధనరాజు ప్రవర్తన నచ్చకపోవడంతో కొద్ది రోజుల కింద విధుల్లోంచి తొలగించారు. కోపం పెంచుకున్న అతడు పది రోజుల కింద మద్యం తాగి శ్రీకాంత్ రెడ్డి కార్యాలయానికి వచ్చి గొడవపడి చంపుతానంటూ బెదిరించాడు. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు మిత్రుడైన డేనియల్ జోసఫ్ ను వెంటపెట్టుకొని ధనరాజ్ శ్రీకాంత్ రెడ్డి కార్యాలయానికి వెళ్ళాడు విధుల్లో చేర్చుకోవాలని కోరగా సోమవారం నుంచి రావాలని చెప్పి కొంత డబ్బు ఇచ్చి పంపించాడు. మద్యం తాగిన వారు 5:40 గంటలకి శ్రీకాంత్ రెడ్డి బయటికి రాగానే కత్తితో విచక్షణ రహితంగా దాడి చేశారు. చెవులు గొంతు పొట్ట భాగంలో పలుమార్లు పొడవడంతో తీవ్ర రక్త స్రావమై అక్కడికక్కడే మరణించారు. ధనరాజు పారిపోగా జోసఫ్ ను స్థానికులు కట్టేసి పోలీసులకు అప్పగించారు. మృతుడికి భార్య ఆరేళ్ల బాలుడు మూడేళ్ల కూతురు ఉన్నారు. శ్రీకాంత్ రెడ్డిని కత్తితో పొడుస్తుండగా పలువురు సెల్ఫోన్తో వీడియోలు తీస్తూ ఉండిపోయారు. నిందితులు ఇద్దరిపై గతంలో పలు కేసులు ఉన్నట్టు తెలిసింది. హత్యకు ఆర్థికపరమైన కారణాలు ఏమైనా ఉన్నాయా? విధుల్లోంచి తొలగించాడు అన్న కోపమా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# బ్రాహ్మణ సేవా కార్యవర్గ సమావేశం, సంఘ పరిచయం



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులకు, కార్యవర్గ సభ్యులకు నేడు అనగా 14 సెప్టెంబర్ 25 న ఆదివారము సాయంత్రము 3 గంటలకు ఇబ్రహీంపట్నం రిజిస్ట్రేషన్ ఆఫీస్ రోడ్ లో గల ఎస్బిఐ బ్యాంక్ దగ్గర ఉన్న చెన్నకేశ్వర స్వామి దేవాలయంలో కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరుగుతుంది. ఈ ప్రాంతంలోని సభ్యులకు సంఘ పరిచయ కార్యక్రమం కావున ఈ ప్రాంతంలో ఉన్న బ్రాహ్మణ బంధువులందరూ కూడా కార్యక్రమానికి హాజరై సంఘం సంఘటితమయ్యే విధంగా నవంబర్ 2వ తేదిన ఏర్పాటు చేయబోయే కార్తీక సమారాధన గురించి స్థల నిర్ధారణ, ఇతర విషయాలపై చర్చించడం జరుగుతుంది. కావున కార్యవర్గ సభ్యులతో పాటు ఇబ్రహీంపట్నం పరిసర మండలాలలో గల బ్రాహ్మణ బంధువులు కూడా ఈ సమావేశంలో పాల్గొని కార్యవర్గానికి, సభ్యులకు పరిచయ కార్యక్రమాన్ని కూడా నిర్వహించుకోవాలని నిర్ణయించడం జరిగినది. కావున అధిక సంఖ్యలో సమావేశానికి హాజరై విజయవంతం చేయవలసిందిగా నియోజకవర్గ బ్రాహ్మణ సేవా సంఘం ఉపాధ్యక్షులు మడుపు వసంతరావు, ఇబ్రహీంపట్నం బ్రాహ్మణ సేవా సంఘం నియోజకవర్గ గౌరవాధ్యక్షులు మడుపు వేణుగోపాలరావు లు విజ్ఞప్తి చేశారు.

# చెట్లు నరికి తరలిస్తున్న వాహనమును పట్టుకున్న మున్సిపల్ అధికారులు

అనుమతులు లేకుండా చెట్లు నరికితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.






**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని స్మశాన వాటికలో అక్రమంగా చెట్లను నరికి తరలిస్తున్న తరుణంలో మున్సిపల్ అధికారులు కలపను తరలిస్తున్న బొలెరో వాహనాన్ని శనివారం పట్టుకున్నారు. అనుమతి లేకుండా చెట్లను నరికి వేస్తే చట్టపరగా కఠినమైన చర్యలు తీసుకుంటామని తుర్కయంజాల్ మున్సిపాలిటీ శానిటేషన్ ఇన్స్పెక్టర్ వనిత హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ జరిగిన తమ దృష్టికి తీసుకురావాలని ఆమె సూచించారు.

# కబడ్డీ క్రీడాకారులకు చేయూతగా ఆర్ కె సేవా ఫౌండేషన్



**అక్షరవిజేత.దేవరకొండ :** దేవరకొండలో ఎస్ జి ఎఫ్ స్కూల్ గేమ్స్ కబడ్డీ జాతీయ స్థాయి పోటీలకు సెలెక్ట్ అయిన కబడ్డీ క్రీడాకారులకు క్యాంపు నిర్వహించడం జరిగింది. వివిధ పాఠశాల నుండి జాతీయ స్థాయి లో ఎంపికైన క్రీడాకారులకు ఈ నెల 20,21,22 న జరిగే కబడ్డీ పోటీలకు కోచ్ చరణ్ వెంకటేష్ క్రీడాకారులకు క్యాంపు నిర్వహించడం జరిగింది.ఈ క్యాంపుకు ఆర్ కె సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారికీ కావలసిన చేయూత అందచేయడానికి ఆర్ కే సేవా ఫౌండేషన్ అధ్యక్షులు పున్న రామకృష్ణ సంతోషం వ్యక్త పరిచారు. . ఈ సందర్భంగా ఆర్ కె సేవా ఫౌండేషన్ వారికీ పండ్లు వాటర్ ఇచ్చి వారిని ఎంతగానో ఉత్సాహం పరిచారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఐ నర్సింహా మాట్లాడుతూ ఆర్ కే సేవా ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమలకు ధన్యవాదములు తెలిపి యువత ఫోన్ లకు అలవాటు పడి క్రీడాలలో రాణించలేక పోతున్నారు, ఇలాంటి కబడ్డీ కోచ్, కరాటే కోచ్ శ్రీను దొరకడం మీరు చేసుకున్న అదృష్టం అని తెలిపారు, తధానంతరం ప్రధాన కార్యదర్శి పొట్ట విజయ్ కుమార్ మాట్లాడుతూ క్రీడాలపట్ల వారికీ ఉన్న శ్రద్ధను చూసి వారు జాతీయ స్థాయి లో సెలెక్ట్ అయ్యి దేవరకొండకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. అనంతరం కోచ్ చరణ్ ఆర్కే ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉప అధ్యక్షులు అన్వర్, కరాటే మాస్టర్ శ్రీను, గుండాల వెంకట్ యాదవ్, డ్యాన్స్ మూవీ ఆర్టిస్ట్ ఆకాష్,డ్యాన్స్ మాస్టర్ జగన్, శివ, అంజి,లచ్చి నాయక్ కబడ్డీ క్రీడాకారులు,కరాటే విద్యార్థులు, తది తరులు పాల్గొన్నారు

# భవిష్యత్తు కమ్యూనిస్టులదే.. పోతినేని సుదర్శన్

చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి

ఏచూరి ఆశయాలను నెరవేరుస్తాం సిపిఎం

పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని

సుదర్శన్ పిలుపు





**అక్షర విజేత ఎర్రుపాలెం:** కేంద్రంలో అధికారంలో కొనసాగుతున్న బిజెపి ప్రభుత్వ విధానాల వలన ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని భూస్వామ్య రాచరిక వ్యవస్థలను తిరిగి మరల రావాలని బిజెపి కోరుకుంటుదని,౼ ఎట్టుబడిదారీ వ్యవస్థ ఈ సమాజంలో శాంతిని కోరుకోదని తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను బిజెపి వక్రీకరిస్తూ ముస్లిం హిందూ పోరాటంగా చిత్రీకరిస్తుందని రాబోయే భవిష్యత్తు కమ్యూనిస్టులుదే అని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ధీమ వ్యక్తం చేశారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు, సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి,సామినేని రామారావు 17 వ వర్ధంతి సందర్భంగా ఎర్రుపాలెం మండల పరిధిలోని భీమవరం గ్రామంలో శనివారం సభను ఏర్పాటు చేశారు. తొలుత వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం సిపిఎం పార్టీ పతాకాన్ని మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ ఆవిష్కరించారు. సీతారాం ఏచూరి, సామి నేని రామారావు, చాకలి ఐలమ్మ చిత్రపటాలకు పోతినేని సుదర్శన్, పొన్నం వెంకటేశ్వరరావు,దివ్వెల వీరయ్య పూలమాలలు వేసి ఘన మైన నివాళులర్పించారు.గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు అధ్యక్షతన సభ నిర్వహించారు.అనంతరం పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ భారత రాజకీయాలలో పెను మార్పులు చోటు చేసుకుంటున్న తరుణంలో అభ్యుదయ లౌకిక ప్రజాస్వామ్య శక్తుల పాత్రను ముందుకు నడిపించేందుకు ఏచూరు లేని లోటు కొట్ట వచ్చినట్లుగా కనిపిస్తుందని విచార వ్యక్తం చేశారు.భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడటమే సీతారాంకు మనమిచ్చే ఘనమైన నివాళులని స్పష్టం చేశారు. భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మని, రాచరిక వ్యవస్థ భూస్వామ్య దోపిడీపై ఎదురాడి పోరాడిన చరిత్ర తెలంగాణ సాయుధ పోరాటమని ఈ పోరాటంలో హిందువులే కాకుండా ముస్లింలు కూడా పాల్గొన్నారని వెల్లడించారు.చారిత్రిక పోరాటాన్ని వక్రీకరిస్తూ బిజెపి సభలు నిర్వహిస్తుందని అసహనం వ్యక్తం చేశారు. ఈ పోరాటంలో ఏ ఒక్క బీజేపీ కార్యకర్త ప్రమేయం లేదని బిజెపి చేస్తున్న విష ప్రచారాన్ని త్రిప్పి కొట్టేందుకు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.సామినేని రామారావు భీమవరం గ్రామంలో పార్టీ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేశారని తాను నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న మహా వ్యక్తి అని కొనియాడారు.ఏచూరి భావజాలాన్ని ఆయన ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాలని,యువతరం పెద్ద ఎత్తున తరలిరావాలని, పార్టీ అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు నల్లబోతు హనుమంతరావు,గామాసు జోగయ్య,నాగులవంచ వెంకటరామయ్య,షేక్ లాలా,మేడగాని తిరుపతిరావు,సగ్గుర్తి సంజీవరావు,కన్నెబోయిన శ్రీను,గోధుమ వెంకటేశ్వర్లు, మందడపు ప్రభాకర్,కూడెల్లి నాగేశ్వరరావు,తాళ్లూరి వెంకటనారాయణ,దివ్వెల వీరా ఆంజనేయులు, అనుమోలు అనిల్, సామినేని సంతోష్,జానీ తదితరులు పాల్గొన్నారు.

# బోయిన్పల్లిలో మత్తు పదార్థాల కలకలం







స్కూల్ ప్రాంగణంలో ఈగిల్ టీం దాడులు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా బోయిన్పల్లిలో మత్తు పదార్థాల కలకలం రేపాయి. స్థానిక పాఠశాల ప్రాంగణంలోనే మత్తు పదార్థాల నిర్వహణ జరుగుతోందన్న సమాచారంతో ఈగిల్ టీం అధికారులు దాడులు చేశారు. ఈ దాడుల్లో సుమారు నాలుగు కిలోల ఆల్ప్రా జోరం తో పాటు విలువైన ముడి సరుకును స్వాధీనం చేసుకున్నారు. స్కూల్ యాజమాన్యమే మత్తు పదార్థాల వ్యాపారంలో ప్రమేయం ఉన్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని అధికారులు తెలిపారు. అర్ధరాత్రి నుంచే నిఘా పెట్టిన వారు పక్కా ఆధారాలతో దాడులు జరిపారు. స్కూల్ ప్రాంగణం నుంచే మత్తు పదార్థాల సరఫరా జరుగుతోందని అనుమానం వ్యక్తం అవుతోంది. ఈ వ్యవహారంలో ఇప్పటికే నలుగురిని అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు. మత్తు పదార్థాల సరఫరా వెనక మరెవరి హస్తం ఉందా అన్న అంశంపై కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అంతేకాకుండా స్కూల్ పిల్లలకు మత్తు పదార్థాలు అందజేస్తూ వారి జీవితాలతో ఆడుకుంటున్నారని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన స్థానికులలో తీవ్ర కలకలం రేపింది. పూర్తి వివరాలు విచారణ అనంతరం వెలుగులోకి రానున్నాయి.

# డేర్ కళాశాలలో ఏ ఐ., రోబోటిక్స్, ఇంటెలిజంట్ ప్రాసెస్ ఆటోమేషన్ పై సెమినార్





**అక్షర విజేత ఖమ్మం:-** దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాలలో “ఏఐ, రోబోటిక్స్ మరియు ఇంటెలిజెంట్ ప్రాసెస్ ఆటోమేషన్” అంశంపై ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ ఏఐ నిపుణుడు బి. సతీష్ కుమార్ ముఖ్య వక్తగా హాజరై విద్యార్థులకు ప్రసంగించారు. తాజా సాంకేతిక పరిణామాలు, కృత్రిమ మేధస్సు (ఏఐ) ప్రాధాన్యత, రాబోయే కాలంలో రోబోటిక్స్ మరియు ఆటోమేషన్ రంగాలు తీసుకురాబోయే అవకాశాలపై ఆయన విద్యార్థులకు విపులంగా వివరణ ఇచ్చారు. పరిశ్రమల్లో, విద్యారంగంలో, ఆరోగ్యరంగంలో, వ్యాపారాల్లో ఏఐ ఎలా ప్రభావం చూపుతోందో వివరించి, విద్యార్థులు ఈ రంగంలో ప్రావీణ్యం సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ “మా కళాశాలలో విద్యార్థులకు నిత్యం కొత్త విషయాలపై అవగాహన కలిగించేలా వివిధ కార్యక్రమాలు నిర్వహించటం మా ప్రధాన లక్ష్యం. భవిష్యత్ సాంకేతికతలలో విజయం సాధించడానికి ఇలాంటి సెమినార్లు ఎంతో దోహదపడతాయి” అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చైతన్య , విభాగాధిపతులు ఏవో చిరంజీవి, ప్రియాంక, మానస, రాజ్, నవీన్, పుల్లయతో పాటు ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవుడు వరమిచ్చిన పూజారి కనికరించనట్లు లింగంపల్లిలో జరగని మొక్కల పంపిణీ

ఈ సంవత్సరం ఒక్క మొక్క కూడా పంపిణీ చేయలేదన్న గ్రామస్తులు.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** మంచాల మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు దాదాపు రెండు నెలల క్రితమే ప్రజలకు మొక్కల పంపిణీ చేయాలని మండల స్థాయి అధికారులు ఆదేశాలు జారీ చేసినా “దేవుడు వరమిచ్చిన పూజారి కనికరించినట్లుగా” మంచాల మండలం లింగంపల్లి గ్రామంలో ఇప్పటి వరకు మొక్కల పంపిణీ జరగలేదని గ్రామస్తులు తెలిపారు. ఉన్నతాధికారులు చెట్లు పంపిణీ చేయాలని ఆదేశాలు జారీ చేయగా గ్రామస్థాయి సిబ్బంది ఏమాత్రం పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ సంవత్సరంలో ఒక్క మొక్క కూడా పంపిణీ జరగలేదని గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో కనీసం దోమల నివారణ చర్యలు కూడా గత రెండు సంవత్సరాలుగా చేయలేదని, దోమలతో చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులు విష జ్వరాలతో ఇబ్బంది పడుతున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా, వేల కోట్ల రూపాయలతో మొక్కల పంపిణీ చేపట్టగా “కొంతమంది అధికారుల అలసత్వంతో పథకం లక్ష్యాలు నీరుగారి పోతున్నాయని” పర్యావరణ ప్రేమికులు ఆందోళన చెందుతున్నారు. వర్షాకాలం ముగిస్తున్న ఇప్పటివరకు మొక్కలు పంచలేదని ఇప్పటికైనా ఉన్నతాధికారులు గ్రామస్థాయి సిబ్బంది పనితీరును పరిశీలించాలని కోరుతున్నారు.

# ఓల్డ్ బోయినిపల్లి 119వ డివిజన్‌లో సమస్యల పరిష్కారానికి బీజేపీ నేతల సందర్శనం





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఓల్డ్ బోయినిపల్లి 119వ డివిజన్ సాయి సాగర్ ఎంక్లేవ్ కాలనీలో వర్షపు నీరు, డ్రైనేజీ నీరు వలన తలెత్తిన సమస్యలను పరిష్కరించేందుకు కాలనీ ప్రెసిడెంట్ భార్గవ్, మనీష్ తో కలిసి స్థానిక బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఏనుగుల తిరుపతి యాదవ్ సమస్యలపై సమీక్ష చేపట్టారు. పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ఆదేశాల మేరకు ఆ ప్రాంతాన్ని సందర్శించిన వారు అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారంపై చర్యలు తీసుకోవాలని సూచించారు. వీధిదీపాల లోపాలు, చెత్త డంపింగ్, దోమల సమస్య, మురుగు నీరు రోడ్లపై పారిపోవడం వంటి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ప్రజల సౌకర్యార్థం త్వరితగతిన చర్యలు తీసుకుంటామని, కాలనీలోని సమస్యలు శాశ్వత పరిష్కారం పొందేలా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానికులు సమస్యలను వివరించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో బిజిపి టిక్కెట్ కోసం నేతలు క్యూ కడుతున్నా

గెలుపు గుర్రాలకే టిక్కట్

ఎంపి ధర్మపురి అర్వింద్





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు బిజెపి టిక్కట్ కావాలని అనేక పార్టీల నుంచి నాయకులు పట్టుబడుతున్నారని, అయినా గెలుపు గుర్రాలకే టిక్కట్ వరిస్తుందని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ అన్నారు. శనివారం బిజెపి జిల్లా కార్యాలయంలో భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి అధ్యక్షతన సేవా పక్షం జిల్లా కార్యశాల నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపి అర్వింద్ ధర్మపురి మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థలన్నీ బిజెపి కైవసం చేసుకుంటాయని ధీమా వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పార్టీకి గెలిచే అవకాశాలు లేవి స్వయగా సొంత కేడర్ గగ్గోలు పెడుతున్నారని అన్నారు. ఎలాగైనా బిజెపిలో టికెట్ ఇవ్వండంటూ ఇప్పటికే ప్రయత్నాలు ప్రారంభమయ్యాయని అన్నారు. ఈ నేపథ్యంలో నిజామాబాద్ అన్ని స్థాయిలలో బిజెపి పైచేయి సాధిస్తుందనడంలో ఏలాంటి సందేహంలేదని కార్యకర్తలు, నాయకులు ఉత్సాహంగా ఎన్నికల్లో పాల్గొనాలని సూచించారు. ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత న్యాయం జరుగుతుందని ఎంపి హామీ ఇచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం ఎంతో అభివృద్ధి సాధిస్తోందని అన్నారు. స్వచ్ఛ భారత్, డిజిటల్ ఇండియా, మహిళా సాధికారత, యవతకు ఉపాధి అవకాశాలు ప్రతిరంగంలో బిజెపి ప్రభుత్వమే క్రుషి చేస్తుందన్నారు. తెలంగాణాలో బిజెపి జెండా ఎగరడం ఖాయమనే ధీమా వ్యక్తంచేశారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీ బలమంటూ, సేవా భావంతో ప్రతి ఒకరి ఇంటికి బిజెపి సిద్ధాంతాలను తీసుకెళ్లాలని, సేవాపక్సంలో భాగంగా ప్రతి బూత్ స్థాయిలో కార్యక్రమాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పసుపు బోర్డు ఛైర్మన్ పల్లె గంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు మోహన్ రెడ్డి, మేడపాటి ప్రకాష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ల లక్ష్మీనారాయణ, న్యాలం రాజు, ఉపాధ్యక్షుడు రాంచందర్, పాలేపు రాజు, నర్సారెడ్డి, జిల్లా నగర, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# మాకు న్యాయం చేయండి మహాప్రభో




**వైద్యం పేరుతో డబ్బులు వసూలు చేసుకొని శవాన్ని చేతిలో పెట్టారు**

**మా ప్రమేయం లేకుండానే అంబులెన్సులో తరలించి మాపై నిందలా**

**సమగ్ర విచారణ జరపాలని పోలీసులకు ఫిర్యాదు చేశాం**

**మీడియా సమావేశంలో బాధితులు జర్పుల రమేష్.**

**అక్షర విజేత ఖమ్మం:-** వైద్యం పేరుతో డబ్బులు వసూలు చేసుకుని తమ చేతిలో కొడుకు శవాన్ని చేతిలో పెట్టారని, మా ప్రమేయం లేకుండా అంబులెన్స్‌లో తరలించి ఆ పై మాపై నిందలేస్తున్నారని, దీనిపై సమగ్ర విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని బాధితులు మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అనేపురం, వెంకట్ తండా గ్రామానికి చెందిన జర్పుల రమేష్ కుటుంబీకులు కోరారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం జరిగిన మీడియా సమావేశంలో రమేష్ మాట్లాడుతూ తన కొడుకు అరవింద్‌కు జ్వరం వస్తుండడంతో ఖమ్మం సాయిరామ్ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్‌లో చేర్పించామన్నారు. ఆరు రోజుల ట్రీట్మెంట్ అనంతరం వెంటిలేటర్ పై బాబు ఉన్నారని చెప్పేసి మాకు తెలియకుండానే వారి హాస్పిటల్ అంబులెన్స్‌లో నన్ను బెదిరించి అదే హాస్పిటల్ లోకి పంపించారని, ఎక్కడకని అడిగినా ఏమీ చెప్పకుండా తమ గ్రామానికి వెళ్లే రోడ్డుకి తీసుకెళ్లారని, మార్గం మధ్యలో వారికి సంబంధించిన ఇద్దరు డాక్టర్లు వచ్చి బాబుకి ఉన్న వెంటిలేటర్‌ను తీసి మీ బాబు ఎప్పుడో చనిపోయారు, అక్కడే చెప్తే మీరు గొడవ చేస్తారని మమ్మల్ని పంపించారని చెప్పడంతో కన్నీరుమున్నీరయ్యామని తెలిపారు. తమ బాబుకి గతంలో ఉన్న అనారోగ్యా సమస్యలను చెప్పామని, ఏం కాదు మా వంతు ప్రయత్నం తాము చేస్తామని హాస్పిటల్లో చేర్చుకున్నారని అన్నారు. సీరియస్ గా ఉందని ఐసీయూలో ఉంచి మమ్మలెవ్వరినీ బాబు దగ్గరికి వెళ్లనీయకుండా చేశారని వాపోయారు. ఆరు రోజుల వరకు బాబుకు ట్రీట్‌మెంట్ నడుస్తోందని, లక్ష రుపాయలు కడితే 48 గంటల్లో రికవరీ అవుతారని, ఎలాంటి ఇబ్బంది లేదు అని చెప్పేసి రెండు రోజుల తర్వాత మీ బాబు కోమాల్లోకి వెళ్లారని, అతనికి సిటీ బ్రెయిన్ స్కాన్ తియ్యాలని చెప్పారన్నారు. సిటీ బ్రెయిన్ స్కాన్ చేయించి తర్వాత దయాలసిస్ చేయాలని చెప్పారని, నిమ్స్‌లో లివర్లు పాడయ్యాయని చెబితే దయాలసిస్ చేయాల్సిన అవసరం ఏమి వచ్చిందని ప్రశ్నించినట్లు తెలిపారు. దయాలసిస్ చేసిన తర్వాత బాబు వెంటిలేటర్ మీద ఉన్నాడని మీరు పూర్తి ఫీజు కట్టాలని లక్షల్లో డబ్బులు వసూలు చేసి మాకు తెలియకుండానే వారి అంబులెన్స్ లో మా గ్రామానికి వెళ్లే మార్గంలోకి తీసుకెళ్లారన్నారు. మార్గం మధ్యలో తాము సాయిరామ్ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ సిబ్బంది అని, మీ బాబుకు ఉన్న వెంటిలేటర్ తీసేయమని చెప్పి మమ్మల్ని పంపించారని, మీ బాబు చనిపోయారని చెప్పారన్నారు. మా ప్రమేయం లేకుండా వారి అంబులెన్స్ లోనే బయటికి పంపించాల్సిన అవసరం ఏమి వచ్చిందన్నారు. పేషెంట్ కండిషన్ ఏమైనా ఉంటే అదే నాకు వివరించి ప్రత్యామ్నాయం చూయించాలి కానీ నా ప్రమేయం లేకుండానే వారి అంబులెన్స్ లోనే తీసుకెళ్లడంతోనే మాకు అనుమానాలు కలిగాయని అన్నారు. ఈ విషయమై ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తమకు తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరవింద్ తల్లి ఆదిలక్ష్మి, చందులాల్ కోటేష్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్.రవి, కిషన్ నాయక్, సిరి, రవి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఓల్డ్ బోయినిపల్లి భవానినగర్‌లో విశ్వకర్మల సమావేశంలో పాల్గొన్న బీజేపీ నాయకుడు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఓల్డ్ బోయినిపల్లి 119వ డివిజన్ భవానినగర్‌లోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వకర్మల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రమేష్ చారి, రామలింగాచారి, సాయి చారి, హరిబాబు, ఉమాపతి, రవిశంకర్, ప్రవీణ్ చారితో పాటు కాలనీ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 17న జరగనున్న విశ్వకర్మ జయంతి వేడుకల్లో తప్పక పాల్గొంటానని హామీ ఇవ్వడంతో పాటు, వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన విశ్వకర్మ సమాజ పెద్దలు ఐక్యతతో కలిసి జయంతి వేడుకలను విజయవంతం చేయాలని నిర్ణయించారు.

## లోక్ అదాలత్ లో 1112 సివిల్ క్రిమినల్ కేసులు పరిష్కారం




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం కోర్టులో శనివారం జాతీయ మేఘ లోక్ భారత్ నిర్వహించారు. ఈ లోక్ అదాలత్ ను పురస్కరించుకొని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శంకర్ శ్రీదేవి మాట్లాడుతూ... క్షణిక ఆవేశానికి లోనై తగాదాలు చేసి కోర్టుకు వచ్చి సమయం వృధా చేసుకోవద్దని, ఆర్థికంగా ఇబ్బంది పడవద్దని, అదేవిధంగా ఆరోగ్యం పాడు చేసుకోవద్దని తెలియజేశారు. అదేవిధంగా ఈ జాతీయ మేఘలోక్ అదాలత్ పురస్కరించుకొని చిన్నచిన్న తగాదాలు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకొని ఇరువురు పార్టీలు కూర్చొని మాట్లాడుకొని సమస్యలను పరిష్కరించుకోవాలి అని తెలియజేయడం జరిగింది. ఈ మేఘ లోక్ అదాలత్ లో మొత్తం 1112 సివిల్ క్రిమినల్ కేసులు పరిష్కరించబడినవని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి రిట లాల్చంద్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ యశ్వంత్ సింగ్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి హిమబిందు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ముద్దం వెంకటేష్, లీగల్ హెడ్ కౌన్సిల్స్ కె.అరుణ్ కుమార్, టి.మహేష్, ఇబ్రహీంపట్నం ఏసిపి రాజు, యాచారం సీఐ నందీశ్వర్, ఇబ్రహీంపట్నం సిఐ మహేందర్ రెడ్డి, ఆదిభట్ల రవికుమార్, మంచాల సిఐ మధు, ఫార్మసిటీ సిఐ సత్యనారాయణ, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బంగారు సాయిలుకు అంతర్జాతీయ అంబేద్కర్ అవార్డు

**ఘనంగా సత్కరించిన దళిత సంఘం రాష్ట్ర అధ్యక్షులు, దళిత నేతలు**




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** దళితుల హక్కుల కోసం అహర్నిశలు పోరాడిన బంగారు సాయిలుకు అరుదైన గౌరవం దక్కిందని దళిత సంఘం నేతలు, వక్తలు కొనియాడారు. దళిత నేత బంగారు సాయిలు కు అంతర్జాతీయ అంబేద్కర్ అవార్డు దక్కిన సందర్భంగా శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఆయనను శాలువలు, పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమానికి జిల్లాలోని వివిధ దళిత సంఘాలతో పాటు, ఆయన అభిమానులు, అనుచరులు భారీగా తరలివచ్చారు. బంగారు సాయిలు దంపతులను శాలువాలు, పూలమాలతో సత్కరించి వారి సేవలను కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమానికి దళిత సంఘం రాష్ట్ర అధ్యక్షులు జేబీ రాజు ముఖ్య అతిథిగా, విశిష్ట అతిథులుగా మాజీ ఐపీఎస్ అధికారి జాన్ వెస్లీ, మాజీ హైకోర్టు న్యాయమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలను బంగారు సాయిలు చిన్ననాటి నుండే అమలు చేసేందుకు పోరాటాలు చేశాడని అన్నారు. దళితులతో పాటు ఏ వర్గానికి అన్యాయం జరిగిన ముందుండి పోరాడాడని, బంగారు సాయిలు చేసిన పోరాటపటిమతో కొందరు శత్రువులు ఆయనను చంపేందుకు కుట్రలు పన్నిన తన పోరాటపటిమను మాత్రం విడువ లేదన్నారు. తన ధైర్య సాహసాలతో ఎక్కడ అన్యాయం జరిగిన ముందుండి పోరాడిన వ్యక్తి సాయిలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు కేశ్ పల్లి రవి, మధు, సుదర్శన్, కోనేరు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యతో పాటు విభిన్న వృత్తుల్లో రాణించాలి

**ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి**



**అక్షర విజేత గజ్వేల్:** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రగతి జూనియర్ కళాశాల యం. పి.హచ్.డబ్ల్యు ప్రథమ సంవత్సరా విద్యార్థినులకు క్యాపింగ్ వేడుకలు కార్యక్రమాన్ని స్థానిక కోలా అభిరామ్ గార్డెన్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.నర్సింగ్ వృత్తి విద్యా కోర్సు అభ్యసిస్తున్న విద్యార్థినులను అభినందించారు. మీరు ఎంచుకున్న నర్సింగ్ వృత్తి చాలా పవిత్రమైనదని,భాధ్యతతో కూడుకొన్నదని మీరు భవిష్యత్తులో ఈ వృత్తిలో బాగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ అంబాదాస్ మాట్లాడుతూ ఈ రోజు నుండి నర్సింగ్ వృత్తిలో ప్రవేశిస్తున్న విద్యార్థినులను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ మట్టయ్య చౌదరి మాట్లాడుతూ విద్యార్థినులు కష్టపడి చదువుకొని,భవిష్యత్తులో నర్సింగ్ వృత్తి లో బాగా రాణించి ప్రజలకు సేవ చేయాలని కోరారు. స్పెషల్ గెస్ట్ గా నర్సింగ్ ఆఫీసర్ వరలక్మి హాజరై విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగిస్తూ భవిష్యత్తులో మీరు నర్సింగ్ ఆఫీసర్లుగా ప్రభుత్వ ఉద్యోగంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల నర్సింగ్ ఉపన్యాసకులు సంధ్య,నిరీక్షణ మరియు మిగతా ఉపన్యాసకులు భాస్కర్.రెడ్డి ,బిక్షపతి,అనిల్,కృష్ణ,కనకరాజు,సాయినాథ్,భానుచందర్,సంతోషికుమారి,అస్మా ఖానమ్, భాస్కర్,రవి పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుకలు



**అక్షరవిజేత.దేవరకొండ :** జాతీయ బీ సి సంక్షేమ సంఘం దేవరకొండ నియోజకవర్గం ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు టైగర్ ఆర్. కృష్ణయ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేస్తు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు సామాజికవేత్త , జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా బీసీల కోసం ఎన్నో పోరాటాలు , నిరుపేద విద్యార్థులకు సంక్షేమ హాస్టల్ ఏర్పాటు,విద్యార్థులకు హాస్టల్లో సీట్లు, బిసి సంక్షేమం కోసం ఎన్నో విధాలుగా ఉద్యమాలు చేస్తూ ప్రజలకు చేరువై నిస్వార్థంతో బీసీలకు ఆత్మగౌరవం కల్పించిన నాయకుడు, ఉద్యమ నేత అలుపెరగని పోరాటం చేస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాటం చేస్తున్నటువంటి గొప్ప వ్యక్తి అని కొనియాడారు ఫోన్ ద్వారా వారిని సంప్రదించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమం లో వరికుప్పల ఆర్మీ శ్రీను, పున్న వెంకటేష్ నేత , రెడ్డి కోటేశ్వరరావు, రెడ్డి యాదయ్య, గడ్డం బిక్షమయ్య , దుడ్డు దశరథ , లావుడియా బాషా చౌహాన్ , వెంకట్ నారాయణ, జక్కుల అంజి , బీమగోని శివ గౌడ్, బొమ్ము శ్రీనివాస్ యాదవ్, కానుగుల మోహన్, సుధాకర్ చారి తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా మహాసభలకు సబితా ఇంద్రారెడ్డిని ఆహ్వానించిన టిడబ్ల్యూజెఎఫ్ యూనియన్ నాయకులు**





**అక్షర విజేత మహేశ్వరం :** జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని మహేశ్వరం ఎమ్మెల్యే మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఈనెల 26న రంగారెడ్డి జిల్లా టి డబ్ల్యూ జె ఎఫ్ యూనియన్ జిల్లా మహాసభలు కందుకూరు మండల కేంద్రంలో శుభం కన్వెన్షన్ హాల్లో జరుగుతున్న కార్యక్రమానికి రావలసిందిగా మాజీమంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ని మహేశ్వరం, రాజేంద్రనగర్ నియోజకవర్గం టిడబ్ల్యూజెఎఫ్ యూనియన్ నాయకులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి స్పందిస్తూ కచ్చితంగా హాజరవుతానని తెలిపారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. జర్నలిస్టులు ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియజేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తూ ఉంటారని అన్నారు. జర్నలిస్టులు నిరంతరం సంక్షేమ కోసం ప్రజా సమస్యల కోసం పోరాటం చేస్తూ ఉంటారని వారి సంక్షేమానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు యూనియన్ నాయకులు శ్రీరాములు, దేవేందర్,మహేశ్వరం టీ డబ్ల్యూ జె ఎఫ్ అధ్యక్షులు తడక నర్సింహా, కార్యదర్శి సురేందర్, శ్రీనివాస్, రాజేంద్రనగర్ అధ్యక్షుడు గోపాల్, కార్యదర్శి బుచ్చన్న యూనియన్ జర్నలిస్టులు చంద్రశేఖర్, భాస్కర్, సాయి, రాజేష్, శివ, నాగేష్, పాల్గొన్నారు.

## ప్రతాప్ రెడ్డి ని పరామర్శించిన టీజీడీజెసి నాయకులు



**అక్షర విజేత గజ్వేల్ :** అటవి అభివృద్ధి సంస్థ రాష్ట్ర మాజీ చైర్మన్,గజ్వేల్ నియోజకవర్గం బిఅర్ఎస్ పార్టీ ఇంచార్జీ వంటేరు ప్రతాప్ రెడ్డి ని తెలంగాణ దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ (టిజిడిజెఎసి) నాయకులు బొంగోని శ్రీశైలం గౌడ్, పిడిచేటి నారాయణ,తన్నీరు సాయిలు పరామర్శించారు. ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి వజ్రమ్మ వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని శనివారం రోజు గజ్వేల్ నియోజకవర్గం జగదేవపూర్%ష్ట్ర% మండలం దౌలపూర్ లో వంటేరు వజ్రమ్మ చిత్ర పటానికి పువ్వులు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో టిజిడిజెఏసి నాయకులు గూడూరి దుర్గయ్య, పోతుల నర్సింలు,పేర్ల నర్సింలు, నీరుడి నర్సింలు,గుంట్టి ఐలయ్య, గూడూరి బాబు,శివలింగు సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## 19వ డివిజన్లో కరెంటు తీగలకు ఇబ్బందిగా ఉన్న చెట్ల తొలగింపు



**అక్షర విజేత ఖమ్మం:-** స్థానిక 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ డివిజన్లో కరెంటు తీగలకు ఇబ్బందిగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కరెంట్ లైన్ మెన్ నాగేశ్వరరావు, జవాన్ నాగరాజు, పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల పై దేవాలయాలలో ప్రత్యేక అవగాహన




**అక్షరవిజేత,నారాయణ పేట :** గ్లోబల్ ఇంటర్ ఫెయిత్ ప్లేడ్జి వీకెండ్ టూ ఎండ్ చైల్డ్ మ్యారేజ్ కార్యక్రమంలో భాగంగా విజయ్ యన్.జి.ఓ జిల్లా కో ఆర్డినేటర్ రవికుమార్ %౬% స్టాఫ్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలో స్థానిక అనంత పద్మనాభ స్వామి ఆలయంలో బాల్య వివాహాలు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు రఘు ప్రేమ్ జోషి మాట్లాడుతూ వారి ఆలయంలో 18 సంవత్సరాలు నిండని అమ్మాయిలకు వివాహాలు జరపమని హామీ ఇవ్వడం జరిగింది ఎవరైనా బాల్య వివాహాలు చేయమని ఆలయానికి వచ్చిన వారు విషన్ ఎన్.జి.ఓ సభ్యులకు గానీ, చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098 కు గాని సమాచారం ఇస్తామని తెలిపారు. బాల్య వివాహాలు నిర్మూలనకు వారి వంతుగా కృషి చేసి బాల్య వివాహాలు లేని నారాయణపేటను చేయడంలో తోడ్పాటు అందిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు భక్తులు విషన్ ఎన్.జి. ఓ సి.ఎస్.ఎం లు అశోక్ రమేష్ శైలజ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లోని అజ్ఞానాన్ని తొలగించి సన్మార్గం చూపించే దైవం గురువు





**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొంపల్లి మున్సిపాలిటీ పరిధి సెయింట్ ఆంథోనీస్ జూనియర్ కళాశాల నందు కుత్బుల్లాపూర్ మండల్ రికగ్నైస్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ QMRSMA ఆధ్వర్యంలో నిర్వహించిన సీనియర్ కరెస్పాండెంట్స్ అవార్డ్ సెరెమొని 2025 వేడుకల కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభోత్సవంగావించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సమాజంలో బాలికల విద్యా ప్రాముఖ్యతతో పాటు పలు అంశాలపై చిన్నారులు చేసిన నాటకాలు, నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.అనంతరం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. విద్యార్థుల్లోని అజ్ఞానాన్ని తొలగించి సన్మార్గం చూపించే దైవం గురువు అని అన్నారు. గురువులను సత్కరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు.ఈ సందర్భంగా పలువురు సీనియర్ కరెస్పాండెంట్లను ఎమ్మెల్యే వారి చేతులమీదుగా సత్కరించారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ని కార్యక్రమ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎంఈవో రమేష్, QMRSMA అధ్యక్షులు శివయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్.మల్లేశం, ప్రెసిడెంట్ మహేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి రవి కుమార్, కోశాధికారి గోవర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు అల్తాఫ్ హుస్సేన్, మాజీ వైస్ ప్రెసిడెంట్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గడ్డిపల్లి ఎస్సీ బాలుర హాస్టల్‌లో “నో డ్రగ్స్ లైఫ్” అవగాహన కార్యక్రమం





**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండల పరిధిలోని గడ్డిపల్లి ఎస్సీ బాలుర హాస్టల్‌లో శనివారం విద్యార్థులకు గంజాయి, డ్రగ్స్, పొగాకు ఉత్పత్తులు వంటి మత్తు పదార్థాల వాడకంతో కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ విద్యార్థులకు మత్తు పదార్థాలు ఆరోగ్యాన్ని, భవిష్యత్తును నాశనం చేస్తాయని వివరించారు. “ధూమపానం %-% మద్యపానం ఆరోగ్యానికి హానికరం, నో డ్రగ్స్ యెస్ లైఫ్” అనే నినాదాలతో కరపత్రాలు పంచారు. ఫ్లెక్సీతో విచిత్ర వేషధారణలో చేతిలో మైక్ పట్టుకొని ప్రత్యేక ప్రచారం నిర్వహించడం విద్యార్థులను ఆకట్టుకుంది. అంతేకాకుండా, ఈ సందర్భంగా పేరెంట్స్ మీటింగ్ కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ వరప్రసాద్ విద్యార్థులు తల్లిదండ్రులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## అవయవాలు దానం చేసిన రాజేష్ కుటుంబాన్ని అభినందించిన రూరల్ ఎమ్మెల్యే





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** డిచ్పల్లి మండలం ధర్మారం గ్రామానికి చెందిన బుర్ర రాజేష్ గౌడ్ మరణించిన అనంతరం అవయవాలు మరొకరికి దానం వారి కుటుంబాన్ని అభినందించారు. ముందుగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి రాజేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఒక మనిషి చనిపోయిన తర్వాత అవయవాలు దానం చేయడానికి వారి కుటుంబం ముందుకు రావడం ఎంతో కష్టంగా ఉన్న ఈ రోజుల్లో, రాజేష్ భార్య, తల్లిదండ్రులు మరోకరొ ప్రాణాలను కాపాడాలని అవయవాలు దానం చేయడానికి అంగీకరించడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. శనివారం రోజు బుర్ర రాజేష్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి అండగా ఉంటామని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సంస్కరణ సభలో మాట్లాడుతూ ఈ రోజుల్లో చాలామంది బ్రెయిన్ డెడ్ వల్ల చనిపోతున్నారని, వారి కుటుంబ సభ్యులు అవయవాలు దానం చేయడానికి అంగీకరిస్తే, అతని వల్ల మరొక ప్రాణాన్ని కాపాడిన వారు అవుతారని అన్నారు.కండ్లు, కాలేయం, కిడ్నీలు,గుండె వంటి అవయవాలను దానం చేసి ఇతరులను కాపాడమే అన్నారు. ఎన్నో సంస్థలు అవయవ దానాలపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలసాని శ్రీనివాస్, సీనియర్ నాయకులు వాసు బాబు, ధర్మ గౌడ్, శ్యామ్ సన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శివంపేటలో వీధి కుక్కలను కోతులను కట్టడి చేసేది ఎవరు..?

### పట్టించుకోని సంబంధిత అధికారులు.!!





**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని వీధి కుక్కలు మరియు కోతుల బెడదతో నిత్యం ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. వాటిని కట్టడికి సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలపై నిత్యం దాడులు చేస్తున్నాయి. ఇంట్లో నుంచి బయటకు రావాలంటే భయపడాల్సి వస్తుంది అని ఆవేదన చెందుతున్నారు. శివంపేట గ్రామంలో నిత్యం వివిధ వార్డులలో మరియు వీధులలో ఏదోచోట వీటివల్ల ప్రమాదాలకు గురవుతున్నారు.చికిత్స నిమిత్తం వివిధ ఆస్పత్రులకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన చెందుతున్నారు.

**అధికారుల చర్యలు శూన్యం..!!**

కుక్కలు మరియుకోతుల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. పలుచోట్ల కోళ్ల వ్యర్థాలు రోడ్డు ప్రక్కన ఇష్టరాజ్యంగా వేస్తుండడంతో కుక్కలు వాటికి అలవాటు హై మనుషులపై దాడులు చేస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా శివంపేట గ్రామస్తులు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## జాతీయ లోక్ అదాలత్ లో 820 కేసులు పరిష్కారం





**అక్షర విజేత గజ్వేల్:** 12 సంవత్సరాల క్రిమినల్ కేసు మ్యాటర్ ఈ లోక్ అదాలత్ లో పరిష్కరించడం జరిగింది. మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎం.స్వాతి గౌడ్ గజ్వేల్ కోర్టులో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగిన క్రిమినల్ కేసులు బ్యాంక్ కేసులు అన్ని కలిపి దాదాపు 820 కేసులు పరిష్కారం జరిగినవని మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎం.స్వాతి గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీయే రాజమార్గమని చిన్న చిన్న సమస్యలతో కక్షలు పెంచుకుంటున్నారని పేర్కొన్నారు. ఇటువంటి కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవడం మార్గమని, లోక్అదాలత్ ఎంతో ప్రయోజనకరమని చెప్పారు. లోక్ అదాలత్ లో వెలువరించిన తీర్పు తుది తీర్పు అన్నారు. లోక్ అదాలత్ ద్వారా ఉచితంగా న్యాయసహాయం పొంది సమస్యను పరిష్కరించుకోవాలని చెప్పారు. క్షణికావేశంలో చిన్న తప్పులు చేసి అనవసరంగా భవిష్యత్తును పాడు చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో పని చేయడం వల్ల చిన్న చిన్న కేసులు సులభంగా పరిష్కరించవచ్చని చెప్పారు. పోలీసు రవాణా ఇన్సూరెన్స్ బ్యాంకింగ్ అధికారులు సహకరించడం ద్వారా అనేక కేసులు సులభంగా పరిష్కారమవుతాయని చెప్పారు.లోక్ అదాలత్ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తుకు నాంది పలకాలని సూచించారు. శనివారం రోజు ప్రత్యేకంగా 12 సంవత్సరాల క్రిమినల్ కేసు మ్యాటర్ ఈ లోక్ అదాలత్ లో పరిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ సి. మన్వీర్, సీఐ,పబ్లిక్ ప్రసిక్యూటర్ శంకర్ బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పి. నరేష్ చారి, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పోలీసు సిబ్బంది వివిద బ్యాంక సిబ్బంది తదీతరులు పాల్గొన్నారు.

## రూరల్ ఎమ్మెల్యేను కలిసిన మోపాల్ మండల మోటాటి రెడ్డి సంఘ సభ్యులు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మోపాల్ మండల మోటటి రెడ్డి సంఘ సభ్యులు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. కంఠేశ్వర్ బైపాస్ లోని రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం మోపాల్ మండల మోటాటి రెడ్డి సంఘం నూతన కార్యవర్గం ఏర్పడిన సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని కలిశారు. వారి సమస్యలను ఎమ్మెల్యేకు వివరించడంతో ఎమ్మెల్యే భూపతిరెడ్డి సానుకూలంగా స్పందించి, అన్నివిధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మోపాల్ మండల మొటాటి రెడ్డి సంఘం అధ్యక్షుడు గుడి ప్రవీణ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేష్ రెడ్డి, కోశాధికారి రవీందర్ రెడ్డి, సంఘ సభ్యులు ఉన్నారు.

## నగరంలో సంక్రాంతికి వస్తున్నాం హీరోయిన్ సందడి



### గోయాజ్ సిల్వర్ , జ్యువెలరీ స్టోర్ ప్రారంభం





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్ లో శనివారం సంక్రాంతికి వస్తున్నాం హీరోయిన్ ఐశ్వర్య రాజేష్, నిర్మాత హన్సిత రెడ్డి (దిల్ రాజు కుమార్తె), ప్రియాంకలు భారతదేశంలోనే అతిపెద్ద లగ్జరీ సిల్వర్ జ్యువెలరీ స్టోర్ గోయాజ్ నిజామాబాద్ లో 15వ బ్రాంచ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ మాట్లాడుతూ సిల్వర్ జ్యువెలరీ కేటగిరీలో కొత్త నిర్వచనాన్ని సృష్టిస్తున్న గోయాజ్, వేగంగా దక్షిణ భారతదేశ వ్యాప్తంగా విస్తరిస్తోందని, అందులో జ్యువెలరీ కలెక్షన్స్ లో గోయాజ్ ప్రత్యేకమని అన్నారు. దిల్ రాజు కుమార్తె, ఎంట్రప్రెన్యూర్, ఫిల్మ్ ప్రొడ్యూసర్ అయిన హన్సిత రెడ్డి మాట్లాడుతూ కలెక్షన్స్ చాలా బాగున్నాయి నాకు ఎంతగానో నచ్చాయి మన సొంత ఊరు నిజామాబాద్ లో వివాహ్, హల్దీ, వివిధ పండగలకు అన్ని సందర్భాలకు ఒకే చోట ఆభరణాలు దొరకడం నిజంగా అద్భుతం అని తెలిపారు.గోయాజ్ అదినేత ప్రియాంక మాట్లాడుతూ 1500 వందల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ స్టోర్ విలాసవంతమైన సిల్వర్ జ్యువెలరీ షాపింగ్ అనుభవాన్ని అందిస్తుందన్నారు. విస్తృతమైన, అద్భుతమైన కలెక్షన్లతో ఇది ఒక ప్రత్యేకమైన షాపింగ్ అనుభవం ఇస్తుంది అని, దసరా సందర్భంగా తమ స్టోరీ ప్రారంభించి ప్రత్యేకమైన ఆఫర్స్ కూడా ప్రకటిస్తున్నాము అని తెలిపారు.ఈ ఆఫర్లు సెప్టెంబర్ 13 నుండి అక్టోబర్ 5 వరకు అందుబాటులో ఉంటాయన్నారు. రూ. 1,00,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ కొనుగోలు చేస్తే %-% రూ. 50,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ (ఎంపిక చేసిన డిజైన్స్) ఉచితంగా ఇస్తున్నామన్నారు.రూ. 50,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ కొనుగోలు చేస్తే %-% రూ. 25,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ (ఎంపిక చేసిన డిజైన్స్) ఉచితం,రూ. 25,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ కొనుగోలు చేస్తే %-% రూ. 12,500 విలువైన సిల్వర్ జ్యువెలరీ (ఎంపిక చేసిన డిజైన్స్) ఉచితం. అని అన్నారు.గోయాజ్ ను అనుభవించడానికి సిద్ధంగా ఉండండి, భారతదేశంలోనే అతిపెద్ద సిల్వర్ జ్యువెలరీ బ్రాండ్ ను అనుభవించడానికి సిద్ధంగా ఉండండన్నారు.మరిన్ని వివరాల కొరకు బీకన్ రిలేషన్స్ - 9573391749. సంప్రదించగలరన్నారు.

## బోయిన్పల్లిలో మత్తు పదార్థాల కలకలం











### స్కూల్ ప్రాంగణంలో ఈగిల్ టీం దాడులు

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా బోయిన్పల్లిలో మత్తు పదార్థాల కలకలం రేపాయి. స్థానిక పాఠశాల ప్రాంగణంలోనే మత్తు పదార్థాల నిర్వహణ జరుగుతోందన్న సమాచారంతో ఈగిల్ టీం అధికారులు దాడులు చేశారు. ఈ దాడుల్లో సుమారు నాలుగు కిలోల ఆల్ఫా జోరం తో పాటు విలువైన ముడి సరుకును స్వాధీనం చేసుకున్నారు. స్కూల్ యాజమాన్యమే మత్తు పదార్థాల వ్యాపారంలో ప్రమేయం ఉన్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని అధికారులు తెలిపారు. అర్ధరాత్రి నుంచే నిఘా పెట్టిన వారు పక్కా ఆధారాలతో దాడులు జరిపారు. స్కూల్ ప్రాంగణం నుంచే మత్తు పదార్థాల సరఫరా జరుగుతోందని అనుమానం వ్యక్తం అవుతోంది. ఈ వ్యవహారంలో ఇప్పటికే నలుగురిని అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు. మత్తు పదార్థాల సరఫరా వెనక మరెవరి హస్తం ఉందా అన్న అంశంపై కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అంతేకాకుండా స్కూల్ పిల్లలకు మత్తు పదార్థాలు అందజేస్తూ వారి జీవితాలతో ఆడుకుంటున్నారని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన స్థానికులలో తీవ్ర కలకలం రేపింది. పూర్తి వివరాలు విచారణ అనంతరం వెలుగులోకి రానున్నాయి.

## సోమవారం నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉన్నత విద్యాసంస్థల నిరసన కార్యక్రమాలు









**అక్షర విజేత ఖమ్మం:-** డిగ్రీ, పిజి, ఫార్మసి, బి.ఈడి, యం.బి.ఎ., యం.సి.ఎ., ఇంజనీరింగ్ విద్యాసంస్థల రాష్ట్ర ఐక్య కార్యచరణ కమిటీ పిలుపు మేరకు స్థానిక యస్.బి.ఐ.టి. అటానమస్ కళాశాలలో జిల్లా ఇంజనీరింగ్ విద్యా సంస్థల యాజమాన్యాల అధ్యక్షుడు చలసాని సాంభశివరావు అధ్యక్షతన ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన విద్యాసంస్థల యాజమాన్యాలు మరియు విద్యార్థి సంఘాల ప్రతినిధులతో శనివారం సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్ మెంట్ సమస్య అనేది విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సంబంధించినదని యాజమాన్యాలకు సంబంధించినది కాదని, ప్రభుత్వ నిర్ణయాల వల్ల కళాశాలను నడపటం కష్టతరంగా మారిందని తెలిపారు. అట్టడుగు బలహీన వర్గాలతో పాటు ఆర్థికంగా వెనుకబడిన ఒపెన్ కేటగిరీ విద్యార్థులకు కూడ ఉపయోగపడి వారి జీవితాలను ఉన్నత స్థాయికి తీసుకొనివెళ్ళడంలో కీలకంగా ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కీమ్ గత 3 సంవత్సరాలుగా ప్రభుత్వ నిర్లక్ష వైఖరి తో కళాశాల యాజమాన్యాలు ఆర్థికంగా చితికిపోయి నాణ్యమైన విద్యను అందించటం క్లిష్టతరంగా మారిందని తెలిపారు. ఈ సందర్భంగా చేపట్టే నిరసన కార్యక్రమాలలో భాగంగా సోమవారం రోజు మధ్యహ్నం ఖమ్మం లోని అన్ని విద్యాసంస్థల విద్యార్థులను విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అదే విధంగా మంగళవారం ధర్నాచౌక్ నందు యాజమాన్య సంఘాలు మరియు అధ్యాపకులు నిరాహార దీక్షను చేపట్టి తదుపరి కార్యక్రమాన్ని ఆ రోజు ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్.బి.ఐ.టి. కృష్ణ, విజయ కాలేజి ఉషాకిరణ్, శ్రీ చైతన్య శ్రీధర్, ప్రియదర్శిని నవీన్, మ్యాక్స్ కాలేజి సత్యనారాయణ, డిగ్రీ కళాశాలల భాద్యులు ప్రభాకర్ రెడ్డి మరియు ఇతర విద్యాసంస్థల యాజమాన్యాలు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలి

### సిపిఐ పార్టీ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి.




**అక్షర విజేత:చిగురుమామిడి :** సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 11నుంచి 17వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో జరుగుతున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా ఈనెల 15న సోమవారం చిగురుమామిడి మండలంలో జరగనున్న వారోత్సవాలను విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా చిగురుమామిడిలో లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అమరవీరుల వర్ధంతి కార్యక్రమం,సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.మండలంలో జరగనున్న సాయుధ పోరాట వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ శాసన సభ్యులు చాడ వెంకటరెడ్డి,సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ హాజరవుతున్నారని చెప్పారు.ఇందుర్తి ప్రాంతంలో పార్టీ కోసం ప్రజల కోసం ప్రాణాలర్పించిన గునుకుల జనార్ధన్ రెడ్డి,ముస్కు రాజిరెడ్డి,కూన ముత్తయ్య లతో పాటు అనేకమంది అమరవీరుల వర్ధంతి కార్యక్రమం ఇందుర్తిలో జరుగుతుందని అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలు అంతా బైకు ర్యాలీ నిర్వహిస్తారని ఈ బైక్ ర్యాలీగా గాగిరెడ్డిపల్లి, సుందరగిరి, చిగురుమామిడి, రేకొండ, బొమ్మనపల్లి గ్రామాల మీదుగా వెళుతూ పార్టీ కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల స్మారక స్థూపాల వద్ద నివాళు లర్పిస్తామన్నారు.అనంతరం మండలం నుండి మందాపూర్ కు వెళ్ళి నిజాం రజాకర్ పోలీసుల ఎన్కౌంటర్లో అనభేరి ప్రభాకర్ రావు తో పాటు మరికొంత మంది అమరులైన వారికి నివాళు లర్పించే కార్యక్రమం ఉంటుందని లక్ష్మారెడ్డి వివరించారు. మండలంలో జరిగే బైక్ ర్యాలీని,వర్ధంతి కార్యక్రమాలను విజయవంతం చేయుటకు పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని లక్ష్మారెడ్డి కోరారు.

# రాజీ మార్గమే రాజ మార్గం










రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో రాజీ పడవచ్చు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ రాజగోపాల్

ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం

జిల్లా కోర్టు లోని న్యాయ సేవా సదన్ లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి.

**అక్షర విజేత ఖమ్మం:-** రాజీ మార్గమే రాజా మార్గమని, రాజీ పడదగ్గ కేసులలో రాజీ పడి సత్వర న్యాయం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజగోపాల్ అన్నారు. శనివారం జిల్లా కోర్టు లోని న్యాయ సేవా సదన్ లో జాతీయ లోక్ అదాలత్ ను జిల్లా ప్రిన్సిపల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, లోక్ అదాలత్ లో రాజీతో ఇరువర్గాలు గెలిచినట్లేనని, లోక్ అదాలత్ తీర్పు, సుప్రీంకోర్ట్ తుది తీర్పుతో సమానమని అన్నారు. లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోని త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని అన్నారు. రాజీ మార్గంలో కక్షిదారులు లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకొని తమ కేసులను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నారు. కేసులను రాజీతో ముగించేందుకు ఇలాంటి లోక్ అదాలత్ లు ఉపయోగ పడతాయన్నారు. ఎలాంటి ఫీజు లేకుండా న్యాయ సేవా సంస్థ సహకారంతో కేసులను పూర్తి చేసుకోవచ్చని ఆయన తెలిపారు. కేసులు రాజీ చేసుకోవడం ద్వారా అప్పీలు చేసుకోవడం ఉండదని, కోర్టు చుట్టూ తిరిగితే సమయం, డబ్బు వృధా అవుతుందని, కేసుల పరిష్కారంతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని, లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. కేసుల సత్వర పరిష్కారంతో ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దామని అన్నారు. కుటుంబ వివాదాల కేసులలో ముఖ్యమైనవి భార్యాభర్తల కేసుల వివాదాలలో ఇద్దరు కలిసి ఉంటే, వారి సంతానంతో పాటు ఇరువర్గాల కుటుంబాలు కూడా సుఖ సంతోషాలతో ఉండి, ఆరోగ్యమైన సమాజం ఏర్పడుతుందని తెలిపారు. జిల్లాలో 4746 కేసులను గుర్తించి, ఇప్పటికే 502 కేసులు పరిష్కరించగా, గత లోక్ అదాలత్ లో 19849 కేసులను పరిష్కరించినట్లు ప్రధాన నాయమూర్తి తెలిపారు. ప్రస్తుత లోక్ అదాలత్ లో 597 కేసుల పరిష్కారం అవనున్నట్లు అన్నారు. భాగస్వాములందరూ లక్ష్య సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంక్ రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులు, రోడ్డు ప్రమాదం, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు, ఇతర రాజీపడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో కేసుల పరిష్కారంతో కక్షిదారుల మధ్య సుహృద్భావ వాతావరణం తో పాటు, గ్రామాల్లో ప్రశాంతత నెలకొంటుందని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. లోక్ అదాలత్ లో ఒకరు గెలవడం, ఒకరు ఓడడం ఉండదని, ఇద్దరు విజేతలేనని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వర రావు మాట్లాడుతూ, భవిష్యత్తులో న్యాయ సేవాధికార సంస్థ సేవలు జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో తీసుకెళ్లడానికి బార్ అసోసియేషన్ పూర్తి సహకారం అందిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ లో మోటార్ వాహన కేసుకు సంబంధించి ఇన్సూరెన్స్ కంపెనీ నుండి ప్రమాద మరణానికి 19.50 లక్షల సెటిల్ మెంట్ కు సంబంధించి, పెద్దబోయిన మాధవి, పెద్దబోయిన లక్ష్మణ్ ల ఫ్యామిలీ కేసుకు సంబంధించి పరిష్కారం చేసి, అవార్డు తోపాటు పూల మొక్కలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి బహుకరించారు. కోర్టుకు హాజరైన కక్షిదారుల సౌకర్యార్థం భోజన, మంచినీటి సౌకర్యాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు దేవినేని రాంప్రసాదరావు, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి చంద్రశేఖర రావు, ఎం. కల్పన, టి. మురళీమోహన్, కాసరగడ్డ దీప, బెక్కం రజని, ఏపూరి బిందు ప్రియ, వినుకొండ మాధవి, బి. నాగలక్ష్మి, అఖిల, న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు, మీడియేటర్స్, న్యాయవాదులు, కక్షిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాల నిర్మూలించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.

ఎన్ వి రాకేష్ పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు.



**అక్షర విజేత ఖమ్మం :** ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఖమ్మం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఖమ్మం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వి రాకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో డ్రగ్స్ గంజాయి విక్రయాలు విచ్చలవిడిగా పెరిగిపోయాయి. పట్టణ ప్రాంతలోనే కాదు గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలల కళాశాలలో చేరువ వరకు వెళ్లాయంటే యువత , విద్యార్థిలు పెద్ద ఎత్తున బలవుతున్నారని అర్థం చేసుకోవచ్చు. వీటి నియంత్రణకై ప్రభుత్వాలు బాధ్యతగా పనిచేయడం లేదనేది వాస్తవం. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగర శివారులోని చర్లపల్లిలో 12 వేల కోట్ల విలువగల డ్రగ్స్ తయారీ కేంద్రం బయటపడడం విస్మయానికి గురిచేసింది. ఇది ప్రభుత్వం నిర్లక్ష్యానికి సాక్ష్యం. ఇంటలిజెన్స్ పోలీసులు ఆబ్కరీ శాఖ, ఉన్నత అధికారుల కళ్లుగప్పి వేళ్లకోట్ల డ్రగ్స్ వ్యాపార సామ్రాజ్యాన్ని నడిపిస్తున్న కనీస వాళ్ళపై ఏమాత్రం విచారణ చేయకుండా వదిలేశారు. అంటే డ్రగ్స్ మాఫియాకి లేదా పాలకవర్గాలకు ఉన్నత అధికారులకు ఏమైనా సంబంధాలు ఉన్నాయా ? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. యువత భవిష్యత్తుని కాపాల్సిన పాలకవర్గాలు, ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించకుండా బీరు బ్రాంది వైన్ షాపులకు పర్మిషన్ ఇస్తూ వ్యాపారులకు మేలు చేసి యువతకు నష్టం చేసే ప్రకియను ప్రభుత్వం చేస్తున్నది. దిన్ని ప్రగతిశీలయువజన సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. అందుకని రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ గంజాయి మత్తు పానీయాల నిర్మూలనకై యువత ,విద్యార్థులు అవగాహన కల్పించాలీ. వాటి సరఫరా చేస్తున్న మూటలపై కఠిన చర్యలు తీసుకోవాలి. వాటి నియంత్రణకై ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు ఏర్పాటు చేసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. అదే విధంగా పదేళ్ల కెసిఆర్ పాలనలో ఏదైతే నిరుద్యోగ సమస్య వెంటాడిందో నేటికీ అదే సమస్యతో యువతీ యువకులు నిరుద్యోగులుగా మిగిలిపోయారు. లక్షలు పెట్టి చదివి హోటలలో పనిచేసి చాలీచాలని వేతనాలు తీసుకుంటూ అనేక ఇబ్బందులు పడుతున్న వాళ్లకు కనీసమైన నిరుద్యోగ భృతి ఇవ్వకపోవడం ఉద్యోగ అవకాశాలు కల్పించకపోవడం నిరుద్యోగ యువతను పట్టించుకోకపోవడం దుర్మార్గం. 40 ఏళ్ల వయసున్న యువకులు ఉద్యోగాలు రాక ఇబ్బందులు పడుతుంటే ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం మొద్దు నిద్ర విడటం లేదు. పైగా గ్రూప్ - 1 పరీక్ష మళ్ళీ నిర్వహించాలని కోర్టు మొటికాయలు వేయడమంటే ప్రభుత్వం పరీక్షల నిర్వహణలో కూడా లోపాలు ఉన్నావనేది స్పష్టంగా అర్థం అవుతున్నది. అందుకని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ గంజాయి మత్తు పానీయాలను నియంత్రించాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఉద్యగాలు రాలేదని ఉపాధి లేదని యువకులు మానసిక క్షోభకు గురై డ్రగ్స్ గంజాయిలకు అలవాటుపడి అనేక అఘుహిత్యలకు పాల్పడటం కూడా జరగొచ్చు. కావున ఉపాధి అవకాశాలు కల్పిస్తే డ్రగ్స్ గంజాయికి యువత దూరమై, ఉపాధి కోసం ఉద్యోగ అవకాశాల కోసం ప్రయత్నం చేస్తారు. యువత భవిష్యత్తుని పాడుచేస్తున్న డ్రగ్స్ గంజాయి నిర్మూలన చెయ్యాలి. నిరుద్యోగ యువతకు ఉద్యోగ - ఉపాధి అవకాశాలు కల్పించాలి. లేని యడల ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వానికీ హెచ్చరిక చేశారు. ఈ సమావేశంలో పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు జాటోత్ ప్రేమ్ సింగ్ సహాయ కార్యదర్శి జిక్కుల భరత్, రాపోలు కృష్ణ ఉపాధ్యక్షులు సిహెచ్ ధరణ్ కృష్ణ నాయకులు గోడ్డేటి అశోక్ ఇస్లావత్ రమేష్ పాల్గొన్నారు.

# రాజాపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీలో చేరికలు



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని రాజాపూర్ గ్రామంలో ఇద్దరు వార్డు మెంబర్ల తోపాటు 50 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది. జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బీబి పటేల్ కండువా కప్పి పార్టీలో చేర్చుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ చేస్తున్న అభివృద్ధి పనులు చూసి పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీతోనే దేశ అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ మాజీ ఎమ్మెల్యే అరుణాతార, బిచ్కుంద మండల పార్టీ అధ్యక్షులు శెట్పలి విష్ణు, రాజాపూర్ బూత్ అధ్యక్షులు చంద్రపాల్, జనరల్ సెక్రెటరీ జాదవ్ పండరి, ముత్యం పిరాజీ, మాజీ మండలాధ్యక్షులు కిష్టారెడ్డి, మల్లికార్జున్ దేశాయ్ భాజపా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్తిగా ధ్వంసమైన ఇందుర్తి కోహెడ లో లెవెల్ బ్రిడ్జ్

తాత్కాలికంగా మరమ్మత్తులు చేసిన స్థానికులు





**అక్షర విజేత: చిగురుమామిడి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో గురువారం కురిసిన భారీ వర్షానికి ఇందుర్తి కోహెడ మెయిన్ రోడ్డు బ్రిడ్జిపై నుండి నీరు ప్రవహించడంతో లో లెవెల్ బ్రిడ్జ్ ధ్వంసమై రోడ్డు కొట్టుకుపోయింది. దీంతో రోడ్డు రాకపోకలకు అంతరాయం కలగడంతో శనివారం గ్రామస్తులు బ్రిడ్జిపై ఉన్న రోడ్డు తాత్కాలిక మరమ్మతులు చేయడంతో ఇందుర్తి కోహెడ బ్రిడ్జి పై నుండి రాకపోకలు తాత్కాలిగా సాగుతున్నాయి. ఇప్పటికైనా స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి హై లెవెల్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు. ఇది కేవలం రెండు మండలాలకే కాకుండా సిద్దిపేట, కరీంనగర్ జిల్లా కు మధ్య రాకపోకలకు అందుబాటులో ఉంటుందని కోహెడ, చిగురుమామిడి మండల ప్రజలు అంటున్నారు

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఆర్జీకే కురుమలగూడ ఏరియాలో పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. శనివారం జటావత్ రంగి భర్త బిచయ్య 60 సంవత్సరాలు గల గృహిణి తన యొక్క రెండవ కుమారుడైన జటావత్ మోతీలాల్ తండ్రి బిచయా వయసు 40 సంవత్సరాలు వృత్తి డ్రైవర్ నివాసం ఆర్జీకి కుర్మల్ గూడ చెందిన వ్యక్తి తేదీ 8 సెప్టెంబర్ 2025 ఉదయం 10 గంటల సమయంలో బ్లాక్ నెంబర్ 119 రూమ్ నెంబర్ 4 నందు గుర్తుతెలియని మందు తాగి ఉస్మానియా హాస్పిటల్ నందు అడ్మిట్ అయి చికిత్స పొందుతూ శనివారం ఉదయం 7:35 నిమిషాలకు మరణించాడు అని ఫిర్యాదు ఇవ్వగా ఇట్టి ఫిర్యాదు నందు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తము డెడ్ బాడీని మార్చురికి పంపించి కేసు విచారణ చేయడం జరుగుతుంది.

## చైతన్యలో ఉత్సహంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శనలు

పాల్గొన్న కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి









**అక్షర విజేత, తాండూరు :** తాండూరు పట్టణంలోని చైతన్య జూనియర్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలు తులసి గార్డెనల్ లో ఉత్సహంగా నిర్వహించారు. ఫ్రెషర్స్ వేడుకల సందర్భంగా విద్యార్థులు స్నేహానికి సంబంధించిన పాటలకు డ్యాన్స్‌నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చక్కగా చదువుకోవాలన్నారు. విద్యార్థులు ఏర్పరుచుకున్న లక్ష్యాలకు అనుగుణంగా చైతన్య కళాశాల విద్యను అందిస్తోందని తెలిపారు. ప్రేమ పేరుతో ఎవరు ఇబ్బందులకు గురికాకూడదన్నారు. తల్లిదండ్రులను మోసం చెయ్యకుండా ఉండాలని సూచించారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి కాలేజీకి, తల్లిదండ్రులకు, అధ్యాపకులకు మంచి పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా సాక్షి రిపోర్ట్ అతిథిగా అజరైన రామక్రిష్ణ మాట్లాడుతూ ఉత్సాహంగా ఫ్రెండ్షిప్ డే విద్యార్థులు నృత్య ప్రదర్శ స్నేహం యొక్క వివిధ కోణాలను, మద్దతును తెలియజేస్తాయి. అదేవిధంగా స్నేహితుల మధ్య కష్ట సమయాల్లో ఒకరికొకరు అండగా నిలబడే స్నేహ బంధాన్ని గుర్తు చేసుకోవడానికి. ఈ ప్రదర్శన ద్వారా స్నేహితుల మధ్య సామరస్యం మరియు ఐక్యతను పెంపొందించవచ్చు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జగ్జీవన్ రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాముకాటుతో రైతు మృతి

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** పాముకాటుతో రైతు మృతి చెందిన సంఘటన మంచాల మండలం జాపాల గ్రామంలో దొంతరమోని లింగమయ్య (37) శనివారం ఉదయం వ్యవసాయ పనులు చేస్తుండగా పాము కాటు వేసింది. విషయం తెలుసుకున్న స్థానికులు హుటాహుటిన ఇబ్రహీంపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ ప్రథమ చికిత్స అనంతరం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రైతు లింగమయ్య మృతి చెందాడు.

## కాగజ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో గుర్తు తెలియని వ్యక్తి



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ పట్టణంలోని ఎల్లగాడు ప్రభుత్వ ఆసుపత్రిలో మానసిక స్థితి సరిగా లేని, అనారోగ్యంతో ఉన్న ఒక గుర్తు తెలియని వ్యక్తికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఆయన బంధువులు లేదా తెలిసినవారు వెంటనే ఆసుపత్రిని సంప్రదించి, రోగికి అవసరమైన సహాయం అందించాలని ఆసుపత్రి అధికారులు కోరారు. సమయానికి బంధువులు చేరుకుంటే రోగికి మెరుగైన వైద్యం అందించడానికి వీలవుతుందని తెలిపారు.

## నాగారం జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా ఆల్ పార్టీ సమావేశం

మున్సిపాలిటీ పరిధిలోని సమస్యలపై పార్టీలకు అతీతంగా అందరు కలిసి పోరాడాలి..





**అక్షర విజేత, కీసర నాగారం :** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆల్ పార్టీ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. మున్సిపాలిటీ సమస్యలపై చర్చించేందుకు ఏర్పాటైన ఈ సమావేశంలో వివిధ పార్టీల నాయకులు మరియు ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి జేఏసీ అధ్యక్షులు జయకుమార్ , వైస్ ప్రెసిడెంట్ జితేందర్ రెడ్డి , జనరల్ సెక్రెటరీ గంద్ర కమలాకర్ పటేల్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిధులు గా హాజరైనటువంటి ముప్పు శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుసాయినాథ్ గౌడ్ , నిమ్మల శ్రీనివాస్ టిఆర్ఎస్ నాయకులు కేశవరెడ్డి బిజెపి మాజీ అధ్యక్షుడుజంగారెడ్డి , ఉమామహేశ్వర్ గౌడ్ టిడిపి నాయకులుచిట్యాల శ్రీనివాస్ రెడ్డి జన సమితి అధ్యక్షుడుమరియు ఇతర రాజకీయ, సామాజిక ప్రముఖులుసమావేశంలో నాగారం మున్సిపాలిటీలో ప్రజలు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలపై సుదీర్ఘంగా చర్చ జరగింది. రాజకీయాలకు అతీతంగా, ప్రజల కోసం అందరి సమన్వయంతో ముందుకు సాగాలని నాయకులందరూ ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు.

## మాజీ ఎఫ్డిసి చైర్మన్ ప్రతాప్ రెడ్డికి పరామర్శ

చేబర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టప్ప రాజు



**అక్షర విజేత గజ్వేల్ :** గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్,తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి వారం రోజుల క్రితం మృతి చెందిన విషయం తెలుసుకొని శనివారం రోజు జగదేవపూర్ మండలంలోని దౌలాపూర్ గ్రామంలో మర్కూక్ మండల పరిధిలోని చేబర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టప్ప రాజు వంటేరు వజ్రమ్మ పోటో కు పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ వంటేరు ప్రతాప్ రెడ్డి వ్యక్తి గతంగా మంచి మనసున్న నాయకుడని,చేబర్తి గ్రామంలో త్రాగు నీటి కోసం ఇబ్బంది పడుతున్నామని తెలపగానే వారి వెంటనే స్పందించి గ్రామ శివారులో త్రాగడానికి బోరు వేయించి అక్కడ నుండి గ్రామంలోకి పైప్ లైన్ వేయించి గ్రామ ప్రజల నీటి సమస్య తీర్చారని అన్నారు.అలాంటి మంచి మనసున్న నాయకుడి మాతృమూర్తి మరణించడం బాధాకరమని,ఆ భగవంతుని ఆశీస్సులు ప్రతాప్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా తోడు ఉండాలని వారు కోరారు.వారితో పాటు గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొండ గాలేష్,గ్రామ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు ర్యాకం కనకయ్య,గ్రామ తాపి మేస్త్రీ సంఘం ఉపాధ్యక్షులు షమ్మని ప్రభాకర్,గ్రామ మహాత్మా జ్యోతిరావు పూలే కమిటీ అధ్యక్షులు షమ్మని రాజు తదితరులు పాల్గొన్నారు.

## దాసర్లపల్లి గ్రామంలో సరిత మల్లేష్ యాదవ్ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు

కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలందరికీ సంక్షేమం: కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి



**అక్షర విజేత మహేశ్వరం :** ఇందిరమ్మ ఇళ్ల మంజూరు... గ్రామాల్లోని ఇందిరమ్మ కమిటీలే ఫైనల్ చేస్తాయని మరోసారి స్పష్టం చేశారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం దాసర్లపల్లి గ్రామానికి చెందిన వికలాంగుడు సరిత మల్లేష్ యాదవ్ కు తొలివిడతలో ఇల్లు మంజూరు చేయాలని తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో కేఎల్ఆర్, కలిసి మార్కెట్ కమిటీ డైరెక్టర్ యుగంధర్ సహా పలువురు విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందిన లక్ష్మారెడ్డి.దివ్యాంగుడు మల్లేష్ యాదవ్ దగ్గరకు వచ్చి ఇల్లు మంజూరు చేసేలా అధికార యంత్రాంగానికి, ప్రభుత్వ ప్రతినిధులను కోరారు. అర్హత కలిగిన మల్లేష్ ఆర్థిక, స్థితిగతులను విచారించి రంగారెడ్డి జిల్లా హౌసింగ్ డిపార్ట్ మెంట్ అధికారులు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేశారు. దీంతో గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు, సరితమల్లేష్ కుటుంబసభ్యులు కేఎల్ఆర్, కు, కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.మహేశ్వరం నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు, సన్నబియ్యం, ఉచిత బస్సుప్రయాణం సహా ప్రభుత్వ సంక్షేమపథకాలు నిరంతర ప్రక్రియగా అందిస్తామని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, హామీ ఇచ్చారు.

## తుర్కపల్లికారోబార్ యూనియన్ అధ్యక్షుడి ఎన్నిక



**అక్షరవిజేత,తుర్కపల్లి :** తుర్కపల్లి మండల కారోబార్ యూనియన్ కమిటీ ఏర్పాటు చేయగా కారోబార్ యూనియన్ అధ్యక్షుడు గా ఎరుకల స్వామి గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులు పల్లెపాటి లక్ష్మి నర్సింహా, ప్రధాన కార్యదర్శి గా ధనవత్ మల్లేష్, సహాయ కార్యదర్శి గా నల్ల కరుణాకర్, కోశాధికారిగా తూటి గణేష్,సహాయ కార్యదర్శిలు ఇటికల కృష్ణ, తుడుం సురేష్, ఉపాధ్యక్షులు గా మాధవత్ భాచ్య, గుగులోతు శంకర్, కన్వీనర్ గా ఇటికల సుశీల, కో కన్వీనర్లుగా నల్ల సత్తమ్మ, లకావత్ బుజ్జి, నగరం మంగ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎరుకల స్వామి గౌడ్ మాట్లాడుతూ నా పైన ఎంతో నమ్మకం తో అధ్యక్షుడు గా ఎన్నుకుందుకు వారందికి ధన్యవాదములు తెలుపుతూ... ఎల్లవేళలా అందరికి అందుబాటులో ఉంటూ తన పదవికి తాగు న్యాయం చేస్తాను అని తెలిపారు.

# స్టాక్ మార్కెట్లు క్రాష్
## రూ.14లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి



దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాలతో ముగిశాయి. బీఎస్ఈ -30 ఇండెక్స్ సెన్సెక్స్, ఎన్ఎస్ఈ-50 సూచీ నిఫ్టీ ఒక శాతానికి పైగా పతనం అయ్యాయి. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 1031.61 పాయింట్ల (1.35 శాతం) నష్టంతో 76,347.26 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో 77,128.35 పాయింట్ల గరిష్టం నుంచి 76,249.72 పాయింట్ల కనిష్టానికి పడిపోయింది. మరోవైపు ఎన్ఎస్ఈ-50 సూచీ నిఫ్టీ 345.55 పాయింట్లు (1.47 శాతం) నష్టంతో 23,085.95 పాయింట్ల వద్ద ముగిసింది. అంతర్గత ట్రేడింగ్‌లో 23,340.95 పాయింట్ల గరిష్టానికి, 23,047.25 పాయింట్ల కనిష్టానికి పడిపోయింది. ఎన్ఎస్ఈ-50లో 46 స్టాక్స్ నష్టపోయాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, ట్రెంట్, బీపీసీఎల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, భారత్ ఎలక్ట్రానిక్స్ నష్టపోయాయి. మరోవైపు యాక్సిస్ బ్యాంక్, టీసీఎస్, హిందూస్థాన్ యూనీ లివర్, ఇండస్ఇండ్ బ్యాంకు సహా నాలుగు స్టాక్స్ 0.78 శాతం వరకూ లాభ పడ్డాయి.

## 26 శాతం ప్రీమియంతో స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ లిస్టింగ్




స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ సంస్థ ఐపీఓ జారీ ధరతో పోలిస్తే దాదాపు 26 శాతం ప్రీమియంతో దేశీయ స్టాక్ మార్కెట్లలో లిస్టయింది. స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ సంస్థ ఐపీఓలో షేర్ జారీ ధర రూ.140 కాగా, ఇష్యూ ప్రైస్‌పై 25.71 శాతం ప్రీమియంతో రూ.176లకు బీఎస్ఈలో లిస్టయింది. తదుపరి 29.78 శాతం వృద్ధితో రూ.181.70 లకు పుంజుకుంది. మరోవైపు ఎన్ఎస్ఈలో 22.85శాతం వృద్ధి చెంది రూ.172లకు చేరుకుంది. తద్వారా సంస్థ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.3,541.97 కోట్లకు చేరుకుంది. స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ సంస్థ ఐపీఓలో 182.57రెట్లు సబ్ స్క్రిప్షన్ అయింది. రూ.133-140 షేర్ ధరపై సంస్థ రూ.410.05 కోట్ల నిధుల సేకరణకు ఐపీఓకు వెళ్లింది. తాజా షేర్ల జారీ ద్వారా రూ.210 కోట్లు, ప్రమోటర్ల వాటాలను ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ద్వారా విక్రయిస్తామని సెబీకి సమర్పించిన రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (ఆర్‌హెచ్‌పీ)లో ఇంతకు ముందే స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ తెలిపింది.

## నేలచూపులు మరింత క్షీణించిన రూపాయి విలువ



భారత కరెన్సీ సరికొత్త ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయికి పతనమైంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 0.4 పైసలు క్షీణించి రూ.86.39 వద్ద ముగిసింది. అంతర్జాతీయంగా డాలర్ బలపడటంతోపాటు అమెరికాలో ఉద్యోగ కల్పన పెరగడంతో రూపాయి విలువ మరింత పడిపోయింది. అదేవిధంగా అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్ల తగ్గింపు అంచనాలతో డాలర్ బలపడుతున్నది. గత నెలలో కొత్తగా 2.56 లక్షల మందికి ఉద్యోగాల కల్పన జరిగిందని యూఎస్ నాన్‌ఫార్మ్ పేరోల్స్ డాటా వెల్లడించింది. సర్వీస్ సెక్టార్, తయారీ రంగంలో 1.60 లక్షల ఉద్యోగాలను మాత్రమే కొత్తగా సృష్టించే అవకాశం ఉందని అంచనా వేసినప్పటికీ.. దానికి అదనంగా మరో ఉద్యోగాలు కల్పించడం కూడా డాలర్ బలపడటానికి కారణంగా మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి. దీనికితోడు అమెరికా ట్రెజరీలకు ప్రాధాన్యం ఇస్తున్న విదేశీ ఇన్వెస్టర్లు భారత ఈక్విటీ మార్కెట్ల నుంచి నిధులను ఉపసంహరించుకుంటున్నారు. ఇది మూలధన ప్రవాహానికి దారితీసింది. ఈ ఒక్క నెలలోనే విదేశీ పెట్టుబడిదారులు భారత స్టాక్ మార్కెట్ల నుంచి 4 బిలియన్ డాలర్లను ఉపసంహరించుకున్నారు. దీంతో రూపాయిపై మరింత ఒత్తిడి పెరుగుతున్నది. అదేవిధంగా ట్రంప్ మరో వారం రోజుల్లో అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకోనున్నారు. అధికారంలోకి వచ్చీరాగానే వాణిజ్యానికి సంబంధించి కఠిన చర్యలు తీసుకుంటారనే అంచనాలు కూడా తోడవడంతో డాలర్ విలువ పెరుగుతూ వస్తున్నది. కాగా, గత మూడు నెలలుగా రూపాయి పతనం కొనసాగుతున్నది. రూపాయి క్షీణత మరికొన్ని రోజులు ఇలాగే కొనసాగే అవకాశం ఉందని, మార్చి నాటికి రూ.88కి పడిపోతుందని ఫారెన్ ఎక్స్ఛేంజ్ గ్లోబల్ హెడ్ బ్రాడ్ బెచెల్ అన్నారు.

## ట్యాక్స్‌పేయర్స్‌కు రిబేటు కిక్కు

**ఐటీఆర్-2, 3 ఫారాల్లో క్లెయిమ్‌కు అవకాశం**





గత ఆర్థిక సంవత్సరానికి (2023-24)గాను సెక్షన్ 87ఏ రిబేటు కోసం అర్హులైన పన్ను చెల్లింపుదారులకు శుభవార్త. అప్‌డేట్ చేసిన ఆదాయ పన్ను రిటర్న్ (ఐటీఆర్) ఫారాలు.. ఐటీఆర్-2, ఐటీఆర్-3ల్లో ఆ రిబేటును క్లెయిమ్ చేసుకునేందుకు వారికి ఆదాయ పన్ను శాఖ అనుమతిచ్చింది. సెక్షన్ 87ఏ రిబేటును క్లెయిమ్ చేసుకునేందుకున్న గడువును పొడిగించి సవరించిన లేదా ఆలస్యంగా ఐటీఆర్‌లను దాఖలుచేసేవారికి ప్రయోజనం చేకూర్చాలన్న బాంబే హైకోర్టు ఆదేశాల మేరకే ఐటీ శాఖ ఈ నిర్ణయం తీసుకున్నదని చెప్తున్నారు.

### ఏమిటీ 87ఏ కింద రిబేటు?

సెక్షన్ 87ఏ కింద వచ్చే రిబేటు.. పన్ను చెల్లింపుదారులకు ఐటీ భారాన్ని తగ్గిస్తుంది. పాత పన్ను విధానంలో మొత్తం వార్షిక ఆదాయం రూ.5 లక్షలలోపున్నా, కొత్త పన్ను విధానంలో రూ.7 లక్షలలోపున్నా ఈ రిబేటును క్లెయిమ్ చేసుకోవచ్చు. దీనివల్ల ఆదాయ పన్ను 'నిల్'కు మారుతుంది. అయితే గత ఏడాది జూలై 5 నుంచి రకరకాల ఆదాయాలకు సంబంధించి ఈ రిబేటు విషయంలో సాంకేతిక సమస్యల్ని ట్యాక్స్‌పేయర్స్ ఎదుర్కొంటున్నారు. ఐటీ శాఖ నిర్ణయంతో అందులో కొంత స్పష్టత వచ్చినైట్టెంది.

# కుప్పకూలిన స్టాక్ మార్కెట్‌లు సెన్సెక్స్, నిఫ్టీ భారీగా పతనం

దేశీయ స్టాక్ మార్కెట్లు ఇవాళ ట్రేడింగ్ ప్రారంభంలోనే కుప్పకూలాయి. వరుసగా నాలుగోరోజు మార్కెట్‌లు నష్టపోయాయి. అన్ని సెక్టార్లలో అమ్మకాల ఒత్తిడితో సెన్సెక్స్ నిఫ్టీ 50 భారీగా పతనమయ్యాయి. బీఎస్ఈ సూచీ సెన్సెక్స్ 800 పాయింట్లకుపైగా క్షీణించి 76,500కు పడిపోయింది. ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ కూడా 23,172 పాయింట్లకు దిగి వచ్చింది. మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సెగ్మెంట్లు తీవ్ర అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కోవడంతో సూచీలపై ప్రతికూల ప్రభావం పడింది. బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువ 5 నిమిషాల్లోనే రూ.5 లక్షల కోట్లు ఆవిరై రూ.430 లక్షల కోట్ల నుంచి రూ.425 లక్షల కోట్లకు పడిపోయింది. గత నాలుగు సెషన్లలో చూస్తే ఇన్వెస్టర్ల సంపద ఏకంగా రూ.17 లక్షల కోట్లు ఆవిరైంది. ఇవాళ స్టాక్ మార్కెట్ల భారీ నష్టాలకు కొన్ని ముఖ్యమైన కారణాలున్నాయని నిపుణులు చెబుతున్నారు.




**అవేంటంటే..**

**చమురు ధరలు..**

అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు గత మూడు నెలల్లోనే గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. అమెరికా ఆంక్షలు రష్యా చమురు సరఫరాపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. భారత్, చైనా దేశాలకు రష్యా అధిక చమురును సరఫరా చేస్తోంది. రష్యా లక్ష్యంగా జో బైడెన్ చుమురు, గ్యాస్ సరఫరాపై ఆంక్షలు విధించారు.

**రూపాయి పతనం**

అమెరికా డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ఆల్ టైమ్ కనిష్టస్థాయికి అంటే రూ.86.27 కు పడిపోయింది. ముడి చమురు ధరలు పెరగడం, డాలర్ బలపడటం మార్కెట్లపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోంది.

**ట్రంప్ విధానాలపై అనిశ్చితి**

అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న బాధ్యతలు చేపట్టనున్నారు. భారత్, చైనా సహా ఇతర దేశాలు లక్ష్యంగా ఆయన టారిఫ్‌లు విధించే అవకాశం ఉందని ఆందోళనలు ఉన్నాయి. అయితే ఇది కచ్చితంగా జరుగుతుందని చెప్పే పరిస్థితి లేదు. ఒకవేళ టారిఫ్‌లు పెంచితే మాత్రం ఆసియా ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం తప్పదు. ఫారెన్ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు 2025లో జనవరి 10వ తేదీవరకే రూ.21,350 కోట్ల విలువచేసే షేర్లను విక్రయించారు. డిసెంబర్‌లో రూ.16,982 కోట్లతో పోల్చితే అధికంగా విక్రయాలు జరిపారు. అక్టోబర్ నుంచి వారు వరుసగా విక్రయాలు జరుపుతూనే ఉన్నారు.

# ఎఫ్‌డీలపై 8.55% వడ్డీ




సీనియర్ సిటిజన్లకు ఏడాది కాలపరిమితి కలిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్ల (ఎఫ్‌డీ)పై ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులు అత్యధిక వడ్డీరేట్లనిస్తున్నాయి. మొదట్నుంచీ మదుపరులకు సురక్షిత పెట్టుబడి సాధనంగా ఎఫ్‌డీలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే సీనియర్ సిటిజన్ల పెట్టుబడులకు ఇవిప్పుడు చక్కని లాభసాటి మార్గంగా నిలుస్తున్నాయి. పైగా సెక్షన్ 80టీటీబీ కింద ఏ బ్యాంక్ డిపాజిట్ల ద్వారా పొందిన వడ్డీ ఆదాయంపైనైనా గరిష్ఠంగా పన్ను మినహాయింపును పొందే అవకాశం సీనియర్ డిపాజిటర్లకున్నది. ఏటా రూ.50వేలదాకా లబ్ధి పొందవచ్చు. ఇక కొన్ని బ్యాంకులు మెచ్యూరిటీ కంటే ముందే డిపాజిట్లను ఉపసంహరించుకున్నా ఎలాంటి జరిమానాలు వేయడం లేదు. రూ.5 లక్షల వరకుండే డిపాజిట్లకు బీమా సదుపాయం కూడా ఉంటుందన్న విషయం తెలిసిందే. డిపాజిట్ చేసిన బ్యాంకులు దివాలా తీస్తే ఈ ప్రయోజనం వర్తిస్తుంది.

**ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో..**

బ్యాంక్ వడ్డీరేటు(%)
ఇండియన్ ఓవర్‌సీస్ 7.60
బ్యాంక్ ఆఫ్ బరోడా 7.35
కెనరా 7.35
సెంట్రల్ బ్యాంక్ 7.35
బ్యాంక్ ఆఫ్ ఇండియా 7.30
పీఎన్‌బీ 7.30
ఎస్బీఐ 7.30
యూనియన్ బ్యాంక్ 7.30
ఇండియన్ బ్యాంక్ 6.60

**ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో..**

బంధన్ 8.55
ఇండస్ఇండ్ 8.25
ఆర్బీఎల్ 8.00
యెస్ 7.75
డీసీబీ 7.60
కొటక్ మహీంద్రా 7.60
డీబీఎస్ 7.50
ఫెడరల్ 7.50
కరూర్ వైశ్యా 7.40
సిటీ యూనియన్ 7.25
యాక్సిస్ 7.20
ఐసీఐసీఐ 7.20
సౌత్ ఇండియన్ 7.20
హెచ్‌డీఎఫ్‌సీ 7.10
ఐడీఎఫ్‌సీ ఫస్ట్ 7.00

# ఆరోగ్య బీమా క్లెయిములు కొత్త మార్గదర్శకాలు తెలుసా..!

**ఐఆర్‌డీఏఐ నిబంధనలు ఏం చెప్తున్నాయ్?**

ప్రదీప్ ఓ ప్రైవేట్ ఉద్యోగి. ముందుచూపుతో తెలివిగా ఆలోచించి కుటుంబం మొత్తానికీ రూ.15 లక్షలతో ఓ ఆరోగ్య బీమాను తీసుకున్నాడు. రెండేండ్లుగా ఏటా ప్రీమియంలనూ చెల్లిస్తున్నాడు. ఇంతలో తన కుమారుడికి అనారోగ్య సమస్య వచ్చింది. వెంటనే హెల్త్ ఇన్సూరెన్స్ ఉంది కదా.. అన్న ధైర్యంతో సమీపంలోని ఓ పెద్ద కార్పొరేట్ దవాఖానలో చేర్చాడు. కానీ చికిత్స జరుగుతుండగా.. బీమా క్లెయిమ్ తిరస్కరణకు గురైంది. సరైన పత్రాలు లేవంటూ బీమా సంస్థ చెప్పింది. అన్ని పత్రాలను సమర్పించినా ఈ రకమైన సమాధానం రావడం ప్రదీప్‌ను ఎంతగానో నిరాశపర్చింది. ఏం చేయాలో తెలియక అయోమయంలోపడ్డ ప్రదీప్‌ను ఆసుపత్రి బిల్లులు ఇంకింత ఆందోళనలోకి నెట్టాయి. ఈ పరిస్థితి మనలో చాలామందికి ఎదురయ్యే ఉంటుంది. అందుకే ఇలాంటి కేసుల్లో ఐఆర్‌డీఏఐ కొత్త మార్గదర్శకాలను తీసుకొచ్చింది. మరి అవేంటో తెలుసా.. ప్రస్తుతం ప్రతీ ఒక్కరికీ ఆరోగ్య బీమా ఎంత అవసరం? అనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మారిన జీవన ప్రమాణాలు, పెరుగుతున్న కాలుష్యం, పుట్టుకొస్తున్న వైరస్‌లు.. అన్నీ కలిసి అనారోగ్య సమస్యల వలయంలోకి అందర్నీ నెట్టేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో నిజంగా హెల్త్ ఇన్సూరెన్స్ కొండంత ధైర్యమే. అందుకే అంతా ఆరోగ్య బీమాకు ఇంతలా ప్రాధాన్యాన్నిస్తున్నారు. అయితే పెరుగుతున్న క్లెయిముల్లో ఎక్కువగా తిరస్కరణకు గురవుతుండటం కనిపిస్తున్నది. వీటన్నింటినీ పరిశీలించిన బీమా రంగ రెగ్యులేటర్ ఐఆర్‌డీఏఐ.. కొన్ని మార్గదర్శకాలను విడుదల చేసింది. అవి ఏం చెప్తున్నాయో తెలుసుకుందాం.

**ఇదీ సంగతి..**

గత ఏడాది పాలసీదారుల ప్రయోజనాల రక్షణార్థం ఇన్సూరెన్స్




రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డీఏఐ) తెచ్చిన మార్గదర్శకాలు.. డాక్యుమెంటేషన్ అవసరాలను చాలా సులభతరం చేసింది. దీంతో పాలసీదారులపై అనవసరపు పత్రాలను సమీకరించే భారం తగ్గిందని చెప్పవచ్చు. అయినప్పటికీ కావాల్సిన డాక్యుమెంట్లు లేవని బీమా సంస్థలు మీ ఆరోగ్య బీమా క్లెయిమ్‌ను తిరస్కరిస్తే.. ఏం చేయాలో ఐఆర్‌డీఏఐ తమ మార్గదర్శకాల్లో స్పష్టంగా పేర్కొన్నది. క్లెయిమ్‌లో మీకున్న న్యాయపరమైన హక్కులనూ తెలియజేసింది. వాటిలో..

కావాల్సిన డాక్యుమెంట్లు లేవని, లేదా క్లెయిమ్ ఆలస్యమైందన్న కారణంతో బీమా సంస్థ పాలసీదారుల అభ్యర్థనను తిరస్కరించరాదు.

ఒకవేళ క్లెయిమ్‌ను తిరస్కరిస్తే బీమా కంపెనీలు అందుకుగాను లిఖితపూర్వక వివరణను పాలసీదారులకు ఇవ్వాలి.

క్లెయిమ్ నిరాకరణకు బీమా సంస్థ చూపిన కారణాలు పాలసీ నిబంధనలకు లోబడే ఉన్నాయా? అని పాలసీదారులు తెలుసుకోవచ్చు. తద్వారా తప్పిదాలను సరిదిద్దుకోవచ్చు.

నేరుగా క్లెయిమ్‌కు కావాల్సిన ప్రధాన డాక్యుమెంట్లను మాత్రమే బీమా సంస్థలు పాలసీదారుల నుంచి కోరవచ్చు. పాలసీని జారీ చేసేటప్పుడు ప్రామాణిక సూచనల్ని తప్పక చేయాలి.

పాలసీదారులు మర్చిపోయిన పత్రాలను గుర్తుచేయడంలో బీమా కంపెనీలు సహాయం చేయాలి. ఆలస్యం లేకుండా క్లెయిమ్ పరిష్కారమయ్యేలా చూడాలి.

అరకొర పత్రాలు, సమర్పించిన డాక్యుమెంట్లలో తప్పులున్నాయన్న కారణంగా బీమా సంస్థలు క్లెయిమ్‌ల ఆలస్యం, తిరస్కరించడం చేయరాదు.

సాధారణంగా క్లెయిమ్‌కు కావాల్సిన పత్రాలేవి?

దవాఖాన బిల్లులు, రశీదులు
డిశ్చార్జి సమ్మరీలు
డాక్టర్ ప్రిస్క్రిప్షన్
ట్రీట్‌మెంట్ రికార్డులు
ఎక్స్-రేలు, రక్త నమూనాలు, ఇతరత్రా పరీక్షల నివేదికలు
క్లెయిమ్ ఫారం, పాలసీ కాపీ

**గుర్తుంచుకోండి..**

క్లెయిమ్ పరిష్కారంలో బీమా సంస్థ పనితీరు నిరాశాజనకంగా, అభ్యంతరకరంగా ఉంటే.. సదరు బీమా కంపెనీ ఫిర్యాదుల పరిష్కార విభాగానికి పాలసీదారులు ఫిర్యాదు చేయవచ్చు. ఈ ఫిర్యాదును అందుకున్న 15 రోజుల్లోగా బీమా సంస్థలు దాన్ని పరిష్కరించాల్సి ఉంటుంది. ఫిర్యాదు చేసినప్పుడు మీకు లభించే రశీదుతో అది ఏ దశలో ఉందన్నది కూడా పాలసీదారులు తెలుసుకోవచ్చు. తద్వారా మీ కైంప్లెంట్‌ను ట్రాకింగ్ చేయవచ్చు. ఒకవేళ బీమా సంస్థ సమాధానం మిమ్మల్ని సంతృప్తిపర్చకపోతే.. ఐఆర్‌డీఏఐ 'బీమా భరోసా' వెబ్‌సైట్‌ను కూడా సంప్రదించవచ్చు. అయినప్పటికీ న్యాయం జరుగలేదని భావిస్తే.. ఇన్సూరెన్స్ అంబుడ్స్‌మన్‌ను ఆశ్రయించవచ్చు.

# త్రైమాసిక ఫలితాలపై ఆధారం





మార్కెట్ పల్స్

దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. కొత్త ఏడాదిలో మదుపరులు పెట్టుబడుల ఉపసంహరణలకే పెద్దపీట వేస్తున్నారు. ఇటీవలి ఒడిదొడుకులు దీనికి రుజువు. ఈ క్రమంలోనే అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,844.20 పాయింట్లు లేదా 2.32 శాతం క్షీణించి 77,378.91 వద్ద నిలిచింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 573.25 పాయింట్లు లేదా 2.38 శాతం పతనమై 23,431.50 దగ్గర స్థిరపడింది. దీంతో ఈ వారం కూడా ట్రేడింగ్‌లో ఒడిదొడుకులకు ఆస్కారముందని మెజారిటీ నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) మూడో త్రైమాసికానికి (అక్టోబర్-డిసెంబర్)గాను ఆయా సంస్థలు ప్రకటించే ఆర్థిక ఫలితాలు మార్కెట్లను నడిపిస్తాయన్న అభిప్రాయాలూ ఉన్నాయి. ఇక డాలర్‌తో పోల్చితే అంతకంతకూ పడిపోతున్న రూపాయి మారకం విలువ.. మార్కెట్ లాభాలను ఆవిరిచేస్తున్నది. దీంతో రూపీ పెరిగితే మార్కెట్లకు కలిసిరానున్నది. అలాగే గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, విదేశీ మదుపరుల పెట్టుబడులు, ముడి చమురు ధరలు, అంతర్జాతీయ పరిణామాలూ ముఖ్యమే. కాగా, అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 23,100 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 22,800 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 23,800-24,100 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

**గమనిక..**

స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. వివిధ దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. కాబట్టి ఇక్కడ ఒడిదొడుకులు చాలా సహజం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. దీనికి మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించదు. ఎవరి పెట్టుబడులకు వారిదే పూర్తి బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్.

# పుస్తక సమీక్ష ఎ మానవత్వం జీవకారుణ్యం




ఆర్.సి.కృష్ణస్వామిరాజు కథలు మానవత్వపు పరిమళాలను వెదజల్లుతాయి. 21 కథలతో తాజాగా వెలువరించిన కథా సంపుటి 'జక్కదొాన' కూడా అలాంటిదే. 'జక్కదొాన' గొర్రెల కాపర్ల జీవితంతో ముడిపడింది. ప్రాణాలంటే మనుషులవి మాత్రమే కాదు.. మూగజీవాలవి కూడా అని ఈ కథ చాటుతుంది. ఎర్రమట్టి, పొట్టిగుట్టలు కథలు కూడా జీవకారుణ్యం ప్రధానంగా సాగుతాయి. మనిషి ఏ రంగంలో రాణించాలన్నా విద్యావంతుడై ఉండాలి. 'బుడబుక్కల బంగారుతల్లి', 'ఫుల్‌మీల్స్', 'గోల్కొండ చూసొద్దాం, రారండి!!' కథలు మనిషి ఎదగడానికి చదువు ఎంతో అవసరమనే విషయాన్ని వెల్లడిస్తాయి. మంచిపని కోసం ఒక్కరు ఒక్క అడుగు ముందుకు వేస్తే సమాజం వారి వెన్నంటి నిలుస్తుందని 'రైట్%ా% రైట్', 'నగరి ముక్కు', 'తొలి అడుగు' కథలు తేటతెల్లం చేస్తాయి. 'డిపాజిట్', '%బా% బోర్డు' కథల్లో నాయికలు స్త్రీలు అన్ని రంగాల్లో రాణించగలరని స్ఫూర్తినిస్తారు. 'డబ్బు పాపిష్టిది' కథలో అత్యాధునిక వసతులతో హాస్పిటల్ కట్టి అప్పులపాలై ప్రాణాల మీదికి తెచ్చుకున్న వైద్యుడి జీవితాన్ని ఆర్ద్రంగా ఆవిష్కరించారు. ఇది ధనవంతుల జీవితాల్లో రెండో పార్శ్వాన్ని కండ్లకు కడుతుంది.'అంజేరమ్మ కనుమ' బైక్‌లు నడిపేవాళ్లు హెల్మెట్ తప్పకుండా ధరించాలనే సందేశాన్ని ఇస్తుంది. 'జక్కదొాన' కథల నేపథ్యం చాలావరకు తిరుపతి, పుత్తూరు పరిసర ప్రాంతాలే అయినప్పటికీ, ఇవి అన్ని ప్రాంతాల వారికీ దయ, కరుణ, ప్రేమ, జీవితంపట్ల, సమాజంపట్ల బాధ్యతల ఆవశ్యకతను తెలియజేస్తాయి.

# స్మార్ట్‌ఫోన్‌తో.. క్లిక్! క్లిక్! క్లిక్!



ఒక దశాబ్ద కాలం కిందివరకూ.. మనం ఏ టూర్‌కి వెళ్లినా ఓ చిన్న కెమెరాను వెంట తీసుకెళ్లేవాళ్లం. అది డిజిటల్ కెమెరా లేదంటే, రీల్ కెమెరానో అయి ఉండేది. ఇంటికి వెళ్లాక వాటి మెమరీ కార్డ్స్‌లోంచి కంప్యూటర్‌లోకి ట్రాన్స్‌ఫర్ చేసుకుని.. వాటిని ప్రింట్ చేయించుకునే వాళ్లం. అలా.. ఆ టూర్‌కు సంబంధించిన అందాలను, అనుభూతులను భద్రపర్చుకునేవాళ్లం. కానీ, స్మార్ట్‌ఫోన్‌ల రాకతో పరిస్థితి మారిపోయింది. ఇప్పుడొస్తున్న ప్రతి స్మార్ట్‌ఫోన్‌లో.. మంచిమంచి కెమెరాలు ఉంటున్నాయి. దీనివల్ల మనకి వేరేగా కెమెరా వెంట పెట్టుకెళ్లే అవసరం లేకుండాపోయింది. చేతిలో ఒక మంచి స్మార్ట్‌ఫోన్ ఉంటే చాలు.. మనకి నచ్చినట్టు ఫొటోలు తీయొచ్చు. దాంతో ఇప్పుడు చాలామంది ఫొటోగ్రఫీని ఒక హాబీగానూ ఎంచుకుంటున్నారు. అయితే, ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్‌లా ఫొటోలు తీయాలంటే.. కొన్ని టిప్స్ పాటించడం అవసరం. మరి ఇంకా లేట్ చేయకుండా ఆ టిప్స్ ఏంటో నేర్చేసుకుందాం.

1. లైటింగ్: ఫొటోలో 'లైటింగ్' కీలకపాత్ర పోషిస్తుంది. సాధ్యమైనంత వరకు సహజ కాంతిలోనే ఫొటోలు తీసేందుకు ప్రయత్నించండి. సూర్యోదయం లేదా సూర్యాస్తమయం సమయంలో తీసిన ఫొటోలు.. అందమైన నారింజ రంగులో అదిరిపోతాయి.

2.ఫోకస్: మొబైల్ కెమెరాతో ఫొటో తీసేటప్పుడు.. ఫోకస్‌ను సరిగ్గా సెట్ చేయడం చాలా ముఖ్యం. మీ సబ్జెక్ట్ (దేన్నయితే ఫొటో తీస్తున్నారో)పై టచ్‌చేస్తే.. ఆటోమేటిక్‌గా ఫోకస్ అయిపోతుంది. ఇది ఫొటోను స్పష్టంగా వచ్చేలా సహాయపడుతుంది.

3.స్టెబిలిటీ : మీరు ఫొటో తీసేటప్పుడు మీ స్మార్ట్‌ఫోన్ కదలకుండా ఉండాలి. లేకుంటే, ఫొటోలు షేక్/బ్లర్ అవుతాయి. ఇందుకోసం ఫోన్‌ను రెండు చేతులతో గట్టిగా పట్టుకుని ఫొటో తీయండి. అవసరమైతే ట్రైపాడ్‌ను వాడండి.

4.క్లియర్‌గా: మీ ఫొటోల్లో ప్రధాన సబ్జెక్ట్ స్పష్టంగా ఉండేలా చూసుకోండి. ఫ్రేమ్‌లో అనవసరమైన వ్యక్తులు, ప్రదేశాలు ఏవైనా ఉంటే.. అలాంటి డిస్టర్బెన్స్‌లను తొలగించండి.

5.అవసరమైతేనే.. ఫ్లాష్ : ఫ్లాష్ ఎప్పుడూ ఆన్‌లోనే ఉండాల్సిన అవసరంలేదు. ఫ్లాష్‌ను అనవసరంగా ఉపయోగిస్తే.. ఫొటోలు మెరుస్తున్నట్లు కనిపిస్తాయి. సాధ్యమైనంత వరకూ సహజసిద్ధమైన, పరిసరాల కాంతిపైనే ఆధారపడి ఫొటోలు తీయండి. అంతగా లైటింగ్ అవసరం అనుకుంటే.. సాఫ్ట్ గ్లో కోసం సెకండరీ లైట్ సోర్స్‌ని ఉపయోగించండి.

6.దగ్గరగా వెళ్లండి: స్మార్ట్‌ఫోన్ కెమెరాలు పట్టుకొని డిజిటల్ జూమ్ చేస్తే.. ఫొటోలో నాణ్యత తగ్గుతుంది. అందుకే.. జూమ్ చేయడానికి బదులుగా సబ్జెక్ట్‌కు దగ్గరగా వెళ్లి ఫొటోలు తీసేందుకు ప్రయత్నించండి.

7.మోడ్: హై డైనమిక్ రేంజ్ మోడ్.. మీ ఫొటోలను మరో మెట్టు ఎక్కిస్తుంది. మామూలుగా ఫొటో తీస్తే.. ఎండ ప్రదేశాలు ఎక్కువ ప్రకాశవంతంగా, నీడలో ఉండేవి చీకటిగా కనిపిస్తాయి. ఈ సమస్యకు.. %ఎణ=% మోడ్ పరిష్కారం చూపుతుంది. ప్రకృతి దృశ్యాలు, అధిక కాంట్రాస్ట్ ఉండే దృశ్యాల కోసం దీన్ని ఉపయోగించండి.

8.స్టోరీ చెప్పండి: మీరు తీసే ఒక్కో ఫొటో.. ఒక్కో కథ చెబుతుందని గుర్తించి.. ఫొటోలు తీసుకోండి. మీరు చెప్పాలనుకుంటున్న కథనం.. ఆ ఫొటోల్లో ప్రతిబింబించేలా చూసుకోండి. ఆ పరిసరాలు.. అక్కడి భావోద్వేగాలు, మానసిక స్థితిని చెప్పేలా మీ షాట్‌ను కంపోజ్ చేయండి. అప్పుడు మీ ఫొటోలు.. మరింత ఆసక్తికరంగా కనిపిస్తాయి.

9.ప్రాక్టీస్‌తో పర్‌ఫెక్ట్: ఫొటోలు మరింత పర్‌ఫెక్ట్‌గా రావాలంటే.. మరిన్ని ఎక్కువగా ఫొటోలు తీయండి. ఫోన్‌ను చేతపట్టుకొని రోజూ ప్రాక్టీస్ చేస్తుండండి. వివిధ యాంగిల్స్, లైటింగ్ షేడ్స్‌ను ట్రై చేస్తూ.. మీ స్కిల్స్ మెరుగుపర్చుకోండి. మొదట్లో ఈ టిప్స్ పాటించడం కొంచెం కష్టంగా అనిపించినప్పటికీ, కొద్దికాలానికి అలవాటు అవుతాయి. మీ క్రియేటివిటీకి అనుగుణంగా ఈ టిప్స్‌ను కలిపి కొత్త తరహా ఫొటోలు సృష్టించండి! మీ స్మార్ట్‌ఫోన్స్‌తో మంచి ఫొటోలు తీసుకోవడానికి.. ఈ చిట్కాలు మీకు సహాయపడతాయని ఆశిస్తూ..

ఎడిటింగ్

ఎడిటింగ్‌తో ఫొటోలు మరింత ఆకర్షణీయంగా కనిపిస్తాయి. ఫొటోలు తీసిన తర్వాత.. ఎడిటింగ్ టూల్స్ ఉపయోగించి లైటింగ్, కాంట్రాస్ట్‌తోపాటు రంగులను మెరుగుపరచండి. ఇందుకోసం వంటి యాప్‌లు వాడండి. ఆడెపు హరికృష్ణ.

## భూ కేంద్రంలో మరో పొర

# ఆ రహస్య నిర్మాణం ఏమై ఉంటుంది?

### ఆధారాలు దొరికాయన్న ఆస్ట్రేలియా సైంటిస్టులు




భూమి అనేక పొరలతో కూడిన అంతుబట్టని అద్భుత నిర్మాణం. అత్యంత సంక్లిష్టమైన ఈ నిర్మాణాన్ని సైంటిస్టులు ప్రధానంగా నాలుగు (క్రస్ట్, మాంటెల్, ఔటర్ కోర్, ఇన్నర్ కోర్) పొరలుగా విడగొట్టారు. నాలుగు కాదు..ఐదో పొర కూడా ఉందని గత కొంత కాలంగా ఆస్ట్రేలియన్ నేషనల్ యూనివర్సిటీ సైంటిస్టులు చెబుతున్నారు. అయితే ఇందుకు సంబంధించి శాస్త్రీయ ఆధారాలు లభ్యమయ్యాయని వారి పరిశోధన పేర్కొన్నది. 'జర్నల్ ఆఫ్ జియోగ్రఫికల్ రీసెర్చ్' ప్రచురితమైన కథనం ప్రకారం, భూమి పొరల్లో కేంద్ర భాగమైన 'ఇన్నర్ కోర్'లో అదనంగా మరో పొర ఉందని శాస్త్రవేత్తల పరిశోధన చెబుతున్నది. ఇన్నర్ కోర్ లోతుల్లో ఉన్న మరో పొర ఇనుము-నికెల్ లోహ మిశ్రమంతో కూడి ఉందని గుర్తించారు. భూకంపం సంభవించాక.. శక్తి తరంగాలు, భూకంప తరంగాలు భూమిలో ఎలా ప్రయాణిస్తున్నాయన్న దానిపై సైంటిస్టులు అధ్యయనం చేస్తున్నారు. ఈ తరంగాలు వేర్వేరు దిశల్లో వేర్వేరు వేగాలతో పయనిస్తున్న సంగతిని గుర్తించారు. అంతర్గత కేంద్రం (కోర్)లో ఒకటికి బదులు రెండు పొరలు ఉండటం వల్లే ఇది సాధ్యమవుతుందని సైంటిస్టులు చెబుతున్నారు. మానవులు సహా జంతు జీవ జాలమంతా నివసిస్తున్న బయట పొరను 'క్రస్ట్'గా పిలుస్తారు. దీని కింద ఉన్నది 'మాంటిల్'. ఇక భూమి కేంద్ర భాగాన్ని 'కోర్'గా పేర్కొన్నారు. దీనిని ఇన్నర్, ఔటర్..అనే రెండు భాగాలుగా విడగొట్టారు. భూ అయస్కాంత శక్తి ఇక్కడి నుంచే ఉత్పత్తి అవుతున్నది.

# కళకు పెట్టిన..కోటగోడ




తెలంగాణ, దక్కన్ కళారంగానికి విశేష సేవలు అందించిన జగదీశ్ మిట్టల్ జనవరి 7న తన వందో ఏట హైదరాబాద్‌లో కన్నుమూశారు. ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్‌కు చెందిన ఆయన 1925, సెప్టెంబర్ 16న ఉత్తరాఖండ్‌లోని ముస్సోరీలో జన్మించారు. 1950లలో హైదరాబాద్ వచ్చి స్థిరపడ్డారు. పదో ఏట ప్రారంభమైన కళారూపాల సేకరణ దాదాపు 9 దశాబ్దాలపాటు అంటే ఆయన తుదిశ్వాస విడిచే వరకు కొనసాగింది. తెలంగాణ కళారూపాలకు ఆయన అంతర్జాతీయంగా గుర్తింపు తెచ్చిపెట్టారు. రాయల్ కోర్ట్ పెయింటింగ్‌లు, స్కెచ్‌లు మొదలుకొని తెలంగాణ స్క్రోల్ పెయింటింగ్ (కుల పురాణాల చిత్ర పటాలు), చేర్యాల నకాషా చిత్రాలు, బిద్రీ కళాఖండాలు, కరీంనగర్ ఫిలిగ్రీ, చేనేత డిజైన్స్‌తో పాటు బహమనీ, కుతుబ్ షాహీ, అసఫ్‌జాహీ కాలపు పెయింటింగ్‌లు, ఇత్తడి, రాగి, కంచు, వెండి, బంగారు, కళాఖండాలు, చారిత్రక ప్రాధాన్యం గల వస్తువులను దాదాపు 3 వేల వరకు సేకరించి మ్యూజియం ఏర్పాటుచేశారు. కళారంగానికి ఆయన చేసిన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 1990లో 'పద్మశ్రీ' పురస్కారంతో గౌరవించింది. మిట్టల్ 1960, 70లలో చేర్యాల కళాకారులను గుర్తించి ప్రోత్సహించారు. ఇక్కడి చేనేత కళాకారుల డిజైన్, పెంబర్తి కళలను గుర్తించి ప్రచారం చేశారు. స్క్రోల్ పెయింటింగ్స్ గొప్పతనాన్ని, ప్రాముఖ్యాన్ని వివరిస్తూ అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంగ్లిష్ లో అనే ప్రామాణిక గ్రంథాన్ని రాసి ప్రచురించారు. 'దక్కన్ పెయిటింగ్'తో పాటు పలు ఇతర పుస్తకాలు రాశారు. 1954లో 'భారతీయ కసిదా' అనే పుస్తకాన్ని సహ రచయితగా చేశారు. జగదీశ్ మిట్టల్ సేకరణలో చేరియాల్ స్క్రోల్ పెయింటింగ్ గురించి గొప్పగా చెప్తారు. మూడడుగుల వెడల్పు, 30 అడుగుల పొడవైన స్క్రోల్ పెయింటింగ్ అయిన ఇది 1625 నాటిది. దీనిపై మార్కండేయ ముని, భావన రుషి చిత్రాలు నకాషీలుగా చెక్కి ఉన్నాయి. దీనిని ఆయన కునపులి వారి వద్ద కేవలం రూ. 500కు కొనుగోలు చేశారు. దీని వెనక కూడా ఓ కథ ఉన్నది. ఈ పాతబడిన స్క్రోల్ పెయింటింగ్‌ను వారు జల విసర్జన చేయాలని అనుకుంటున్న వేళ వారికి రూ. 500 ఇచ్చి మిట్టల్ దానిని కొనుగోలు చేశారు. ఇప్పుడు దీని ఖరీదు కోట్లలో ఉంటుంది. అలాగే, ప్రముఖ పహాడీ చిత్రకారుల్లో ఒకరైన నైన్సుఖ్ నుంచి ఆరు పెయిటింగ్‌లను కొనుగోలు చేశారు. మిట్టల్ తన భార్య కమలతో కలిసి దేశంలోని వివిధ పత్రికలు, మ్యాగజైన్లకు భారతీయ కళలోని వివిధ అంశాలపై ఎన్నో వ్యాసాలు రాశారు. భారతీయ కళ, వారసత్వ పరిరక్షణ, ప్రోత్సాహానికి వీరు చేసిన కృషి అమోఘం. ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ వ్యవస్థాపక సభ్యుడైన మిట్టల్ దేశంలోని పలు మ్యూజియంలు, వర్సిటీలు, న్యూయార్క్‌లోని మెట్రోపాలిటన్ మ్యూజియంలో భారతీయ కళలు, పెయిటింగ్‌లు, హస్తకళలు, జానపద కళారూపాలపై ఎన్నో ఉపన్యాసాలు ఇచ్చారు. లండన్, లాస్ ఏంజెలెస్, చికాగో తదితర నగరాల్లో కళపై ఉపన్యాసాలు ఇచ్చారు. అగర్వాల్ సమాజ్ కళారత్న పురస్కారం, సనాతనధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారం, యుధ్వీర్ అవార్డు, ఏపీ ప్రభుత్వం నుంచి 2006లో జీవితకాల సాఫల్య పురస్కారం అందుకున్నారు. అలాగే, ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్స్ కల్చరల్ హెరిటేజ్ (ఇంటాచ్) వ్యవస్థాపక సభ్యుడిగా, తంజావూరులోని సౌత్‌జోన్ కల్చరల్ సెంటర్ పాలక మండలి సభ్యుడిగానూ పనిచేశారు. మిట్టల్ మ్యూజియంలో 50 శాతం వరకు మినియేచర్ పెయింటింగ్స్, డ్రాయింగ్‌లు ఉన్నాయి. మ్యానుస్క్రిప్ట్‌లు, ఇస్లామిక్ కాలిగ్రఫీ, జానపద, సంప్రదాయ కంచు విగ్రహాలు, బొమ్మలు, టెర్రకోట వస్తువులు, దారు శిల్పాలు. దంతపు బొమ్మలు, గాజు వస్తువులు వంటి కళాత్మక చిత్రాలు ఉన్నాయి. అలాగే, క్రీ.పూ. ఒకటో శతాబ్ది నాటి ప్రాచీన కళారూపాలు మొదలుకొని మొఘల్, దక్కన్ పెయింటింగ్స్ వరకు ఉన్నాయి. 2015లో న్యూయార్క్‌లోని మెట్రో పాలిటన్ మ్యూజియం ఆఫ్ ఆర్ట్ సుల్తాన్స్ ఆఫ్ దెక్కన్ ఇండియా, 1500-1700 వెల్త్ అండ్ ఫాంటసీ పేరుతో ఏర్పాటుచేసిన ప్రదర్శనలో మిట్టల్ కళాఖండాలు ప్రదర్శించారు. మిట్టల్-కమల దంపతులు భారత్‌కే కాదు, ప్రపంచం నలుమూలల ఉన్న ప్రముఖ ఆర్ట్ కలెక్టర్లు, చరిత్ర పరిశోధకులకు సుపరిచితమే. అమెరికా మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెన్నడీ సతీమణి జాక్వెలిన్ కెన్నడీ, ప్రముఖ చరిత్రకారుడు డాల్రింపుల్ వంటి వారు హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని మిట్టల్ ఇంటిని సందర్శించారు. మిట్టల్ దంపతులు వుడ్ కట్, ఎంబ్రాయిడరీలో కూడా కృషిచేశారు. కనుమరుగవుతున్న బాతిక్ కళకు సహకారమందించారు. వీరి చిత్రాలు సాలార్జంగ్ మ్యూజియం హైదరాబాద్, వారణాసిలోని భరత్ కళాభవన్, న్యూఢిల్లీలోని నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడరన్ ఆర్ట్‌తో సహా వివిధ మ్యూజియంలలో కనిపిస్తాయి. కళల పట్ల ఉన్న ప్రేమతో మిట్టల్ తన ఇంటినే మ్యూజియంగా మార్చేశారు. ప్రస్తుతం దీనిని ఆయన మనుమడు, మనుమరాలు చూసుకుంటున్నారు. ఇతర మ్యూజియంల మాదిరిగా కాకుండా, దీన్ని సందర్శించడానికి ప్రత్యేక పద్ధతి ఉన్నది. ముందే అపాయింట్‌మెంట్ తీసుకోవాల్సి ఉంటుంది. సందర్శకులకు వారి సేకరణ మొత్తం చూపరు. నిర్ణీత రోజున వారికి ఆసక్తిగల వాటినే అందుబాటులో ఉంచుతారు. ప్రతి కళాఖండానికి మిట్టల్ వ్యాఖ్యానం ఉంటుంది. వాటిలో ప్రతి ఒక్క కళాఖండానికి ఒక కథ ఉంటుంది. ఇండియన్ పెయింటింగ్, టెక్స్‌టైల్స్ స్టడీస్ అంశంపై 2025 జనవరి 9 నుంచి 11 వరకు 3 రోజుల అంతర్జాతీయ సెమినార్ నిర్వహించడానికి సన్నాహాలు చేస్తూనే మిట్టల్ మరణించారు. అంతకు 13 ఏండ్ల ముందే ఆయన భార్య కమల మృతి చెందారు. తెలంగాణ, దక్కన్ కళలు, సంస్కృతి, వారసత్వాన్ని రక్షించడానికి, ప్రోత్సహించడానికి జగదీశ్ మిట్టల్ చేసిన కృషి అనన్య సామాన్యం. మిట్టల్-కమల దంపతులు భారత్‌కే కాదు, ప్రపంచం నలుమూలల ఉన్న ప్రముఖ ఆర్ట్ కలెక్టర్లు, చరిత్ర పరిశోధకులకు సుపరిచితమే. అమెరికా మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెన్నడీ సతీమణి జాక్వెలిన్ కెన్నడీ, ప్రముఖ చరిత్రకారుడు డాల్రింపుల్ వంటి వారు హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని మిట్టల్ ఇంటిని సందర్శించారు.

# స్త్రీ అస్తిత్వ పోరాట దర్పణం




కొత్త ఏడాదిలోకి అడుగిడగానే చేతిలోకి తీసుకున్న ఒక కమ్మని కథలహారం డాక్టర్ వాణీ దేవులపల్లి 'నుమాయిష్.. మరికొన్ని కథలు'. నా లోని చదువరికి ఒక కొత్త ఉత్సాహాన్ని కలిగించింది. ఇందుకు 'నుమాయిష్' అనే ఉర్దూ పద ప్రయోగం ఒక కారణమైతే, ఆకర్షణీయమైన ముఖ'చిత్రం' మరో కారణం కావచ్చు. గురువర్యులు గిరిజా మనోహర్, కాత్యాయినీ రాసిన సమీక్షలు, రచయిత్రి వాణి ముందుమాటతో సమకాలీన సమాజానికి అద్దంపట్టిన 14 కథలతో కూడిన ఈ పుస్తకం ప్రతి పాఠకుడి మస్తిష్కానికి పదును పెడుతుంది. కథలను నా దృష్టికోణం నుంచి ఒక్కొక్కటిగా ఆస్వాదించాలనుకొని, కథను చదవడం, ఓ పేజీ తిరగేసి మరో పేజీలోకి దూరే లోపలే ఆ కథకు అతుక్కుపోవడం, ఆ కథ అయిపోయాకే తేరుకోవడం జరిగిందంటే ఆ కథల్లో కథనం, కథాబలం ఎంత మెండుగా వున్నాయో అర్థం చేసుకోవచ్చు. మొట్టమొదటి కథా సంకలనంతోనే గొప్ప రచనా శైలిని ప్రదర్శించి, వైవిధ్యమైన కథా వస్తువులను ఎన్నుకున్నారు వాణీ దేవులపల్లి. భిన్న నేపథ్యాలతో ఈ పుస్తకంలో ఉన్న 14 కథల్లో తెలంగాణ అస్తిత్వం, మధ్య తరగతి స్త్రీ అస్తిత్వ పోరాటం చాలా ప్రస్ఫుటంగా గోచరిస్తాయి. ఏ కథలోకి దిగినా అందులో పచ్చని పల్లెల నేపథ్యం, మన జీవితంలోకి మనమే తొంగి చూసుకున్న భావం తప్పకుండా కలుగుతుంది. మొట్టమొదటి కథ 'గురవయ్య సారు కానిగీ బడి' అమాంతం 50 ఏళ్ల కిందటి నా బాల్యాన్ని మోసుకొచ్చి ముందుంచిందంటే అతిశయోక్తి కానే కాదు. కథ ముగింపులోపు పాఠకుడు కన్నీరుకార్చక ఉండలేని కథ. ఒక స్త్రీపై మగవాడికుండే అపోహ, సొంత అక్క అనుబంధాన్ని కూడా అర్థంచేసుకోలేని ఒక తమ్ముడి మూర?త్వం, ఆడబిడ్డ ఆప్యాయత, అనురాగాలని జమా ఖర్చులతో బేరీజు వేసుకున్న ఆ తమ్ముడికి ఆప్యాయత, అనురాగాలంటే ఇవీ అని చూపిన అక్క ప్రేమ. ఇలా అక్క, భార్య తమ నిష్కల్మషమైన ప్రేమతో గోపాల్‌కి జ్ఞానోదయం కలిగించే రాగబంధాలు కథ ఆద్యంతం ఆసక్తికరం. 'తప్యాలచెక్క' కేవలం ఒక కథ కాదు, ఒక అబల వ్యథ. అలాగే, 'పనిమనిషి' మన మనసులను కదిలించే మరో కథ. ఇక 'నుమాయిష్'కథ కట్టి పడేస్తుంది. స్వచ్ఛమైన ప్రేమకు దర్పణంగా నిలిచే చిన్న కథ ఇది. ఈ కథా సంపుటికి నుమాయిష్ మరికొన్ని కథలు అని పేరు పెట్టడంలో ఎంతో ఔచిత్యం వుందనిపించింది. ఇందులోని ప్రతి కథా మధ్య తరగతి జీవితాల్లోని వాస్తవిక సన్నివేశాలకు ప్రతిబింబం లాంటిది. మహిళల జీవితం బయటకు అందంగా కనపడే 'నుమాయిష్' కాదని ప్రతినిత్యం ఒక సంఘర్షణ అని, ఒక త్యాగమని, ఒక సాహసమని తెలిపే వాస్తవ చిత్రాల సమాహారం ఈ పుస్తకం. దాదాపు అన్ని కథల్లో ప్రత్యేకంగా కనబడేది రచయిత్రి ఎంచుకున్న శైలి. ఏ కథకు, ఏ భావానికి ఏ రకమైన భాషను వాడి పాఠకులను మెప్పించాలో వాణికి బాగా తెలుసు. ఇవి మనం చదవాల్సిందే, చైతన్యం పొందాల్సిందే.

# గానలోలుని గీతమాల





తెలుగు సినిమా పాటల సంకలనాల విషయానికి వస్తే, ప్రధానంగా, అగ్రశ్రేణి హీరో హీరోయిన్లకు సంబంధించిన హిట్ సాంగ్స్ లేదా ఘంటసాల, సుశీల, జానకి, బాలు మొదలగు ప్రసిద్ధ గాయకులకు చెందినవి లేదా గీత రచయితలు, సంగీత దర్శకుల పాటలను సంకలనం చేస్తుండటం పరిపాటి. అలాంటి సంకలనాలలో పాటల వివరాలు చాలావరకు తప్పుల తడకలనే చెప్పాలి. దీనికి భిన్నంగా అలనాటి 'శ్రీకృష్ణ లీలలు' (1935) సినిమా మొదలుకొని 2013లో వచ్చిన ఆది శంకరాచార్య చిత్రం వరకు, అనగా 80 ఏండ్ల కాలంలో వచ్చిన తెలుగు సినిమాలలోని శ్రీకృష్ణునికి సంబంధించిన పాటలను అతి వ్యయప్రయాసలకోర్చి సేకరించి, 'బృందావనమది అందరిది' శీర్షికతో ఎస్.వి.నాగభూషణం ఒక అపురూప సంకలనం గ్రంథంగా ప్రచురించడం ముదావహం. శ్రీకృష్ణునికి సంబంధించి అన్నమయ్య, క్షేత్రయ్య, మీరాబాయి మొదలగు వాగ్గేయకారుల కృతులతో పాటు అనేక సినీ కవులు రాసిన శ్రీకృష్ణ సంబంధిత గీతాలను చేర్చి నిజంగానే పాటల బృందావనంగా అందించారు. సినిమాల కోసమే కాకుండా ప్రైవేటుగా వెలువడిన శ్రీకృష్ణుడి గీతాలు పద్యాలను చివరగా చేర్చారు. ఒక విధంగా శ్రీకృష్ణ 'గీత' విజ్ఞాన సర్వసం అని చెప్పవచ్చు. శ్రీకృష్ణగాన పిపాసులకు నిస్సంశయంగా ఈ పుస్తకం గీతామృతమే! ఈ పుస్తకంలో శ్రీకృష్ణుని పాటలతో పాటు ఆయా సినిమాలలోని ఛాయాచిత్రాలు చేర్చడం అదనపు ఆకర్షణ. 'తెలుగు సినిమాలలో శ్రీకృష్ణుడు'అనే అంశంపైన ఎవరైనా పరిశోధన ప్రారంభిస్తే ఈ పుస్తకం వారి పాలిట కల్పవృక్షమే అవుతుంది. ఈ పుస్తక రూపకల్పనలో సంకలనకర్త పడిన శ్రమ, తీసుకొన్న శ్రద్ధ, అణువణువున కనిపిస్తుంది. దీనికి సినీ విమర్శక భీష్మాచార్యుడనదగిన వి.ఏ.కె.రంగారావు ఆమోదిస్తూ రాసిన ముందుమాట పుస్తక విలువను తెలియజేస్తుంది. అయితే ఎంతో జాగ్రత్తతో రూపొందించిన ఈ సంకలన గ్రంథంలో చాలా ప్రాచుర్యం పొందిన సినీ శ్రీకృష్ణ గీతాలు చోటుచేసుకోకపోవటం కాస్త నిరాశే కలిగిస్తుంది. ఉదాహరణకు.. శ్రీకృష్ణ కృష్ణ కృష్ణా గోపాల బాలకృష్ణా (వీరాంజనేయ 1967), కన్నెల వలపు వెన్నలు దోచే కన్నయ్య (గోవుల గోపన్న 1968), కృష్ణయ్యా గడసరి కృష్ణయ్యా (సప్తస్వరాలు 1969), చిటుకు చిటుకుమంటు (మంచిబాబాయ్ 1978), అందాలొలికే నందకిషోరుడు బృందావనిలో వెలిశాడు (పిల్లజమీందార్ 1979), యమునా తీరాన రాధ మదిలోన కృష్ణుని ప్రేమకథ (గౌరవం 1980)%ా% ముఖ్యంగా పేర్కొనదగిన పాటలలో శరత్‌బాబు మాధవి నటించిన మూడు ముళ్ళబంధం (1980)లో సత్యం సంగీతంలో జానకి, శైలజ పాడిన సినారె గీతం 'రాధాకృష్ణయ్యా, ఇటు రారా కృష్ణయ్యా!' అలాగే 'దేవత' (1982) చిత్రంలో చక్రవర్తి సంగీతంలో సుశీల, శైలజ పాడిన 'అల్లరి కృష్ణుడు అందరి కృష్ణుడు, ఎవ్వరివాడమ్మా' పాటలో దేవకి యశోదలు కృష్ణుని కోసం ఆరాటపడిన తీరు వ్యక్తమైంది. ఈ పాటలన్నీ ఎంతో ప్రజాదరణ పొంది, ప్రాధాన్యం సంతరించుకొన్న కృష్ణుడి సంబంధిత గీతాలే! అలాగే శ్రీకృష్ణ విజయం, నా తమ్ముడు, అదృష్టవంతులు మొదలైన చిత్రాలలోని కొన్ని పాటలు చేర్చే అవకాశం లేకపోలేదు. 'రావమ్మా మహాలక్ష్మి' (ఉండమ్మా బొట్టూ పెడత) వంటి కొన్ని పాటలలో కృష్ణ శబ్దం తప్పితే సాహిత్యం వేరుగా ఉండటం వల్ల వీటిని చేర్చాల్సిన అవసరం అంతగా లేదు. ఈ మార్పులుచేర్పులు మలి ముద్రణ లో చోటుచేసుకుంటాయని ఆశించవచ్చు. శ్రీకృష్ణుని సేవించేవారు మొదలుకొని సినీ గీతాలను అభిమానించే ప్రతివారు కొని పదిలంగా దాచుకునే పుస్తకం ఇది.

# భానుమూర్తి మన ప్రాణ దీప్తి!










సూర్యుడు అనంత చైతన్య స్వరూపుడు. అఖండ శక్తి సమన్వితుడు. కాలాన్ని నడిపించేదీ, కాల గమనాన్ని శాసించేదీ ఆయనే. గూటిలోని గువ్వపిట్టను మేల్కొలిపేదీ, నిద్రపుచ్చేదీ ఆయనే. మనలో జఠరాగ్నిని రగిల్చేదీ, కడుపు నింపేదీ కూడా ఆ ప్రత్యక్ష దైవమే. చెట్టూ పుట్టా జనమూ జలమూ అన్నిటికీ భాస్కరుడే బలం. అంతెందుకు, అవతార పురుషుడైన రామచంద్రుడికే అలసిన వేళ ఆలంబన అయ్యింది అద్భుతమని చెప్పుకోదగ్గ ఆదిత్య హృదయం. భానుడు సాక్షాత్తూ వేద స్వరూపుడు అంటుంది మంత్రం. ఆయన అనుగ్రహం అక్షయం. అందుకే ఆయన కదిలితే పండుగ. ఆయన మరలితే పర్వం. పన్నెండు రాశుల్లోనూ సంచరించే సూర్యుడు ఇప్పుడు మకర రాశిలో ప్రవేశిస్తున్నాడు. ఆ సందర్భాన్నే మకర సంక్రాంతిగా ఊరూవాడా జరుపుకొంటుంది. ఆయన ప్రసాదమైన ధాన్యపురాశుల్ని ముంగిట నింపుకొని ఆనందపు హేలలో మునిగితేలుతుంది. కాలగతి ఉత్తరాయణ పుణ్యకాలంలోకి అడుగిడుతున్న వేళ.. ఆ అక్షయ మూర్తికి అక్షర నీరాజనమిది. సప్తాశ్వ రథ ఆరూఢుడై భానుడు కదలి వస్తుంటే తెలిమంచు తెరలు తీస్తుంది. ఇలాతలం ఆప్యాయంగా ఆహ్వానం పలుకుతుంది. భోగిమంట ధూపమేస్తుంది. కళ్లాపి చప్పుళ్లు జేగంటలు మోగిస్తాయి. సప్తవర్ణాల ముగ్గులు బంగారు కిరణాలతో జతకూడి, సంరంభ సమాయత్తం చేస్తాయి. గొబ్బిళ్లు, చిక్కుళ్లు, రేగిపళ్లు సవినయంగా స్వాగతాంజలి ఘటిస్తాయి. సంక్రాంతి పండుగ అచ్చంగా సూర్యుడి పండుగే. సకల శుభంకరుడూ, సర్వ మంగళుడూ అయిన సూర్యుడు మరిన్ని మంగళాలను కలిగించే కాలానికి ప్రారంభం ఇది. అందుకే ప్రకృతినీ, మనిషినీ మమేకం చేస్తూ వేడుక చేసుకుంటాం ఇప్పుడు. నిరంతర చైతన్యశీలి అయిన సూర్యభగవానుడు మకర రాశిలో ప్రవేశించి, తన రథ గమనాన్ని ఈ రోజు ఉత్తర దిశగా మళ్లిస్తాడు. ఉత్తర దిశకు కుబేరుడు అధిపతి. దిక్కుల్లో ఉత్తమైనదిగా దీనికి పేరుంది. అందుకే ఈ సమయం ఉత్తరాయణ పుణ్యకాలమైంది. ఈనాటి నుంచే దేవతలకు పగలు ప్రారంభమవుతుంది. ఇప్పటినుంచి దక్షిణాయనం ప్రారంభమయ్యే వరకూ వారికి ఉదయ సమయం. అందుకే ఈ నెలల్లో పండుగలు ఎక్కువ. ఆధ్యాత్మిక ఉపాసకులకు పరమోత్తమ కాలం. దేవతల అనుగ్రహం మెండుగా లభించే ఈ సమయాన భానుడు ప్రచండుడుగా వెలుగులు విరజిమ్ముతుంటాడు. అనంతవిశ్వం నుంచి ఆధ్మాత్మిక తరంగాలను ఆయన కిరణాల ద్వారా జనులందరిపైనా కురిపించి తరింపజేస్తాడు.

### ఆయన రాకపోతే అంతమే

సూర్యుడు కాల స్వరూపుడు. సమయమూ భానుడూ వేరు వేరు కాదు. ఆదిత్యుడు ఆలస్యంగా ఉదయించే కాలాల్లో గడియారాలను ఓ గంట వెనక్కి మళ్లించడాన్నీ, ఆయన తొందరగా వచ్చే సమయాన వాటిని మళ్లీ అదే గంట

వ ం ం ద ం క ం

జరపడాన్నీ పాశ్చాత్య దేశాల్లో మనం గమనిస్తున్నాం. అంటే సూర్యుడి రథ చక్రానికి సమాంతరంగా గడియారం ముళ్లు నడుస్తాయి. నడవాలి కూడా! ఎందుకంటే, మనలో జీవశక్తిని మేల్కొలిపే ఆయన కిరణ శక్తి లేకపోతే శరీరం ఎలా పనిచేస్తుంది? అలాగని ఒక్క రోజూ, ఒక్క నిమిషమైనా ఆయన ఆలస్యం చేసిన దాఖలాలూ కనిపించవు. ఆ విషయం సూర్యోదయ సూర్యాస్తమయ సమయాలను పరిశీలిస్తే తేటతెల్లం అవుతుంది. ఏడాదిలో ఒక రోజు ఒక చోట ఎన్నింటికి ఉదయించి, ఎన్నింటికి అస్తమిస్తాడో మళ్లీ అదే రోజు ఠంచనుగా అదే సమయానికి తూరుపు వేదిక మీద వెలుగుల పువ్వుగా వికసిస్తాడు. అంటే 2025 జనవరి 1వ తేదీన హైదరాబాద్‌లో సూర్యోదయం 6:46 గంటలకు అయితే, 2035, 2050 అయినా సరే జనవరి ఒకటో తేదీ సూర్యోదయం 6:46 గంటలకే ఉంటుంది. అలాగే అస్తమయమూ. ఆ రోజు 5:53 సూర్యాస్తమయం అయితే మళ్లీ జనవరి 1 ఎప్పుడు వచ్చినా అదే సమయానికి పడమటి రేవున పయనమైపోతాడు. అంత నిక్కచ్చిగా ఉండబట్టే కాలాలు సక్రమంగా సాగుతున్నాయి. పంటలు పండి మనుషుల ఆకలి తీరుతున్నది. అదే సూర్యుడు ఒక్క 3 రోజులు కనిపించకపోతే వాయు మండలంలోని జలం ఘనీభవించి మంచు తుపాను చెలరేగుతుంది. భూమి అంతా అమాంతంగా చల్లబడిపోయి సమస్త ప్రాణికోటి అంతరించిపోతుంది. నిరంతరం ప్రభవించే వెచ్చటి కిరణాలతో మనల్ని చల్లగా కాపాడుతున్నాడు కనుకనే ఆయన ప్రత్యక్ష నారాయణుడు. భారతీయులు, భారతదేశం లాంటి పదాల్లోనే ఇక్కడి ప్రజలకు సూర్యుడు అంటే ఎంతో ప్రీతి అన్న విషయం దాగి ఉంది. భా అంటే ప్రకాశం, వెలుగు అనే అర్థాలున్నాయి. రతము అంటే ప్రేమ, ప్రీతి, మక్కువ. అలాగే భరతుడు అంటే అగ్నిహోత్రుడు. అంటే సూర్యుడే. భారతీయులు అంటే వెలుగు పైన మక్కువ కలిగిన వారు అని అర్థం. వెలుగు మరోపేరు అఖిల విద్యలకున్ అంటుంది శాస్త్రం. విద్యల మీదా, ఇంకా లోతుకు వెళితే జ్ఞానం మీదా మక్కువ కలిగిన వారు భారతీయులు. అందుకే భారతదేశం జ్ఞానభూమి అయింది. ఆ వెలుగుకు ప్రత్యక్ష స్వరూపుడు సూర్యుడు. అందుకే మన దగ్గర సూర్యుడికి దివాకర్, ప్రభాకర్, భాను, రవి, భాస్కర్, సూర్య, ఆదిత్య, తేజస్వి, సవిత, మిత్ర, అర్క, మార్తాండలాంటి పేర్లు లెక్కకు మిక్కిలి ఉంటాయి. ప్రపంచ వ్మాయంలో సూర్యుడికి ఇన్ని పేర్లు మరెక్కడా కనిపించవు. అదీ భారతీయులకు భానుడి మీద ఉన్న ప్రీతి. మన దేశంలో ఇప్పటికీ సూర్యుడిని చూడనిదే భోజనం ముట్టని వాళ్లు ఉన్నారు. మన దగ్గర వేదకాలంలోనే భూమికి సూర్యుడి నుంచి ఉన్న దూరాన్ని సుస్పష్టంగా లెక్కవేశారు. భూమి నుంచి 14.98 కోట్ల కిలోమీటర్ల దూరంలో ఉన్న సూర్యుడి కిరణాల ప్రయాణ వేగం ఒక సెకనుకు 3 లక్షల కిలోమీటర్లు, అవి భూమిని చేరడానికి పట్టే కాలాన్ని 8 నిమిషాలుగా అంచనా కట్టారు ఖగోళ శాస్త్రవేత్తలు. ఇక్కడ భారతీయులు పరమ పవిత్ర గ్రంథంగా భావించే రామాయణంలోని ఓ విషయాన్ని చెప్పుకోవాలి. బాల్యంలో హనుమంతుడు నారింజ రంగులోని సూర్యుణ్ని చూసి పండు అనుకుని, తిందామనే ఉద్దేశంతో అక్కడికి ఎగిరి వెళ్లాడట. అందుకోసం ఆయన వెళ్లిన దూరాన్ని, 'యుగ సహస్ర యోజన పరభాను' అని తులసీదాస్ హనుమాన్ చాలీసాలో చెబుతారు. దీన్ని లెక్క కడితే 'యుగం.. 12000 ఏళ్లు, సహస్రం.. 1000, యోజనం.. 8 మైళ్లు, మైలు 1.6 కిలోమీటర్లు వెరసి దాదాపు 15 కోట్ల కిలోమీటర్లు. ఇది 'భూమి నుంచి సూర్యుడికి ఉన్న దూరం 14.98 కోట్ల కిలోమీటర్లు' అని శాస్త్రవేత్తలు చెబుతున్న లెక్కకు అటూ ఇటుగా సరిపోతుంది.

### నెలకో సూర్యుడు

సనాతన హైందవ సంప్రదాయంలో సూర్యోపాసనకు ప్రత్యేక స్థానముంది. పంచాయతనాల్లో సౌరం ఒక ఆరాధనా పద్ధతి. అందులో సూర్యుడే ప్రధాన దేవత.

'నమస్సవిత్రే జగదేకచక్షుషే జగత్ర్పసూతి స్థితినాశహేతవే
త్రయీమయాయ త్రిగుణాత్మధారిణే విరించి నారాయణ శంకరాత్మనే'

'జగత్తుకు నీవే కన్ను. సృష్టి స్థితి లయలకు కారకుడివి. సత్వ రజో తమో గుణాలూ నీలోనే ఉంటాయి. బ్రహ్మ విష్ణు మహేశ్వరుల సమైక్య మూర్తీ నమోస్తుతే' అంటూ ప్రార్థిస్తాం. భానుడు త్రిమూర్తుల సమైక్య రూపం కాబట్టే ప్రభాతంలో బ్రహ్మగా, మధ్యాహ్నం వేళ శివ స్వరూపుడిగా, సాయం సంధ్యలో విష్ణు రూపుడిగా కొలుస్తాం. భవిష్య, మార్కండేయ, బ్రహ్మాండ, విష్ణు పురాణాల్లో సూర్యమండల వర్ణన అద్భుతంగా ఉంటుంది. రామాయణ, మహాభారతాల్లో అనేక చోట్ల సూర్యుడి ప్రస్తావన కనిపిస్తుంది. ప్రశ్న, తైత్తరీయ, ఛాందోగ్య, బృహదారణ్యకాది ఉపనిషత్తులూ ఆయన్ను అమిత బలవంతుడిగా చూపించాయి. అసలు వేదమంతా కలుపుకొంటే సూర్యమండలమే. సూర్యుడి జననానికి సంబంధించి పురాణేతిహాసాల్లో పలు రకాల కథలు ఉన్నాయి. బ్రహ్మపురాణం ప్రకారం కశ్యప ప్రజాపతి, అదితి దంపతులకు సూర్యుడు జన్మించాడు. తల్లి కడుపులో ఉండగా సూర్యుడి వేడి వల్ల గర్భం విచ్ఛిన్నమవుతుంది. దైవానుగ్రహంతో ఆ గర్భం నుంచే సూర్యుడు ప్రభవించాడంటారు. అందుకే సూర్యుడిని మృతాండుడు, మార్తాండుడు అనే పేర్లతో పిలుస్తారు. సూర్యుడు ఒక్కడిగా కనిపించినా ఆయన చుట్టూ పెద్ద పరివారమే ఉంటుంది. ఏడు విభిన్న గణాలు ఉంటాయందులో. అందులో ద్వాదశ ఆదిత్యులు కూడా ఉన్నారు. మహాభారతం ప్రకారం.. వీళ్లంతా కశ్యప, అదితి సంతానమే. వీరి పేర్లు ధాత, మిత్ర, అర్యమ, ఇంద్ర, వరుణ, అంశు, భగ, వివస్వంత, పూష, సవిత, త్వష్ట, విష్ణు. వీళ్లు పన్నెండు మాసాల్లో సూర్యుడి శక్తిని పన్నెండు రకాలుగా భూమికి అందిస్తారు. ఇక మిగిలిన ఆరు గణాలు అప్సరస, రుషి, అసుర, సర్ప, యక్ష, గంధర్వులు. మొత్తంగా ఒక్కో సూర్యుడితో కలిసి వీళ్ల గణాల నుంచి ఒక్కొక్కరు ఒక్కో నెలను పరిపాలిస్తారు. ఆ కారణంగానే మాసాలు మారుతున్న కొద్దీ ప్రకృతితో మన అనుభూతీ విభిన్నంగా ఉంటుంది.

### సీతమ్మ మనసుకు మందు

పవళించే భువనాలను తన పావన కిరణ స్పర్శతో మేలు కొలుపుతాడు భానుడు. ఆయన సరిగ్గా కనిపించని రోజు శరీరాన్ని బద్ధకం ఆవరిస్తుంది. రోజులపాటు భానుడి ప్రతాపం తగ్గిందా అది కుంగుబాటుగానూ మారుతుంది. అమెరికాలాంటి దేశాల్లో చలికాలంలో ప్రతి 10 మందిలో నలుగురిని మానసికమైన దిగులు ఆవరిస్తున్నదని అమెరికన్ సైకియాట్రీ అసోసియేషన్ ఒక అధ్యయనంలో వెల్లడించింది. అంతేకాదు తీవ్రమైన కుంగుబాటు, బైపోలార్ డిజార్డర్‌లాంటి సమస్యల బారిన పడుతున్న వారి సంఖ్యా తక్కువేం కాదు. ఐరోపా దేశాల్లోనూ ఈ సమస్య పెద్ద స్థాయిలోనే కనిపిస్తుంది. సూర్యరశ్మి సరిగ్గా సోకకపోతే శరీరంలో మెలటోనిన్, సెరటోనిన్ హార్మోన్ల స్థాయుల్లో తేడా రావడమే దీనికి కారణం. ఇవి నిద్రను, మనసుని ప్రభావితం చేస్తాయి. ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు సూర్యరశ్మి లేదా అంతకు సమానమైన కాంతి కలిగిన ప్రత్యేక లైట్లతో దీనికి 'లైట్ థెరపీ' అనే చికిత్స చేస్తారు. మొత్తంగా చెప్పాలంటే మానసిక సమస్యలకూ సూర్యుడే మందు. ఈ విషయం రామాయణంలో సీత విషయంలోనూ కనిపిస్తుంది. సీతను క్షోభకు గురిచేయాలని భావిస్తాడు రావణుడు. రామలక్ష్మణుల మాయా తలలను తెచ్చి, యుద్ధంలో చంపానంటూ ఆమె ముందుంచుతాడు. వాటిని చూసి కంపించిపోతుంది సీత. తీవ్ర దుఃఖితురాలైన ఆమెతో అసలు నిజాన్ని చెబుతుంది విభీషణుడి కూతురు. అది అబద్ధమని తెలిసినా ఆమె దిగ్భ్రమ నుంచి బయటికి రాలేకపోతుంది. ఆ శోకం నుంచి విముక్తి పొందేందుకు ధ్యానంలోకి వెళుతుందామె. ప్రభాకరుడిని ఆశ్రయించు అంటూ మది నుంచి వచ్చిన సూచనతో సూర్యుడికి నమస్కారం చేస్తుంది. ఆ విధంగా కుంగుబాటు నుంచి బయటపడిందట. అంతేకాదు, అవసరమైనప్పుడు అనన్య సామాన్యమైన బలాన్నీ సూర్యుడు అందిస్తాడు. అజ్ఞాత వాసంలో ఉన్నప్పుడు ద్రౌపదిని చూసి మోహిస్తాడు కీచకుడు. ఏదో ఒక సాకుతో తన మందిరానికి రప్పించుకుంటాడు. అక్కడికి వెళ్లవలసిన తప్పని పరిస్థితి ఏర్పడ్డప్పుడు సూర్యుడికి నమస్కారం చేసుకుంటుంది ద్రౌపది. అప్పుడు తన గణాల్లోంచి ఓ రాక్షసుడిని ఆమె వెంట అదృశ్య రూపంలో పంపుతాడు ప్రత్యక్ష నారాయణుడు. అంతే కీచకుడు ద్రౌపది చేయి పట్టుకోగానే చప్పున దూరి తన పని పూర్తిచేస్తాడు. మహా బలవంతుడిగా పేరున్న కీచకుడు కూడా ద్రౌపది చేయి విదల్చగానే ఆమడదూరంలో ఎగిరిపడి, వణికి పోతాడు.

### సూర్యకాంతికీ బీఎంఐకీ సంబంధం

సూర్యకాంతికీ, మనం ఎత్తుకు-వయసుకు తగ్గ బరువు ఉండటానికీ సంబంధం ఉందని కొన్ని అధ్యయనాలు నిరూపిస్తున్నాయి. బాడీమాస్ ఇండెక్స్ (బీఎంఐ)గా పిలిచే ఇది చాలా కోణాల్లో మనం ఎండలో ఉండటం మీద ఆధారపడుతుంది. విటమిన్-డి అన్నది జీవక్రియ (మెటబాలిజం) బాగా జరగడానికి, తిన్న ఆహారంలోని క్యాలరీలు ఖర్చు అవ్వడానికి తోడ్పడుతుంది. విటమిన్-డి లోపం ఉన్న పిల్లల్లో జీవక్రియావేగం మందగించి ఊబకాయం తలెత్తుతున్నదట. మన శరీరంలోని లెప్టిన్ అనే హార్మోన్ ఆకలి లేదా, కడుపు నిండిన భావనలను నియంత్రిస్తుంది. ఇది సక్రమంగా విడుదలై పనిచేయడానికి సూర్యకాంతి సహకరిస్తుంది. ఉదయ, సాయంత్రాల్లో ఎండలో ఉండటం వల్ల బరువు నియంత్రణలో ఉండటం, గుండెజబ్బులు వచ్చే అవకాశం తగ్గడాన్ని జంతువుల మీద చేసిన వివిధ ప్రయోగాల్లో గుర్తించారు. రోగనిరోధక శక్తిని పెంచేందుకు సూర్యరశ్మి ఎంతగానో సహకరిస్తుంది. మెదడు ఏకాగ్రంగా పనిచేయడానికీ, మనసు ఆహ్లాదంగా ఉండటానికీ ఇదే కీలకం. శరీర గాయాలను మాన్పడంలోనూ ఎండ ప్రధాన పాత్ర పోషిస్తుంది. రుమటాయిడ్ ఆర్థ్రైటిస్, ఆస్తమాలాంటి ఎముక, శ్వాస సంబంధ వ్యాధుల నివారణకూ ఇది ఎంతగానో తోడ్పడుతుంది. ఇన్ఫెక్షన్లను దరిచేరనీయకుండా చేయడమే కాదు, మనలోని రకరకాల హార్మోన్లను నియంత్రణలో ఉంచేందుకూ ఇది మూలంగా పనిచేస్తుంది. అందుకే 'ఆరోగ్యం భాస్కరాధిచ్ఛేత్' అంటుంది శాస్త్రం. సూర్యుడు నమస్కార ప్రియుడు. ఆ కారణంగానే ఆరోగ్యం కోసం సూర్య నమస్కారాలను సూచిస్తుంది యోగ శాస్త్రం. సూర్య నమస్కారాలు మొత్తం 12 ఆసనాల సమాహారం. ఇందులో ప్రణామాసనంతో పాటు హస్త ఉత్థానాసనం, పాదహస్తాసనం, పర్వత, భుజంగాసనాల్లాంటివి ఉంటాయి. వీటన్నిటికీ ద్వాదశాదిత్యులకు సంబంధించిన మంత్రాలూ ఉంటాయి. అవి చదవడం, చదవకపోవడం అన్నది వ్యక్తిగత ఇష్టం. ఇక, ఉచ్ఛ్వాస నిశ్వాసలను సమన్వయం చేసుకుంటూ ఈ నమస్కారాలు చేయాలి. రక్తశుద్ధికి, రక్తప్రసరణ బాగా జరగడానికి, బరువు నియంత్రణలో ఉండటానికి, థైరాయిడ్, థైమస్‌లాంటి వివిధ గ్రంథులు సక్రమంగా పనిచేయడానికీ ఇవి బాగా ఉపకరిస్తాయి. వీటిలో ఒక్కొక్క ఆసనానికీ ఒక్కొక్క ప్రయోజనం ఉంటుంది. ఉదాహరణకు చేతులు పైకెత్తి వెనక్కి వంగి చేసే హస్త ఉత్థానాసనం వల్ల వెన్ను బలంగా అవుతుంది, నడుము నొప్పులు రావు. అలాగే నడుము వంచి అరచేతులతో పాదాలను పట్టుకునే పాదహస్తాసనం వల్ల గుండెకు రక్తం బాగా సరఫరా అవుతుంది. మైగ్రెయిన్, బీపీలాంటివి నియంత్రణలో ఉంటాయి. పెరిగే పిల్లలు వీటిని సాధన చేస్తే శరీరం దృఢంగా తయారవుతుంది.

### అక్షయ మూర్తి

జగత్తుకు మూలకర్తా, పోషకుడూ అయిన సూర్యనారాయణ మూర్తి అనుగ్రహం అక్షయం. అది మనకు పురాణేతిహాసాల్లో పలు సందర్భాల్లో ప్రస్ఫుటం అవుతుంది. మహాభారతంలో పాండవుల వనవాస ఘట్టంలో అలాంటి కరుణామృత ధార దర్శనమిస్తుంది. కుంతీ పుత్రులు, పరివారంతో కలిసి అడవులకేగినప్పుడు వాళ్ల వెంట రుషి ముని గణం కూడా బయల్దేరుతుంది. 'అయ్యో నేనే రాజ్యాన్ని వదిలి, కుటుంబంతో కలిసి కానలకు పోతున్నాను. మేమంటే ఏదో కందమూలాలు తిని జీవిస్తాం. మిమ్మల్ని నేనెలా పోషించగలను. అయినా ఈ రాజ్యానికి రాజు దుర్యోధనుడు మీరు ఆయనతో ఉండాలి కదా' అంటాడు ధర్మరాజు. 'మాకు పదవులతో పనేం ఉంది. ధర్మం వెంటే ఉంటాం, ధర్మం గెలవడం కోసం తపస్సు చేస్తాం' అని వాళ్లూ పాండవులతో పాటు కదిలారు. ఆ సందర్భంలోనే ధర్మరాజు సూర్యుణ్ని ఉపాసిస్తాడు. ఆయన అవసరాన్ని గ్రహించి, అద్భుతాలకే అద్భుతం అయిన 'అక్షయ పాత్ర'ను ప్రసాదిస్తాడు భానుడు. ఏ పదార్థం ఎంత కావాలన్నా ఇస్తూ, వేల మంది ఆకలి తీర్చే ఆ అమృతభాండం ఆయన అపార కరుణకు నిదర్శనం. అంతెందుకు, రోజుకు పన్నెండు బారువుల బంగారాన్నిచ్చే 'శమంతక మణి'ని సత్రాజిత్తుకు వరంగా ఇచ్చిందీ ఆదిత్యుడే. అందుకే ఆయన అక్షయమూర్తి. ప్రత్యక్షనారాయణుడిని ఉపాసిస్తే జయం, అక్షయ శుభం కలుగుతుందన్నది వేదవాక్కు.

**ఆదిత్యహృదయం పుణ్యం సర్వశత్రువినాశనమ్**
**జయావహం జపేన్నిత్యమక్షయం పరమం శివమ్**

అంటుంది ఆదిత్య హృదయంలోని మరో శ్లోకం. శాస్త్ర పరంగా జయం అంటే%ూ% ధర్మ, అర్థ, కామ, మోక్షాలన్నిటా సంపూర్ణత్వాన్ని పొందడం. అలాంటి విజయవంతమైన జీవితాన్ని ప్రసాదించమని ఆ ప్రత్యక్ష నారాయణుడిని ఈ పండుగ వాకిట వేడుకుందాం%ూ% సూర్య నారాయణా వేద పారాయణా అంటూ మనస్ఫూర్తిగా పాడుకుందాం!

### తేజోమయం ఆదిత్య హృదయం

శ్రీరామచంద్రుడు రావణాసురుడితో యుద్ధంలో ఉన్నాడు. ఈయన అవతార పురుషుడైతే ఆయన తపోసంపన్నుడు. అనేక వరాలు పొందినవాడు. అందుకే, యుద్ధ సమయంలో దెబ్బ తిన్నా మళ్లీ మళ్లీ బలం పుంజుకుని తిరిగి వస్తున్నాడు. దీంతో సాక్షాత్తూ రామభద్రుడికే ఓసారి విపరీతమైన అలసట ఆవరించిందట. ఆ సమయంలోనే రాముణ్ని సమీపిస్తాడు అగస్త్య మహర్షి. 'రామచంద్రా! నీకు అమిత బలప్రదాయిని అయిన ఓ దివ్య స్తోత్రాన్ని ఉపదేశిస్తాను దానివల్ల యుద్ధంలో నువ్వు ఇట్టే విజయం సాధించగలవు' అంటూ ఉత్సాహపరుస్తాడు. అలా అగస్త్యుడు రాముడికి ఉపదేశించిన మంత్రమే, సూర్యగీతగా ప్రసిద్ధి చెందిన'ఆదిత్య హృదయం'. ఇందులో సూర్యుడి వైభవం ఉంటుంది. ఆయన ఈ సృష్టికి చేస్తున్న మేలు ఉంటుంది. సూర్యుడి నామాల ప్రస్తావన కనిపిస్తుంది. భానుణ్ని కొలవడం వల్ల ఎంతటి మహత్తర ప్రయోజనాలు లభిస్తాయన్న వివరమూ ఉంటుంది. అందులో ఒక శ్లోకం ఇలా చెబుతుంది

**సర్వదేవాత్మకో హ్యేష తేజస్వీ రశ్మిభావనః**
**ఏష దేవాసురగణాఽల్లోకాన్ పాతి గభస్తిభిః**

సూర్యుడు సర్వదేవాత్మకుడు. ఆత్మ అనే పదానికి స్వరూపం, శరీరం అనే అర్థం కూడా ఉంది. అంటే సర్వదేవతలకూ స్వరూపం ఈయనే. అందరికీ ఆత్మ ఇతడు. తేజస్వి అనే పదానికి కాంతి అనే కాదు, బీజశక్తి అనే అర్థం కూడా ఉంది. అంతమంది దేవతల ఏకీకృత రూపమైన ఈ పరమాత్మ సర్వజగత్తునూ తనలో దాగి ఉన్న బీజాలతో వ్యాప్తి చేస్తున్నాడు. రశ్మిభావనః అంటే రశ్ములను కలిగించువాడు. రశ్మి%ూ% అంటే అన్నప్రదాత. రశ్ములు అంటే సర్వ జీవులనూ పోషించే సూర్య కిరణ శక్తులు. అవి పై నుంచి కిందకి వస్తూ ప్రతి జీవిలోకీ ప్రవేశిస్తాయి. సూర్య రశ్ములను ప్రకృతి అంతా పొందుతుంది. సూర్యుడి వెలుగు తగలగానే అప్పటివరకూ మొగ్గలుగా ఉన్నవి పువ్వులుగా విచ్చుకుంటాయి. పక్షులు గూళ్లు వదులుతాయి. పర్వతాలు, ఇతర జడ పదార్థాలు, చెట్లూ పుట్టలూ వాటి వాటి ధర్మానుసారం రశ్ముల్ని తీసుకుంటాయి. మనిషి శరీరం ఒకలా స్వీకరిస్తుంది. అన్ని దిక్కులా వ్యాపించి ఉండే ఈ కిరణాల నుంచి వసువులు మొదలైన దేవతలు కూడా ఆహారాన్ని స్వీకరిస్తున్నారు. ఈ రశ్ములు ప్రతి జీవిలోకీ ప్రవేశిస్తాయి. దేవతల ఆహారమేమిటో వారికి, మన ఆహారం మనకు, జంతువుల ఆహారం జంతువులకు%ూ% ఆయనే ఇస్తున్నాడు. కాబట్టి ఆయన తేజస్వీ రశ్మిభావనః. ఆ సూర్యుడే తన చుట్టూ వ్యాపించి ఉన్న దేవ అసుర గణాలతో, ఆయన కిరణాల ద్వారా ఈ భూమిని పాలిస్తున్నాడు. ఇందులో సూర్యుడు పరమేశ్వరుడు ఎలా అయ్యాడో చెప్పారు. ఇక, ఈ స్తోత్రాన్ని పారాయణం చేయడం వల్ల శుభాలకే శుభం జరుగుతుంది. దీర్ఘాయుష్షు, సంపద, బ్రహ్మ వర్చస్సు.. కలుగుతాయి. ఇది శోక వినాశిని, శత్రు నాశిని అని చెబుతాడు అగస్త్య మహర్షి. ఆయన మాట ప్రకారం రాముడు దీన్ని విని పఠనం చేశాడు. ఒకే ఒక్క దెబ్బలో రావణున్ని పడగొట్టి అఖండ విజయాన్ని సాధించాడు. అంతటి శక్తిమంతమైనది కాబట్టే సూర్య ఉపాసనా సంప్రదాయంలో దీనికి విశిష్ట స్థానముంది.

# ఘనం.. పీవీ వనం

## నేచురల్ ఆస్పిరిన్!



నోరూరించే దానిమ్మ పండు అందరికీ తెలిసిందే. పూతకొచ్చిన కాలంలో దానిమ్మ పొద ఎంతో అందంగా ఉంటుంది. ఈ పండు ఎరుపు, పసుపు రంగులు మిళితమై ఆకర్షణీయంగా కనిపిస్తుంది. అనేక సంప్రదాయ ఆచారాల్లో, ఔషధాల్లో దానిమ్మ పండు వినియోగిస్తున్నారు. మత విశ్వాసాల్లో ఇది సంపదకు చిహ్నం. సీమంతం వేడుకలో గర్భిణిని ఆశీర్వదించే ముత్తైదువలు అయిదు రకాల పండ్లతో ఒడినింపుతారు. వాటిలో దానిమ్మ పండు మొదటిది. ప్రాచీన కాలంలో నేటి ఇరాన్, ఉత్తర భారత భూభాగాల్లో దానిమ్మ పండేది. ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు విస్తరించిందీ చెట్టు. సమశీతోష్ణ వాతావరణంలో, వర్షపాతం తక్కువగా ఉండే ప్రాంతాల్లోనూ ఎదుగుతుంది. ప్రపంచంలో అయిదు వందల పేర్లతో దానిమ్మ చెట్లున్నాయి. పొద ఎత్తు, పూలు, కాయ పరిమాణం, రంగు, రుచిని బట్టి ఒకే రకమైన దానిమ్మకు అనేక పేర్లున్నాయి. ఇందులో గింజలు గట్టిగా ఉండేవి, మెత్తగా ఉండేవి, అతి పుల్లగా ఉండేవి, కెంపు, తెలుపు, లేత ఆకుపచ్చలో ఉండే రకరకాల దానిమ్మలు ఉన్నాయి. ఇవి 11 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత కంటే తక్కువ ఉష్ణోగ్రతను తట్టుకుని పెరుగుతాయి. మన దేశంలో దోల్కా, కంధారి, స్పానిష్ రూబీ, గణేష్, ఆలంది దానిమ్మ పండ్లు పండుతున్నాయి. దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. శరీరంలోని కణాలను ధ్వంసం చేసే ఫ్రీరాడికల్స్ ప్రభావాన్ని ఇవి నివారిస్తాయి. దానిమ్మ రసానికి రక్తాన్ని పలుచన చేసే గుణం ఉంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. అందువల్ల రక్తనాళాల్లో సరఫరా వేగవంతమవుతుంది. గుండెపోటు ప్రమాదాన్ని నివారిస్తుంది. అందుకే దానిమ్మ ఫలాన్ని 'నేచురల్ ఆస్పిరిన్' అని పిలుస్తారు. రోజూ అర కప్పు దానిమ్మ రసం తాగితే గుండె జబ్బులు రావు. నొప్పులు తగ్గించడానికీ, దగ్గు, మూత్రాశయ వ్యాధులు, జీర్ణాశయ సమస్యలు, క్యాన్సర్ నివారణకు దానిమ్మ తోడ్పడుతుంది. ఆకలిని పుట్టిస్తుంది. పూలతో కూడా ఔషధాలను తయారు చేస్తారు. దానిమ్మ తొక్కను అద్దకం కుటీర పరిశ్రమల్లో రంగుల తయారీ కోసం ఉపయోగిస్తారు. దానిమ్మ కాయ, తొక్క నుంచి తీసిన ద్రావణం కీటక నాశినిగా ఉపయోగపడుతుంది.

# మన చుట్టూ పరిసరాల్లో పెరిగే ఈ మొక్క కనబడితే వెంటనే ఇంటికి తెచ్చుకోండి ఎందుకంటే



దవనం మొక్క గురించి అందరికీ తెలిసిందే. దీన్ని చాలా మంది తమ ఇంటి పెరట్లో పెంచుతారు. ఈ మొక్క ఆకులను పువ్వుల దండల్లో ఎక్కువగా ఉపయోగిస్తారు. దవనం ఆకులు అద్భుతమైన సువాసనను అందిస్తాయి. అందుకనే ఈ మొక్క ఆకులను పూల దండల్లో వాడుతుంటారు. అయితే దవనం మొక్క ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఈ ఆకులను ఆయుర్వేద, యునాని వైద్య విధానంలో పలు ఔషధాలను తయారు చేసేందుకు ఉపయోగిస్తారు. ఇక దవనం ఆకుల నుంచి ప్రత్యేకంగా నూనెను తయారు చేస్తారు. ఇది అద్భుతమైన సువాసనను అందిస్తుంది. ఈ నూనె వాడితో మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. దవనం నూనె వల్ల ఎలాంటి లాభాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.

### ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి..

దవనం మొక్క అనేక ఔషధగుణాలను కలిగి ఉంటుంది. దీన్ని ఆధ్యాత్మిక పరంగా కూడా ఉపయోగిస్తారు. ఆయుర్వేదం, యునాని వైద్యంలోనూ దవనం మొక్కకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ మొక్క ఆకుల నుంచి తీసి నూనె అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. దవనం నూనెను సవాసన కోసం ఉపయోగిస్తారు. ఈ నూనెను వాసన పీలుస్తుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. దీంతో మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. డిప్రెషన్ నుంచి బయట పడవచ్చు. రాత్రి పూట ఈ మొక్క ఆకుల వాసన లేదా నూనె వాసనను పీలిస్తే మైండ్ రిలాక్స్ అయి చక్కగా నిద్ర పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. నిద్ర సమస్యలను తగ్గించడంలో దవనం నూనె లేదా ఆకులు అద్భుతంగా పనిచేస్తాయి.

### చర్మ సమస్యలకు..

శరీరంపై వచ్చే దురదలు, దద్దుర్లను తగ్గించడంలోనూ దవనం నూనె అద్భుతంగా పనిచేస్తుంది. సమస్య చోట ఈ నూనెను రాస్తుంటే ఫలితం ఉంటుంది. దీంతో ఎలాంటి చర్మ సమస్యను అయినా సరే తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా శరీరంపై వచ్చే దద్దుర్లు, పుండ్లు తగ్గిపోతాయి. గాయాలు కూడా త్వరగా మానిపోతాయి. మహిళలు ప్రసవం అనంతరం తమ పొట్టపై వచ్చే స్ట్రెచ్ మార్క్‌లను తగ్గించుకునేందుకు కూడా దవనం నూనె పనిచేస్తుంది. దీన్ని పొట్ట భాగంపై రోజూ మర్దనా చేస్తుంటే ఎలాంటి స్ట్రెచ్ మార్క్స్ అయినా సరే తగ్గిపోతాయి. మహిళలు ఈ నూనెను తరచూ వాడుతుంటే నెలసరి సరిగ్గా వస్తుంది. హార్మోన్ల సమస్యలు ఉండవు. అలాగే తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కావాలంటే కూడా ఈ నూనెను పొట్టపై మర్దనా చేయవచ్చు.

## ఈసారి జీడీపీ 6.4 శాతమే.. భారత్ వృద్ధికి ఫిక్కీ కోతలు

*గతంలో 7 శాతంగా అంచనా*




ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) భారత జీడీపీ వృద్ధిరేటు 6.4 శాతంగానే ఉండొచ్చని గురువారం దేశీయ వ్యాపార, పారిశ్రామిక సంఘం ఫిక్కీ ఎకనామిక్ ఔట్‌లుక్ సర్వే అంచనా వేసింది. అంతకుముందు ఇది 7 శాతంగా ఉంటుందని పేర్కొనగా.. ఇప్పుడు అర శాతానికిపైగా కుదించడం గమనార్హం. ఇక 2023-24 దేశ జీడీపీ వృద్ధిరేటు 8.2 శాతం గా ఉన్నది. ఈ క్రమంలో తాజా అంచనా మరింతగా వృద్ధిపై అనుమానాల్ని రేకెత్తిస్తున్నది. గత నెల డిసెంబర్‌లో ప్రముఖ ఆర్థికవేత్తలు, బ్యాంకింగ్, ఆర్థిక సేవల రంగ నిపుణుల నుంచి సేకరించిన స్పందనలు, అభిప్రాయాల ఆధారంగా ఈ సర్వేను ఫిక్కీ చేపట్టింది.

**ఒడిదొడుకులు**

అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాల ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై ఎలా ఉంటుందన్న దానిపై నిపుణులు స్పందిస్తూ.. స్వల్ప కాలంలో ఎగుమతులు, విదేశీ పెట్టుబడులు మందగించవచ్చన్నారు. ఇక అధిక సుంకాలు, వీసా నిబంధనలు కూడా కొంత ఇబ్బందికరమేనన్నారు. రూపాయి మారకం విలువ స్థిరత్వాన్ని కోల్పోవచ్చని చెప్తున్నారు. ఇదిలావుంటే వ్యవసాయోత్పత్తి పెంపు, మెరుగైన గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన, గిడ్డంగుల వ్యవస్థ బలోపేతం వంటివి ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను తగ్గించగలవని సూచించారు.

## అంచనాలకుమించి రాణించిన ఇన్ఫోసిస్




దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ విశ్లేషకుల అంచనాలకుమించి రాణించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసిక లాభంలో 11.46 శాతం వృద్ధి నమోదైందని పేర్కొంది. ఐటీ సేవలకు డిమాండ్ ఊపందుకోవడం, వార్షిక విక్రయాల అంచనా మూడోసారి పెంచడం సంస్థకు కలిసొచ్చింది. అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికిగాను సంస్థ రూ.6806 కోట్ల నికర లాభాన్ని గడించింది. ఏడాది క్రితం ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.6,106 కోట్ల లాభంతో పోలిస్తే రెండంకెల వృద్ధిని సాధించింది. అలాగే ఆదాయం ఏడాది ప్రాతిపదికన 7.6 శాతం అధికమై రూ.41,764 కోట్లుగా నమోదైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొత్తానికి ఆదాయంలో 4.5-5 శాతం వరకు పెరుగుదలవుండవచ్చునని గైడెన్స్‌లో పేర్కొంది. ఈ సందర్భంగా కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సలీల్ పరేఖ్ మాట్లాడుతూ..ఆర్థిక సేవలతోపాటు రిటైల్, కన్స్యూమర్ ప్రొడక్ట్స్ రంగంలో మార్పులు అధికంగా చోటు చేసుకుంటున్నాయని, దీంతో ఈ ఏడాది ఆదాయ వృద్ధిలో అంచనాను సవరించినట్లు చెప్పారు. కంపెనీ మొత్తం ఆదాయంలో బీఎఫ్ఎస్ఐ నుంచి మూడోవంతు సమకూరుతున్నదని, అత్యధికంగా సమకూరుతున్న అమెరికాలో 6.1 శాతం వృద్ధిని కనబరిచినట్లు చెప్పారు. గత త్రైమాసికంలో 5,591 మంది ఉద్యోగులు జతయ్యారు. దీంతో మొత్తం సిబ్బంది సంఖ్య 3,23,379కి చేరుకున్నారు. ప్రస్తుతేడాది 15 వేల మంది ఉద్యోగ నియామక ప్రక్రియ కొనసాగుతున్నదని, వీరితోపాటు 20 వేల మంది ఫ్రెషర్లను సైతం తీసుకోబోతున్నది.

### లాభాల్లో ముగిసిన మార్కెట్లు

## సెన్సెక్స్ 318 పాయింట్లు జంప్




దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో సెషన్‌లో లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలతో మార్కెట్లు లాభాల్లో కొనసాగాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్.. 77,319.50 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 76,895.51 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యధికంగా 77,319.50 పాయింట్ల గరిష్ఠానికి చేరింది. చివరకు 318.74 పాయింట్లు పెరిగి.. 77,042.82 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 98.60 పెరిగి.. 23,311.80 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో దాదాపు 2669 షేర్లు లాభపడ్డాయి. మరో 1,132 షేర్లు నష్టపోయాయి. నిఫ్టీలో అత్యధికంగా లాభపడిన వాటిలో హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, శ్రీరామ్ ఫైనాన్స్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, భారత్ ఎలక్ట్రానిక్స్, అదానీ పోర్ట్స్ ఉన్నాయి. ట్రెంట్, టాటా కన్స్యూమర్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, హెసీఎల్ టెక్, విప్రో నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఒకశాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 1.4 శాతం పెరిగింది. కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఐటీ, ఎఫ్ఎంసీజీ, ఫార్మా మినహా మిగతా అన్ని రంగాల సూచీలు మెటల్, మీడియా, ఆయిల్ అండ్ గ్యాస్, పీఎస్‌యూ బ్యాంక్, రియాల్టీ, ఆటో 0.5 నుంచి 2.5 శాతం పెరిగాయి.


## మూడో రోజూ లాభాలే 77 వేల మార్క్ దాటిన సెన్సెక్స్




అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు, రిటైల్ ద్రవ్యోల్బణం నాలుగు నెలల కనిష్టానికి దిగిరావడంతో పాటు మదుపర్లు కొనుగోళ్లపై దృష్టి పెట్టడంతో సూచీలు వరుస లాభాలను అందుకుంటున్నాయి. ఈ వారంలో తొలి రోజైన సోమవారం భారీ నష్టాలు చవిచూసిన స్టాక్ మార్కెట్లు మంగళవారం నుంచి లాభాల బాట పట్టాయి. ఈ రోజు (గురువారం) కూడా లాభాల్లోనే కదలాడాయి. ఇండెక్స్‌లో హెవీ వెయిట్ షేర్లు లాభపడుతుండడం సూచీలపై సానుకూల ప్రభావం చూపిస్తోంది. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ లాభాల బాటలో సాగుతున్నాయి బుధవారం ముగింపు (76, 724)తో పోల్చుకుంటే గురువారం ఉదయం దాదాపు 600 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కదలాడింది. 77, 319 వద్ద గరిష్టానికి చేరుకుంది. ఆ తర్వాత కొద్దిగా దిగి వచ్చినప్పటికీ లాభాల్లోనే కొనసాగింది. చివరకు 318 పాయింట్ల లాభంతో 77, 042 వద్ద రోజును ముగించింది. మళ్లీ 77 వేల మార్క్‌ను దాటింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే లాభాలతో రోజును ప్రారంభించింది. చివరకు 98 పాయింట్ల లాభంతో 23, 311 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో ఎల్ అండీ టీ టెక్నాలజీ, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, హెచ్ఎఫ్‌సీఎల్, ఇండియన్ బ్యాంక్ షేర్లు లాభాలు అందుకున్నాయి. ఒరాకిల్ ఫిన్‌సెర్వ్, కల్యాణ్ జువెల్లర్, ట్రెంట్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ షేర్లు నష్టాలను మూట్టగట్టుకున్నాయి. మిడ్ క్యాప్ ఇండెక్స్ 584 పాయింట్ల లాభం ఆర్జించింది. బ్యాంక్ నిఫ్టీ 527 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 86.55గా ఉంది.

# రిలయన్స్ లాభం 18,540 కోట్లు

# క్యూ3లో 7.4 శాతం పెరిగిన ప్రాఫిట్




దేశీయ కుబేరుడు ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఆశాజనక పనితీరు కనబరిచింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికపు నికర లాభంలో 7.4 శాతం వృద్ధి నమోదైనట్లు సంస్థ బీఎస్ఈకి సమాచారం అందించింది. రిటైల్ వ్యాపారంతోపాటు టెలికం విభాగం అంచనాలకుమించి రాణించడం వల్లనే లాభాల్లో ఈ మాత్రమైన వృద్ధిని సాధించింది. అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికిగాను సంస్థ రూ.18,540 కోట్లు లేదా ప్రతిషేరుకు రూ.13.70 చొప్పున ఆదాయాన్ని ఆర్జించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.17,265 కోట్ల లాభం లేదా ప్రతిషేరుకు రూ.12.76తో పోలిస్తే సింగిల్ డిజిట్ వృద్ధిని నమోదు చేసుకున్నది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.2.27 లక్షల కోట్ల నుంచి రూ.2.43 లక్షల కోట్లకు ఎగబాకింది. రూ.3.5 లక్షల కోట్లకు చేరుకున్న రుణాలకోసం సంస్థ అధికంగా చెల్లింపులు జరపడం వల్లనే లాభాలు భారీగా పుంజుకోలేకపోయాయని కంపెనీ పేర్కొంది. సెప్టెంబర్ త్రైమాసికం నాటికి కంపెనీకి రుణాలు రూ.3.36 లక్షల కోట్లు, ఏడాది క్రితం ఇదే త్రైమాసికం నాటికి రూ.3.11 లక్షల కోట్లుగా ఉన్నాయి.

**జియో లాభంలో 24 శాతం వృద్ధి**

దేశీయ టెలికం దిగ్గజం రిలయన్స్ జియో మరోసారి భారీ లాభాలను ఆర్జించింది. గత త్రైమాసికపు లాభంలో 24 శాతం వృద్ధిని సాధించింది. 2023-24 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో రూ.6,231 కోట్లుగా ఉన్న స్టాండలోన్ నికర లాభం గత త్రైమాసికానికిగాను 24.24 శాతం ఎగబాకి రూ.6,477 కోట్లకు చేరుకున్నది. కంపెనీ ఆదాయం రూ.25,368 కోట్ల నుంచి రూ.29,307 కోట్లకు ఎగబాకింది. డాటా వినిమయం ఊపందుకోవడం, సరాసరిగా డాటాపై వచ్చే ఆదాయం పెరగడం వల్లనే ఇది సాధ్యమైందని పేర్కొంది. ప్రస్తుతం సంస్థకు 48.21 కోట్ల మంది వినియోగదారులు ఉన్నారు. సరాసరి ఒక్కో కస్టమర్‌పై రూ.200 ఆదాయం సమకూరింది.

రిలయన్స్ రిటైల్ వెంచర్ లిమిటెడ్ నికర లాభం 10 శాతం వృద్ధితో రూ.3,458 కోట్లు ఆర్జించింది.

గత త్రైమాసికంలో కొత్తగా 779 స్టోర్లను ప్రారంభించింది. దీంతో మొత్తం రిటైల్ స్టోర్ల సంఖ్య 19,102కి చేరుకున్నాయి.

గత త్రైమాసికంలో రికార్డు స్థాయి ఎబిటా మార్జిన్లు ఆర్జించినట్లు, నికర లాభంలో కన్సాలిడేటెడ్ స్థాయికి చేరుకున్నది. డిజిటల్ సర్వీసులు, టెలికం సేవలకు కస్టమర్ల నుంచి విశేష స్పందన లావడం కలిసొచ్చింది.

# టైటాన్ బ్యాటరీతో రియల్‌మీ 14 సిరీస్ ఫోన్ల ఆవిష్కరణ.. ఇవీ స్పెషిఫికేషన్స్..!




ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ రియల్‌మీ తన రియల్‌మీ 14 సిరీస్ ఫోన్లను ఆవిష్కరించింది. ఇందులో రియల్‌మీ 14 ప్రో 5జీ రియల్‌మీ 14 ప్రో ం 5జీ ఫోన్లు ఉన్నాయి. ఈ ఫోన్లు మూడు రంగుల ఆప్షన్లలో వస్తున్నాయి. గ్రే, కలర్ చేంజింగ్ పెరల్ వైట్ ఫినిష్ , బికనీర్ పర్పుల్ కలర్ ఆప్షన్లలో లభిస్తున్నాయి. రియల్‌మీ 14 ప్రోం 5జీ ఫోన్ స్నాప్ డ్రాగన్ 7ఎస్ జెన్ 3 చిప్‌సెట్, రియల్‌మీ 14 ప్రో 5జీ ఫోన్ మీడియాటెక్ డైమెన్సిటీ 7300 ఎనర్జీ 5జీ చిప్ సెట్ బ్యాటరీలతో వస్తున్నాయి. రియల్‌మీ 14 ప్రోం 5జీ ఫోన్ 50మెగా పిక్సెల్ ప్రైమరీ సోనీ ఐఎంఎక్స్896 సెన్సర్ కెమెరాతోపాటు ట్రిపుల్ రేర్ కెమెరా సెటప్, రియల్‌మీ 14 ప్రో 5జీ ఫోన్ 80వాట్ల పాస్ట్ చార్జింగ్ మద్దతుతో 6000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తున్నది.

**రియల్‌మీ14ప్రో 5జీ సిరీస్ ఫోన్ల ధరలు ఇలా**

రియల్‌మీ 14 ప్రో 5జీ ఫోన్ 8జీబీ ర్యామ్ ం128జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.24,999, 8జీబీ ర్యామ్ ం256జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.26,999 పలుకుతుంది. ఈ ఫోన్ జైపూర్ పింక్, పెరల్ వైట్, గ్రే రంగుల్లో లభిస్తుంది. రియల్‌మీ 14 ప్రోం 5జీ ఫోన్ 8జీబీ ర్యామ్ ం128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.29,999, 8జీబీ ర్యామ్ం256జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.31,999, 12జీబీ ర్యామ్ ం256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.34,999 లకు లభిస్తుంది. ఈ ఫోన్ బికనీర్ పర్పుల్, పెరల్ వైట్, గ్రే రంగుల్లో లభిస్తుంది. అర్హత గల బ్యాంకు కార్డులపై కొనుగోలు చేసిన వారికి రూ.4,000 వరకూ క్యాష్ బ్యాక్ ఆఫర్ అందుబాటులో ఉంటుంది. ఈ నెల 23 నుంచి రియల్‌మీ 14 సిరీస్ ఫోన్ల ప్రీ బుకింగ్స్ ప్రారంభం అవుతాయి. అదే రోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి ఫ్లిప్‌కార్ట్, రియల్‌మీ ఆన్‌లైన్ స్టోర్, ఆఫ్‌లైన్ రిటైల్ స్టోర్లలో లభిస్తాయి.

**రియల్‌మీ14ప్రోం 5జీ స్పెషిఫికేషన్స్**

రియల్‌మీ14 ప్రోం ఫోన్ ఆండ్రాయిడ్ 15 బేస్డ్ రియల్‌మీ యూఐ 6.0 వర్షన్‌పై పని చేస్తుంది. ఈ ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్‌తోపాటు 6.83-అంగుళాల 1.5కే(1,272ఐ2,800 పిక్సెల్స్) అమోలెడ్ డిస్ ప్లే, 3840 హెర్ట్జ్ పీఎండబ్ల్యూ డిమ్మింగ్, 1500నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ కలిగి ఉంటుంది. ఈ ఫోన్ డిస్‌ప్లే కార్నింగ్ గ్లాస్ 7ఐ ప్రోటెక్షన్‌తో పని చేస్తుంది. స్నాప్ డ్రాగన్ 7ఎస్ జెన్3 ప్రాసెసర్‌పై పని చేస్తుంది. ఈ ఫోన్ 50- మెగా పిక్సెల్ 1/1.56-అంగుళాల సోనీ ఐఎంఎక్స్896 ప్రైమరీ సెన్సర్ కెమెరా విత్ ఆప్టికల్ ఇమేజ్ స్టేబిలైజేషన్, 8- మెగా పిక్సెల్ సోనీ ఐఎంఎక్స్896 అల్ట్రావైడ్ షూటర్, 50-మెగా పిక్సెల్ సోనీ ఐఎంఎక్స్882 సెన్సర్ పెరిస్కోప్ కెమెరా విత్ ఓఐఎస్ సపోర్ట్ విత్ అప్‌టూ 3ఎక్స్ ఆప్టికల్ జూమ్, 6ఎక్స్ లాస్‌లెస్ జూమ్ ఉంటుంది. సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 32- మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటుంది. రియల్‌మీ14 ప్రోం ఫోన్ 5జీ, 4జీ ఎల్టీఈ, వై-ఫై 6, బ్లూటూత్ 5.2, జీపీఎస్, గ్లోనాస్, బైదూ, గెలీలియో, క్యూజడ్ఎస్ఎస్, యూఎస్బీ టైప్-సీ పోర్ట్ కనెక్టివిటీ కలిగి ఉంటుంది. 80వాట్ల వైర్డ్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 6,000 ఎంఏహెచ్ కెపాసిటీ గల టైటాన్ బ్యాటరీతో వస్తోందీ ఫోన్.

**రియల్‌మీ14ప్రో 5జీ స్పెషిఫికేషన్స్**

రియల్‌మీ14ప్రో 5జీ ఫోన్ 6.77-అంగుళాల అమోలెడ్ డిస్‌ప్లే విత్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్, 4,500 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ కలిగి ఉంటుంది. కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 7ఐ కోటింగ్ ప్రొటెక్షన్ ఉంటుంది. మీడియాటెక్ డైమెన్సిటీ 7300 ఎనర్జీ 5జీ చిప్‌సెట్‌పై పని చేస్తుంది. ఈ ఫోన్ 50- మెగా పిక్సెల్ సోనీ ఐఎంఎక్స్ 882 రేర్ కెమెరా విత్ ఓఐఎస్, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 16- మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి. డ్యుయల్ స్పీకర్స్ విత్ హై రెస్ సర్టిఫికేషన్ కలిగి ఉంటుంది. రియల్‌మీ14ప్రోం 5జీ ఫోన్‌లో మాదిరే కనెక్టివిటీ ఆప్షన్లు ఉంటాయి. సెక్యూరిటీ కోసం ఇన్‌డిస్‌ప్లే ఫింగర్ ప్రింట్ సెన్సర్ ఉంటుంది. 45వాట్ల చార్జింగ్ మద్దతుతో 6000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. ఈ ఫోన్‌లు కోల్డ్ సెన్సిటివ్ కలర్ చేంజింగ్ టెక్నాలజీతో రూపుదిద్దుకున్నాయి. ఉష్ణోగ్రతల్లో మార్పులకు అనుగుణంగా పెరల్ వైట్ వేరియంట్ ఫోన్ రంగులు మారుతూ ఉంటుంది. 16 డిగ్రీల సెల్సియస్ వద్ద ఫోన్ కలర్ తిరిగి వస్తుంది.

# పన్నుల భారం తగ్గించాలి




**ఇక్రా బడ్జెట్ విన్నపం**

వచ్చే కేంద్ర బడ్జెట్‌లో వ్యక్తిగత ఆదాయ పన్ను (ఐటీ) భారం తగ్గించక తప్పదని ప్రముఖ రేటింగ్ సంస్థ ఇక్రా స్పష్టం చేసింది. ఈ భారం తగ్గితే తప్ప వినియోగ వ్యయం పెరిగి జీడీపీ వృద్ధిరేటు పుంజుకునే అవకాశం లేదని పేర్కొంది. గత సెప్టెంబరు త్రైమాసికంలో జీడీపీ వృద్ధిరేటు రెండేళ్ల కనిష్ట స్థాయి 5.4 శాతానికి పడిపోయిన నేపథ్యంలో ఇక్రా ఈ హెచ్చరిక చేసింది. వచ్చే కేంద్ర బడ్జెట్‌లో మూలధన పెట్టుబడులు కూడా రూ.11 లక్షల కోట్ల స్థాయిలో ఉండాలని సూచించింది.

**రూ.1.4 లక్షల కోట్ల లోటు :** ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌లో కేటాయించిన రూ.11.11 లక్షల కోట్ల మూలధన పెట్టుబడుల్లో రూ.1.4 లక్షల కోట్లు లోటు ఏర్పడే అవకాశం ఉందని ఇక్రా ప్రధాన ఆర్థికవేత్త అది తి నాయర్ చెప్పారు. గత ఏడాది ఏప్రిల్-నవంబరు మధ్య కాలంలో మొత్తం మూలధన పెట్టుబడుల్లో 46 శాతం (రూ.5.13 లక్షల కోట్లు) మాత్రమే ఖర్చు చేసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని వచ్చే ఆర్థిక సంవత్సరానికి రుణ సేకరణను నియంత్రిస్తూ మూలధన పెట్టుబడులు రూ.11 లక్షల కోట్ల స్థాయిలో ఉండేలా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చర్యలు తీసుకోవాలన్నారు. 4.5 శాతం ద్రవ్య లోటు సాధ్యమే : ఆదాయ వృద్ధిరేటును పరిగణనలోకి తీసుకుంటే వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26) ద్రవ్యలోటును జీడీపీలో 4.5 శాతం వద్ద కట్టడి చేయడం పెద్ద కష్టమేమీ కాదని నాయర్ స్పష్టం చేశారు. అపుడు మూలధన పెట్టుబడుల కోసం రూ.11 లక్షల కోట్లు కేటాయించడం సాధ్యమవుతుందన్నారు.

**దిగుమతులు కట్టడి చేయాలి : ఈవై**

పడిపోతున్న రూపాయి మారకం రేటును నిలబెట్టేందుకు వచ్చే కేంద్ర బడ్జెట్‌లో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రముఖ అంతర్జాతీయ కన్సల్టెన్సీ సంస్థ ఈవై సూచించింది. ఇందుకోసం దిగుమతులపై సుంకాలు పెంచాలని కోరింది. ఇలా చేయడం వల్ల డాలర్లకు గిరాకీ తగ్గి, రూపాయి మారకం రేటు కుదు టపడుతుందని తెలిపింది.

**పన్నుపోటు తగ్గించండి: క్రెడాయ్**

అందుబాటు ధరల (అఫర్డబుల్) గృహ ప్రాజెక్టులపై ఆదాయ పన్ను 15 శాతానికి కుదించాలని రియల్ ఎస్టేట్ రంగం కోరింది. అలాగే ఈ తరహా ప్రాజెక్టులు చేపట్టే కంపెనీలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలని కోరింది. అలాగే అందుబాటు ధరల గృహ నిర్వచనాన్నీ ప్రస్తుతం రూ.45 లక్షల నుంచి మరింత పెంచాలని విజ్ఞప్తి చేసింది.

**టూ వీలర్లపై జీఎసటీ తగ్గించాలి : హీరో మోటోకార్ప్**

కనీసం 125 సీసీ వరకు సామర్థ్యం ఉన్న ద్విచక్ర వాహనాలపై జీఎస్ టీని 28నుంచి 18న స్థాయికి కుదించాలని హీరో మోటోకార్ప్ కోరింది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com